

జ్ఞాపకం.. అపురూపం..


నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

9లో

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 అనంతపురం

శనివారం 19 ఆగస్టు 2017


కోతలతో లబోదిబో!



వాతావరణ బీమాలో తగ్గింపు

- అన్నదాతల్లో అయోమయం
- గతేడాది తీవ్ర వర్షాభావం
- నష్టపోయిన వేరుశనగ రైతులు
- మండలం యూనిట్‌గా పరిహారం వర్తింపు
- నిర్దేశించిన సొమ్ము కంటే ఖాతాల్లో తక్కువ జమ
- సమాధానం చెప్పలేని స్థితిలో అధికారులు
- జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తారా?

“తీవ్ర వర్షాభావంతో గత ఏడాది వేరుశనగ పంట దెబ్బతినింది. రైతులు నష్టపోయారు. ప్రకృతి అన్నదాతలను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తోంది. ఇక ప్రభుత్వం మంజూరు చేసిన వాతావరణ బీమాలోనూ కోతలు వేస్తూ బ్యాంక్ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. బీమా(ఇన్సూరెన్స్) పంపిణీలో అన్యాయం జరుగుతోంది. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు(ఏపీజీబీ)ల్లో ఇవ్వాల్సిన సొమ్ముకన్నా తక్కువ మొత్తం అందిస్తున్నారు. దీంతో పలువురు రై తులు ఆందోళన చెందుతున్నారు. పంట సాగుచేసి పెట్టుబడులు కూడా చేతికందక నష్టపోయిన రైతులకు బీమా సొమ్ములో కోతలెందుకేస్తున్నారో సరైన సమాధానం చెప్పలేని స్థితిలో అధికారులు ఉండడం విచారకరం.”



6లో

తక్కువ మొత్తం ఖాతాలో జమ చేశారు...



ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో బీమా సొమ్ము తక్కువగా జమ చేస్తున్నారు. గత ఏడాది వేరుశనగ సాగుచేసి బ్యాంకులో పంట రుణాన్ని రెన్యువల్ చేసుకున్నా. 7 ఎకరాలకు వాతావరణ బీమా రూ.18,200 రావాల్సి ఉండగా రూ. 14,400 మాత్రమే జమ చేశారు. ఎందుకు తగ్గించారో సరైన సమాధానం చెప్పడంలేదు. ఆ సొమ్ము వస్తుందో రాదో తెలియడం లేదు.

- రైతు చెన్నారెడ్డి, బండమీదపల్లి, రాప్తాడు మండలం



ఆరుబయట కట్టెల పొయ్యితో వంట చేస్తున్న దృశ్యం

బడిలో పొగ లేని బువ్వ

- గ్యాస్ కనెక్షన్ల కొనుగోలుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- మరో రెండు రోజుల్లో ప్రతి పాఠశాలలోనూ గ్యాస్‌తో వంటలు
- హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ

12

కట్టెల పొయ్యిలకు కటీఫ్

భగ్గుమన్న విభేదాలు

ధర్మవరం మున్సిపల్ కౌన్సిల్ మీట్‌లో అధికారపార్టీ కౌన్సిలర్ల బాహాబాహి

వివరాలు 12లో

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ



- డీసీఎంఎస్‌లో జేడీఏ ట్రయల్ రన్
- 35 మండలాల్లో విత్తన నిల్వలు
- మిగతా మండలాలకు చేరని వైనం

వివరాలు 6లో

ల్యాబ్, లైబ్రరీలంటే ఇలాగేనా!

పరికరాలున్నా ఉపయోగించరా..

పాఠశాలలకు నిధులున్నా ఖర్చుపెట్టరా..

ప్రశ్నలు కురిపించిన కేంద్ర బృందం

14

రెండోరోజూ నాలుగు పాఠశాలల తనిఖీ

నార్పల బాలికల పాఠశాలను తనిఖీ చేస్తున్న కేంద్ర బృందం



నార్పలలో తనిఖీ చేస్తున్న అధికారులు

రైతులకు ఉచితంగా

బీఈఈ పంపుసెట్లు

అనంతపురం సప్తగిరిసర్కిల్: రైతులకు బీరాక్స్ ఎనర్జీ ఎఫిషియన్స్ (బీఈఈ) 5 స్టార్ పెంపుసెట్లు ఉచితంగా అందిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ డీఈ నారాయణ నాయక్ తెలిపారు. శుక్రవారం ఈఆర్ఓ వెస్ట్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుడికి మెరుగైన సేవలందించాలన్న ఉద్దేశంతో సంస్థ ఎనర్జీ ఎఫిషియన్స్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఈ ఒప్పందం మేరకు ప్రస్తుతం 5 హెచ్‌పీ పంపు సెట్లు ఉపయోగిస్తున్న వినియోగదారులకు ఉచితంగా బీఈఈ 5 స్టార్ సెట్లను ఇస్తామన్నారు. పంపు సెట్లతో పాటు ప్యానల్ బోర్డు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. దీంతో వినియోగదారుడు ఎక్కడి నుంచైనా పంపు సెట్లను ఆపరేట్ చేయవచ్చన్నారు. అనంతపురం డివిజన్‌కు 2981 పంపుసెట్లు వచ్చినట్లు తెలిపారు. ఎనర్జీ ఎఫిషియన్స్ కంపెనీ సభ్యులు వినియోగదారుల వద్దకు వెళ్లి పాత మోటార్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తారన్నారు. ఇప్పటికే డివిజన్‌లో 5 హెచ్‌పీ మోటార్లు కలిగిన వినియోగదారుల వివరాలను కంపెనీ వారికి అందించామన్నారు. కార్యక్రమంలో ఏడీఈ వివేకానందస్వామి, రెవెన్యూ ఏఓ ప్రవీణ్, ఏఏఓ, జేఏఓలు, ఎనర్జీ ఎఫిషియన్స్ కంపెనీ ఇంజనీర్ గణేష్ పాల్గొన్నారు.

29న జాతీయ క్రీడా దినోత్సవం

అనంతపురం స్పోర్ట్స్ : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్ తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని సాయంత్రం 4 గంటలకు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు 2016-17 క్రీడా సంవత్సరంలో సాధించిన పతకాలు, వివరాలను ఈనెల 27వ తేదీలోపు జిల్లా క్రీడాప్రాధికార కార్యాలయంలో అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు 08554 - 243175 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆచార్యుల పోస్టులకు 30 దరఖాస్తులు

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో రెగ్యులర్ ప్రాతిపదికన ముగ్గురు ఆచార్యుల భర్తీకి గత నెలలో నోటిఫికేషన్ జారీ చేశారు. గురువారంతో దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. 30 దరఖాస్తులు అందినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంటర్వ్యూల కోసం సన్నాహాలు ప్రారంభించారు. గవర్నర్ నామినీ నియామకం కోసం గవర్నర్‌కు వర్సిటీ అధికారులు లేఖను పంపారు. గవర్నర్ నామినీ ప్రక్రియ పూర్తి కాగానే ఇంటర్వ్యూలు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం

కార్యాచరణ ప్రణాళికలు రూపొందించండి

కలెక్టర్ వీరపాండ్యన్

ఆంధ్రజ్యోతి, అనంతపురం : జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికడదామని కలెక్టర్ వీరపాండ్యన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్వామా హాల్‌లో బాల్య వివాహాల నిరోధంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. యంగ్‌లైవ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో కృష్ణా జిల్లా తరువాత అనంతపురం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గుర్తించారన్నారు. దీనిని ఆందోళనకర అంశంగా భావించాలన్నారు. బాల్యవివాహాల నిరోధానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాల నిరోధానికి 442 కేసులు నమోదు చేసి జిల్లా అగ్రస్థానంలో ఉన్నప్పటికీ... ఇది సంతోషించాల్సిన అంశం కాదన్నారు. బాల్య వివాహాలు జరగకుండా పూర్తిస్థాయిలో నిరోధించడమే బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్, రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను నిరోధించడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యాశాఖ ఈ అంశంలో కీలక పాత్ర పోషించాలన్నారు. డ్రాపౌట్స్ రేట్ చాలా తక్కువగా ఉందన్నారు. పిల్లలందరూ బడికి వెళ్తుండటమే ఇందుకు కారణమన్నారు. చదువు చెప్పడంతో పాటు ఈ అంశంపై ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ప్రతి మండలంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి చైతన్యం తీసుకురావాలన్నారు. ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా జిల్లా యంత్రాంగానికి సమాచారం చేరవేయాలన్నారు. బాల్య వివాహాలు రద్దు చేసిన వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ వెనుకబాటుతనం, ఆర్థిక పరిస్థితులు, అవగాహన లేమి కారణంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. పోలీస్ శాఖ నుంచి వందశాతం బాల్య వివాహాలు నిరోధించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో అధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. మొదట ఆ తరహా వివాహాలను నిరోధించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలకు బాధ్యులైన వారందరూ శిక్షార్హులేనన్నారు. ఈ తరహా కేసులను వాదించేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. జేసీ-2 ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఆర్థిక, సామాజిక అధ్యయన సంస్థ ఫ్యాకల్టీ డాక్టర్ పృధ్వీకర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా యంగ్‌లైవ్స్ సంస్థ ద్వారా నిర్వహించిన సర్వే ఫలితాలు వివరించారు. రాష్ట్రంలో 26 శాతం మంది బాలికలకు 18 ఏళ్లలోపే వివాహాలు జరుగుతున్నాయన్నారు. 72 శాతం మంది బాలురు ముందుగా వివాహాలు చేసుకుంటున్నారన్నారు. 40శాతం బాలికలు 18 ఏళ్లకే తల్లులవుతున్నారన్నారు. కృష్ణా, అనంతపురం, చిత్తూరు, విశాఖలు మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ శ్యామల, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ పీవో సుబ్రహ్మణ్యం, డీపీఓ సుధాకర్‌రెడ్డి, పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండ్యన్

ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాల పెంపు

అనంతపురం అర్బన్: సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు పెరిగాయి. గురువారం అధికారికంగా జీఓ ఆర్‌సీ నెంబర్ 5555ను ఎస్పీడీ గుర్రం శ్రీనివాస్ విడుదల చేశారు. ఆగస్టు నెల నుంచే కొత్త జీతాలు చెల్లించాలని నిర్ణయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డీఎల్ఎంటీలకు రూ.20,255లు, డేటా ఎంట్రీ కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.17,755లు, ఐఈఆర్టీలకు రూ.20,225 లు, సీఆర్పీలకు రూ.17,755లు, మండలస్థాయి అకౌంటెంట్లకు రూ.17,555లు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు రూ.14203లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు రూ.17,755లు, మెసెంజర్లకు రూ.14203లు చొప్పున పెంచిన వేతనాలు చెల్లించనున్నారు.

కేజీబీవీ ఉద్యోగుల జీతాలూ జంప్.. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలు కూడా పెంచారు. స్పెషలాఫీసర్స్(ఎస్ఓ)కు రూ.27,755లు, సీఆర్పీలకు రూ.21,755లు, అకౌంటెంట్లకు రూ.177 55లు, కుక్స్‌కు రూ.14,203లు, అటెండర్లకు రూ.14,203లు, స్వీపర్స్‌కు రూ.14, 203లు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్(ఒకేషనల్ టీచర్స్)కు రూ.14,203, ఉర్దూ టీచర్స్‌కు రూ.21,755లు, ఏఎన్ఎంలకు రూ.17,755, స్కావెంజర్స్‌కు రూ.14,203, నైట్, డే వాచ్‌మెన్స్‌కు రూ.14,203లు, పీఈటీలకు రూ.21,755లు చొప్పున వేతనాలు చెల్లించనున్నారు.

లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తే...

సహించేది లేదు: జేసీ-2

ఆంధ్రజ్యోతి, అనంతపురం : లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని గృహ నిర్మాణ శాఖ అధికారులను జేసీ-2 ఖాజామొహిద్దీన్ హెచ్చరించారు. శాఖ ద్వారా సాధించాల్సిన ప్రగతి లక్ష్యాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. పనితీరు బాగోలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాల్‌లో గృహ నిర్మాణ శాఖ అధికారులతో జేసీ-2 ఆ శాఖ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, ఉద్యోగులు సమన్వయం చేసుకుంటూ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో లక్ష్యాలు సాధించాలన్నారు. పేద ప్రజల ఇంటి కలను సాకారం చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వం మనపైన ఉంచిందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఆ దిశగా పనిచేసి పేదలకు ఆనందాన్ని ఇవ్వాలన్నారు. గడువు దాటినా లక్ష్య సాధన పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వీడాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి అర్హులకు ఆయా పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలన్నారు. ఇక నుంచి తన సహనాన్ని పరీక్షించొద్దన్నారు. అవసరమైతే ఎలాంటి చర్యలు తీసుకోడానికైనా వెనుకాడబోనని ఆ శాఖాధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. పథకాల అమలు కోసం మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్ కృషి చేస్తుంటే మీరు అలసత్వం ప్రదర్శించడం ఏమాత్రం పద్ధతి కాదన్నారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల సహకారంతో అప్పగించిన పనులను పూర్తి చేయాలన్నారు. పేదలకు గృహాలు నిర్మించడంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణం ఆయా నియోజకవర్గాల్లో నిర్ధేశించిన మేరకు పునాదులను నిర్మించాలన్నారు. 2017-18, 2018-19 సంవత్సరాలకు గాను జిల్లాకు ఎన్టీఆర్ గృహాలు 29,500 కేటాయించారన్నారు. ఆయా కమిటీల ద్వారా మండల బృందాల అధికారులు ఆగస్టు 31లోగా వందశాతం మంజూరు చేయాలన్నారు. అలా జరగని పక్షంలో క్రమశిక్షణారాహిత్య చర్యలు తప్పవన్నారు. పీఎంఏవై గృహాలను మంజూరు చేసేందుకు ప్రజాసాధికార సర్వే జాబితాలో భాగంగా జిల్లాకు 2.32 లక్షల ఇళ్లను గ్రామ సభల్లో ఆగస్టు 1 నుంచి 10వ తేదీ వరకు మండలాల్లో ఎంపికైన జాబితాను పరిశీలించాలన్నారు. ఆ మేరకు లబ్ధిదారుల వివరాలను గృహ నిర్మాణ శాఖ ఎండీకి పంపాలన్నారు. ఈ విషయంలో జాప్యం చేయవద్దన్నారు. ఎంపీడీఓ, తహసీల్దార్లతో మాట్లాడి వెంటనే నివేదికలు తెప్పించి పూర్తిచేయాలన్నారు. అర్బన్ హౌసింగ్‌కు సంబంధించి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి బిల్డింగ్ ప్లాన్లను సత్వరమే తెప్పించుకోవాలన్నారు. తదుపరి సంవత్సరాలకు డిమాండ్ సర్వే చేయించి ప్రాజెక్టు రిపోర్టును అందజేయాలన్నారు. గతంలో ఇందిరమ్మ, రచ్చబండ పథకంలో చాలా గృహ నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు. వాటన్నింటికీ ఒక్కో గృహానికి రూ.25 వేలు మంజూరు చేసినందున వెంటనే లబ్ధిదారులను పిలిచి వాటిని పూర్తి చేసుకునేందుకు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, పెనుకొండ ఈఈ చంద్రమౌళిరెడ్డి, ధర్మవరం ఈఈ శేషబాబు, ఆయా నియోజకవర్గాల డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఆలయ సమాచారం

కసాపురం

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో నాల్గవ శనివారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. శనివారం రోజున మధ్యాహ్నం ఆలయం మూసివేత ఉండదు. మధ్యాహ్నం పూజలు కొనసాగుతాయి. సాయంత్రం 4 గంటలకు పూజా కార్యక్రమాలు, స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం రాత్రి 8 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను ఒంటె వాహనంపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. అనంతరం మహామంగళ హారతి.




ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 19 న శనివారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు కళ్యాణోత్సవం ఉంటుంది.



మినీ లోకం



అనాథ పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం తగదు

స్వచ్ఛంద సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి

డీపీఓ రామసుబ్బారెడ్డి

అనంతపురం వైద్యం : ప్రభుత్వ, ప్రైవేట్ వసతి గృహాల్లో సంరక్షణ పొందుతన్న పిల్లలకు తగిన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయకూడదని డీపీఓ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జి పీడీ శ్యామలమ్మతో కలిసి నగరంలోని శిశుగృహ, బాలసదనం, స్పందన తదితర స్వచ్ఛంద సంస్థల్లో పిల్లలకు అందించే సేవలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంరక్షణ పొందుతున్న అనాథ పిల్లలను తమ పిల్లలుగా భావించి సేవలు అందించాలన్నారు. నిబంధనల మేరకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎవరైన అనుమతి లేకుండా సంస్థలు నడుపుతుంటే అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామని, చట్టపరంగా శిక్ష విధిస్తామన్నారు. ఆయా వసతి గృహాలకు చెందిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఎవరైనా రిజిస్ట్రేషన్ లేకపోతే ఈ నెల 24వ తేదీలోపు జిల్లా కేంద్రంలోని డీపీఓ కార్యాలయంలో గానీ, జేజేబీ కార్యాలయంలోని అధికారులను సంప్రదించాలన్నారు. సమాచారం కోసం 9959295966 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో శిశు గృహ దీప్తి, సేవాసదనం అధికారి వనజాక్షి, ప్రొటెక్షన్ అధికారి వెంకటేశ్వరి, బాలసదనం అధికారి పద్మరాధిక, చైల్డ్‌లైన్ 1098 సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలను ఆరా తీస్తున్న డీపీఓ రామసుబ్బారెడ్డి

అర్హులందరికీ మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్

ఇప్పటివరకూ 6,81,990 మంది

చిన్నారులకు టీకా పంపిణీ

డీఎంహెచ్ఓ వెంకటరమణ

అనంతపురం వైద్యం : ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ అమలు ప్రక్రియ మరింత మెరుగుపడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా 62,178 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో వ్యాక్సిన్‌కు అర్హులైన పిల్లలు 9,37,483 మంది ఉండగా, ఇప్పటి వరకూ 6,81,990 మంది పిల్లలకు వేసినట్లు చెప్పారు. దీంతో 72 శాతంగా జిల్లాలో నమోదైందని తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మరికొన్ని రోజుల పాటు నిర్వహించే వ్యాక్సిన్ కార్యక్రమాల్లో మిగిలిన పిల్లలందరికి వేసేలా చూడాలని కోరారు. పిల్లల ఆరోగ్యంతో పాటు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు.

సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవులుగా మంజూరు

హర్షం వ్యక్తం చేసిన

ఆర్టీసీ ఎన్ఎంయూ

అనంతపురం సప్తగిరిసర్కిల్: సమైక్యాంధ్ర ఉద్యమ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెలో భాగస్వాములయ్యారు. దాదాపు 60 రోజుల పాటు విధులను బహిష్కరించారు. ఆ సమ్మె దినాలను ప్రత్యేక సెలవులుగా మంజూరు చేయాలని ఆర్టీసీ యూనియన్లు ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చాయి. ఈ క్రమంలో సమ్మె రోజులను ప్రత్యేక సెలవులుగా ప్రకటిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు హర్షంవ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడును కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓతో రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని వారు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లాచంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావ్, ముఖ్య ఉపాధ్యక్షుడు డీఎస్పీరావ్, ఉపాధ్యక్షుడు ఎండీ ప్రసాద్‌రావ్ ఉన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

పలు కంపెనీల్లో

ఖాళీ పోస్టుల జాబితా విడుదల

అర్హులైనఅభ్యర్థులు

దరఖాస్తు చేసుకోండి

యువజన సంక్షేమ

శాఖాధికారి వెంకటేశం

అనంతపురం వైద్యం : ఓరియంటల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఇంటెలిజెన్స్ బ్యూరోలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఆయా కంపెనీల యాజమాన్యాలు తెలిపాయని జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారి వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు 300 ఉండగా.. ఈనెల 18 నుంచి సెప్టెంబర్ 15వ తేదీలోపు www. orientalinsurance.org.in వెబ్‌సైట్‌లో, ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్స్ (ఐబీపీఎ)లో ప్రొబేషనరీ ఆఫీసర్ లేదా మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ పోస్టులు 200 ఉండగా.. ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 5వ తేదిలోపు hhtp://cgrs.ibps.in/ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో అసిస్టెంట్ పోస్టులు 696 ఉండగా.. ఈనెల 14 నుంచి 28వ తేదీలోపు www.uiic.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో వివిధ హోదాలలో 151 పోస్టులు ఉండగా ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 15వ తేదీలోపు www. gailon-line.com వెబ్‌సైట్‌లోనూ, ఇంటెలిజెన్స్ బ్యూరోలో గ్రూప్-సీ (నాన్ గెజిటెడ్) పోస్టులు 1300 ఉండగాఈనెల 12 నుంచి సెప్టెంబర్ 2వ తేదీలోపు www.mha.nic.in వెబ్‌సైట్‌ల లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఆయా ఉద్యోగాలకు విద్యార్హతలను బట్టి అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులందరూ ఆయా వెబ్‌సైట్‌లలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని పేర్కొన్నారు. ఆయా ఉద్యోగాల పూర్తి సమాచారం కూడా సంబంధిత వెబ్‌సైట్‌లలోనే తెలుసు కోవచ్చన్నారు.

ఆంధ్రజ్యోతి
4
కళ్యాణదుర్గం
శనివారం 19, ఆగస్టు 2017
● కళ్యాణదుర్గం ● కంబదూరు ● బ్రహ్మసముద్రం ● శెట్టూరు ● కుందుర్పి

22న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

కళ్యాణదుర్గం టౌన్: స్థానిక సరస్వతి విద్యామందిరంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరణం తిరుమలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 22 సరస్వతి విద్యామందిరాల నుండి వచ్చిన విద్యార్థులతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేయడంతో పాటు బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కావున పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

‘ఇంటింటికి తెలుగుదేశం పార్టీ’ని విజయవంతం చేయండి : కార్యకర్తలకు ఎమ్మెల్యే ఉన్నం పిలుపు

కళ్యాణదుర్గం టౌన్: టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం యర్రంపల్లిలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వాల్మీకీ ఫెడరేషన్ డైరెక్టర్ బాదన్న మృతికి సంతాపం తెలియజేయడంతో పాటు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు. రుణమాఫీ, చంద్రన్న


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

బీమా పథకం, తదితర పథకాను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ గృహకల్ప కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రయను పూర్తి చేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతం చేయాలన్నారు. సెప్టెంబర్ 3నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి రెండు నెలల పాటు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ ప్రగతిని వివరించడం జరుగుతుందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటలబీమా సొమ్ము పంపిణీలో లోపాలపై ఈనెలాఖరు లోపు కలెక్టర్‌తో పాటు జేడీఏలను ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

ఈ సమాశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేఉలు, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, ఆర్‌జీ శివశంకర్, ఉన్నం మారుతి చౌదరి దండా వెంకటేశులు, శ్రీరాములు, బీకే గోవిందప్ప, జడ్పీటీసీలు కొల్లాపురప్ప, మల్లికార్జున, మండల కన్వీనర్లు శ్రీరాములు, ధనుంజయ, తిప్పారెడ్డి, మురళి, గురుప్రసాద్, రామరాజు, నాగిరెడ్డిపల్లి వెంకటేశులు, దండు సత్యనారాయణ, చిత్తప్ప, కొండాపురం అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌పై చర్యలు చేపట్టాలి : సీఐటీయూ

కళ్యాణదుర్గం టౌన్: స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో కార్మికులను వేధింపులకు గురిచేస్తూ నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తున్న డిపో మేనేజర్ పెంచలయ్యపై చర్యలు చేపట్టాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రామాంజి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కార్మికుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ డిపో నష్టాలకు కారకుడుగా మారుతున్నారని, అతడిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం

కంబదూరు: రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రఫీక్ అహమ్మద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురంలో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. సుమారు పది మంది దాకా ఈ గ్రామసభలో రైతులు అర్జీలు సమర్పించుకున్నారు. 1-బి, అడంగల్‌లో పేర్లు నమోదు కాలేదని రైతులు స్వయంగా తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. రికార్డులను పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

శెట్టూరు: మండల పరిధిలోని బొచ్చుపల్లి గొల్లలదొడ్డి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మల్లారెడ్డి ఇటీవల బదిలీపై వెళ్లారు. ఆయనను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, ఉపాధ్యాయులు తిప్పేస్వామి, గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధతతో విద్యనందించినప్పుడే సమాజంలో గురువుకు మంచి గౌరవం లభిస్తుందని ఆయన సేవలను కొనియాడారు.

24న మండల సర్వసభ్య సమావేశం

శెట్టూరు: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిమ్మక్క అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వాహిస్తామన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన

కంబదూరు: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు మోకాళ్లపై కూర్చుని వినూత్న నిరసన తెలిపారు. శుక్రవారం నాటికి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్‌లకు సివిల్ ఏర్పాట్ల హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎనిమిది గంటల పనిభారాన్ని నిర్ణయించి జీతభత్యాలు ఇవ్వాలన్నారు. పింఛన్ సదుపాయం కల్పించాలన్నారు. కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును పరిశీలించి అమలు చేయాలన్నారు. గ్రామీణ తపాల డివిజన్ అసిస్టెంట్ కార్యదర్శి మల్లేశయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, బీపీఎంలు రామకృష్ణ, వెంకటేశ్ నాయక్, అనిత, సతీష్, మహమ్మద్ రఫి, దేవరాజ్, రవి, పోస్టల్ సిబ్బంది సుదర్శన్‌రెడ్డి, అల్లాబకాష్, వజీర్‌బాషా,


కంబదూరులో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

రామకృష్ణారావు, కె. దేవరాజు తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సును అడ్డుకున్న కళాశాల విద్యార్థులు

కుందుర్పి: మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో శుక్రవారం ఆర్టీసీ బస్సులను కళాశాల విద్యార్థులు అడ్డుకున్నారు. గత నాలుగు రోజుల నుండి నాగేపల్లి గేటు నుండి మలయనూరు మీదుగా కుందుర్పికి వెళ్లే ఆర్టీసీ బస్సును డిపో అధికారులు నిలిపివేశారు. దీంతో కళాశాల విద్యార్థులు కుందుర్పిలోని కళాశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆర్టీసీ సర్వీసును నిలిపివేయడంతోనే బస్సులను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. నిలిపివేసిన ఆర్టీసీ సర్వీసును మరలా పునరుద్ధరించేంత వరకు కదిలేది లేదని రోడ్డుపై బైఠాయించారు. ఎస్‌ఐ ఆదేశాల కానిస్టేబుల్ రమణ గ్రామానికి చేరుకుని విద్యార్థుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ


ఆర్డీసీ బస్సును అడ్డుకున్న విద్యార్థులు

ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం : స్వదేశీ జాగరణ్‌మంచ్

కళ్యాణదుర్గం రూరల్: స్వదేశీ వస్తువులనే వాడాలని విదేశీ చైనా వస్తువులను బహిష్కరించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్వదేశీ జాగరణ్‌మంచ్, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చైనా వస్తువులను వాడకూడదని, మన దేశానికి నైతిక మద్దతును ఇవ్వాలంటే వాటిని బహిష్కరించాలని పిలుపునిస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం చైనా వస్తువులు వద్దు - స్వదేశీ వస్తువులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. చైనా వస్తువులకు సంబంధించి కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్‌మంచ్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పాణ్యం రంగనాథశర్మ, నరహరి, పవన్, మల్లికార్జున, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రసాయనశాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కుందుర్పి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న రసాయనశాస్త్ర అధ్యాపక పోస్టుకు (కాంట్రాక్టు ప్రాతిపదికపై) అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్ర అధ్యాపక పోస్టుకు ఎంఎస్‌సీ చేసిన వారు ఈనెల 26లోగా కళాశాలలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 60, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక , **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి, **నూర్‌ముబారక్** : ఫిదా

ఘనంగా మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ


ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న మారెమ్మ దేవత ←

కంబదూరు: మండల పరిధిలోని నూతిమడుగు లో మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామస్తులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో మారెమ్మ దేవత విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఉదయమే అమ్మవారికి అభి షేకం, ప్రత్యేక అలంకరణతో పూజలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శాంతి కోసం గ్రామస్తులందరూ ఐక్యతతో ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని కన్నుల పండువగా చేపట్టినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఎర్రకొండాపురంలో గ్రామసభ

బ్రహ్మసముద్రం: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండంలోని ఎర్రకొండాపురం గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశేషు ఆధ్వ ర్యంలో గ్రామసభను నిర్వహించి రైతుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన వివరాలు సరిచూసుకోవాలని, తప్పులు ఏవైనా ఉంటే గ్రామసభలో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.


గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్

గొంచిరెడ్డిపల్లిలో పోలీసుల పల్లె నిద్ర

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లిలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర చేపట్టారు. ఎస్ఐ రెహమాన్ సిబ్బందితో కలిసి గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామస్తులంతా ఘర్షణలకు పోకుండా కలిసి మెలిసి జీవనం సాగించాలని సూచించారు. సమస్యలు ఉంటే చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, అలా కాకుండా ఘర్షణలకు పోతే పోలీస్ స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు వన్నూరుస్వామి పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

ఘనంగా ఏకాదశి పూజలు



అలంకరణలో రుక్మిణి పాండురంగస్వామి

బొమ్మనహాళ్: ఉంతకల్లులో వెలిసిన రుక్మిణీపాండురంగ స్వామి ఆలయంలో శ్రావణమాస రెండవ ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి స్వామివారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చనతో పాటు ఆకుపూజ ప్రత్యేక అలంకరణలు చేశారు. మహామంగళ హారతి, అన్న సంతర్పణ గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొన్నారు. సాయంకాలం స్వామి పల్లకి సేవ, ధ్వజస్తంభంపై దీపారాధన, పాండురంగ భజనలు, శనివారం తెల్లవారుజామున పాండురంగస్వామి మాల ధారణకు ఏర్పాట్లు చేశారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొన్నారు. పాండురంగ భజనమండలి కార్యనిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శ్రీరామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉపాధి కూలి సొమ్ము చెల్లింపులో జాప్యంపై ఆందోళన

గుమ్మఘట్ట : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టిన కూలీలకు రెండు నెలలు గడుస్తున్నా కూలి సొమ్ము చెల్లించడంలో జాప్యం జరుగుతుండటంతో వివిధ గ్రామాల్లోని కూలీలు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరువు పరిస్థితుల దృష్ట్యా పూట గడవటమే కష్టంగా ఉన్న తరుణంలో చేసిన పనులకు బిల్లులు అందకపోతే ఎలా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ సిబ్బంది తాము కూలీలకు సంబంధించిన సొమ్ము చెల్లింపులపై కంప్యూటర్లో నమోదు చేసి పంపామని నిధులు రాగానే కూలీల ఖాతాల్లోకి జమ అవుతుందని తెలిపారు. ఉన్నతాధికారులకు స్పందించి కూలీలకు సకాలంలో కూలి అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి, మారెమ్మ ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో కూలి సొమ్ము అందకపోతే పండగలు జరుపు కోవడం కూడా కష్టతరంగా ఉందని, వెంటనే కూలిసొమ్ము అందించి ఆదుకోవాలన్నారు.

98 శాతం ఎంఆర్ వ్యాక్సినేషన్



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 98 శాతం వ్యాక్సినేషన్ చేసినట్లు బొమ్మనహాళ్ వైద్యాధికారి గౌతమి, శ్రీధరఘట్ట వైద్యాధికారి ఈరణ్ణ తెలిపారు. శుక్రవారం బొల్లనగుడ్డం, కళ్లుహోళ, కందేపల్లి, తారకాపురం, గోవిందవాడ, దర్గాహోన్నూరు, గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాబురాజు, రమేష్, సీహెచ్‌వో ప్రదీప్‌కుమార్, లోకనాథ్, హెల్త్ అసిస్టెంట్లు రమణ, గోవర్ధన్, శశికళ, రమాదేవి, జానకి, శారద, విజయలక్ష్మీ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఆయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి రాక

డీ హీరేహాళ్ : మండలానికి ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి వస్తున్నట్లు మండల కోఆప్షన్ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. డీ హీరేహాళ్ మండలంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని తెలిపారు.

జెక్కిరెడ్డిపల్లిలో చికున్‌గున్యా

మంచానపడ్డ ప్రజలు - హుటాహుటిన తరలిన వైద్య బృందం

కంబదూరు (జెక్కిరెడ్డిపల్లి): మండల పరిధిలోని జెక్కిరెడ్డిపల్లిలో చికున్‌గున్యాతో గ్రామస్తులు మంచాన పడడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు రంగవేణి, కళ్యాణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి రోగులకు చికిత్సలు నిర్వహించారు. శుక్రవారం ఈ గ్రామానికి వైద్య సిబ్బంది అంతా తరలివెళ్లి అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలపై అబెట్, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఇంటింటికి వెళ్లి రోగులతో వివరాలను సేకరించారు. ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఎన్ని రోజులుగా జ్వరాలను వస్తున్నాయని రోగులతో వివరాలు సేకరించారు. విస్తృతంగా ఈ గ్రామంలో జ్వరాలు విజృంభించడంతో వైద్య సిబ్బంది హుటాహుటిన వెళ్లి ఆరోగ్య, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువమంది ఒళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. 49మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో ఐదుగురికి మాత్రమే జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, ఎంపీహెచ్‌ఈఓ హుసేన్‌బాషా, సూపర్‌వైజర్ డి. మహ్మద్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రజల నుంచి వివరాలను సేకరిస్తున్న వైద్యసిబ్బంది - మురికి గుంతల్లో స్ప్రే చేయిస్తున్న దృశ్యం



రోగులకు చికిత్సలు చేస్తున్న సిబ్బంది

సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పాలి : ఉన్నం

కళ్యాణదుర్గం టౌన్: దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను యువత ప్రతిభతో చాటిచెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డివిజనల్ స్థాయి యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశం, ఆర్డీఓ కేఎస్ రామారావు, డీవీఈఓ చంద్రశేఖర్‌రావు, జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు రాజారాం, నిర్మల, ఎంపీడీఓ షాహిన్‌షాలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ సంస్కృతిని చాటిచెప్పే జానపద నృత్యాలు, గీతాలు, శాస్త్రీయ నృత్యాలకు ప్రాధాన్యత తగ్గుతూ వస్తోందని, ఇలాంటి తరుణంలో ఆయా రంగాల ప్రాముఖ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి యువజనోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. డివిజన్ స్థాయిలో ప్రతిభ చాటిన వారితో సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలోని కృష్ణ కళామందిరంలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ కళాకారులు, అధ్యాపకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజల్వన చేస్తున్న ఎమ్మెల్యే

నిరుద్యోగులకు శుభవార్త : 23, 24 తేదీల్లో జాబ్‌మేళా

కుందుర్పి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23, 24 తేదీల్లో రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగరాజు శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు సంబంధించి సబ్సీడీ రుణాలను మంజూరుచేసింది. ఈ రుణాలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, కుల, ఆదాయ ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో మేళాకు హాజరు కావాలన్నారు. 23న ఎనుములదొడ్డిలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు మలయనూరు, యర్రగుంట, 24న కుందుర్పి సిండికేట్ బ్యాంక్ పరిధిలో ఉన్న వారికి రుణాలను అందిస్తామన్నారు. ఈ రుణమేళాకు ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ ధీనమ్మ, వైస్ ఎంపీపీ రవి, ఆయా బ్యాంకు మేనేజర్లతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారన్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు విద్యాభివృద్ధికి పాటుపడాలి

కుందుర్పి: ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎనుములదొడ్డి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన లాలు, మధుకుమార్‌లను పాఠశాల సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని, విద్యార్థులకు విద్యనందించడానికి శక్తి వంచన లేకుండా కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



బురదమయంగా మారిన ప్రధాన రహదారి

అడుగు అడుగుకో నీటి గుంట

శెట్టూరు: మండల పరిధిలోని కనుకూరు గ్రామం నుంచి యర్రగుంటకు వెళ్లే రహదారి వర్షం రాకతో గుంతలమయమై ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు వాపోయారు. దీంతో ఆర్టీసీ బస్సులు నడపడం కష్టతరంగా మారిందని, ఆర్టీసీబస్సును నిలిపివేస్తామని అధికారులు అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఉన్న ఒక బస్సు సర్వీసును ఆపివేస్తే ప్రయాణాలు సాగించాలంటే ఇబ్బందికరంగా మారుతుంది. రహదారి సక్రమంగా లేకపోవడంతోనే బస్సును ఆపుతామంటున్నారని, కావున రహదారిలోని గుంతలను మట్టితో పూడ్చి మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కోతలతో లబోదిబో..

(అనంతపురం కలెక్టరేట్/రాప్తాడు/తనకల్లు/తాడిపత్రి)

దుర్భిక్షంతో కొట్టుమిట్టాడుతున్న జిల్లా రైతులను ప్రకృతి ప్రకోపంతో పాటు ఇన్సూరెన్స్ కంపెనీ, బ్యాంకులు నిలువునా ముంచుతున్నాయి. తీవ్ర వర్షాభావంతో పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందక అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో బ్యాంకుల్లో పంట రుణాలు పొంది... బీమా ప్రీమియం చెల్లించిన రైతులకు మంజూరైన బీమా సొమ్ములోనూ కోత పెడుతున్నారు. అసలే అనంతకు గత ఏడాదికి సంబంధించి అరకొరగా వాతావరణ బీమా వర్తింపజేశారు. అందులోనూ కోత పెడుతుండడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. ఇదేమని బ్యాంక్ అధికారులను అడిగితే ఇన్సూరెన్స్ కంపెనీ ఎంత పంపితే అంత సొమ్మునే జమ చేస్తున్నామంటూ చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు సైతం సరైన సమాధానం చెప్పలేక దాటవేస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంట తీవ్రంగా నష్టపోయింది. దీంతో అప్పులు చేసి పంట సాగు చేసిన అన్నదాతలు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో గత ఏడాదికి సంబంధించి 5.95 లక్షల హెక్టార్లకు 5.07 లక్షల మంది రైతులకు రూ.419 కోట్ల వాతావరణ బీమా మంజూరు చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మొత్తంలో 2 శాతం సొమ్మును ప్రీమియం రూపంలో రైతులు చెల్లించారు. జిల్లా వ్యాప్తంగా 34 బ్యాంక్‌లు ఉన్నాయి. వీటిలో 19 బ్యాంకుల పరిధిల్లోని బ్రాంచ్ కార్యాలయాల్లో రైతులకు పంట రుణాల మంజూరుతో పాటు రెన్యువల్ చేస్తూ వస్తున్నారు. ఆయా బ్యాంక్‌లకు ఇన్సూరెన్స్ కంపెనీ రైతుల జాబితాతో పాటు బీమా సొమ్మును పంపింది. ఇన్సూరెన్స్ కంపెనీ ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాల మూలంగా క్షేత్రస్థాయిలో ప్రీమియం చెల్లించిన విస్తీర్ణంలో వేరుశనగ సాగు చేసి నష్టపోయిన రైతులకు అన్యాయం జరుగుతోందన్న విమర్శలున్నాయి.



గతేడాది వర్షాభావంతో దిగుబడిలేని వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

నిర్ధేశించిన సొమ్ము కంటే తక్కువ జమ

వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలిలో తేమ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని వేరుశనగకు వాతావరణ బీమా వర్తింపజేశారు. ఈ నేపథ్యంలో మండలం యూనిట్‌గా తీసుకుని బీమా ప్రకటించారు. గత ఏడాదిలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు బీమాను మంజూరు చేస్తూ ఇన్సూరెన్స్ కంపెనీ ఈ ఏడాది జూన్ రెండో వారంలో బీమాను మంజూరు చేసింది. అయితే నెల రోజుల తర్వాత ఆ సొమ్మును దశల వారిగా విడుదల చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు బ్యాంక్‌లకు సొమ్ము చేరడంతో తమకు నిర్ణయించిన మేరకు బీమా సొమ్ము జమ అవుతుందని కరువు రైతులు ఆశ పడ్డారు. గోరంట్ల మండలానికి అత్యధికంగా హెక్టారుకు రూ.14633 బీమాను వర్తింపజేశారు. సీకేపల్లి మండలానికి అత్యల్పంగా హెక్టారుకు రూ.1679లు మంజూరు చేశారు. మిగిలిన మండలాల్లో పలు రకాలుగా సొమ్మును మంజూరు చేశారు. అయితే జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లోని కొన్ని బ్యాంకుల్లో మండల యూనిట్‌గా నిర్ధేశించిన పరిహారం సొమ్ము కంటే తక్కువగా జమ చేస్తుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. ఒక మండలం పరిధిలోని రైతులకు మండల యూనిట్ ఆధారంగా ఒకే రకంగా పరిహారం అందాల్సి ఉంది. ఒకే గ్రామానికి చెందిన రైతులకు ఒక బ్యాంక్‌లో ఒక రకంగా.. మరో బ్యాంక్‌లో ఒక రకంగా బీమాను వర్తింపజేస్తుండటం గమనార్హం.

మచ్చుకు కొన్ని ఉదాహరణలు...

- రాప్తాడు మండలానికి హెక్టారుకు రూ.6,500 చొప్పున వాతావరణ బీమాను వర్తింపజేశారు. ఈ లెక్కన ఐదెకరాలకు ఎకరాకు రూ.13 వేలు ఇవ్వాల్సి ఉంది. మండలంలోని కెనరా బ్యాంక్, సొసైటీ బ్యాంకుల్లో రైతులు చెల్లించిన ప్రీమియం మేరకు హెక్టార్లకు రూ.6,500 చొప్పున రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్నారు. అయితే బండమీద పల్లి, గాండ్లపర్తి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో 5 ఎకరాలకు కేవలం రూ.10 వేలు మాత్రమే రైతుల ఖా తాల్లోకి జమ చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో రైతులకు బీ మా సొమ్ము తక్కువగా జమ చేయడంతో ఆందోళన చెం దుతున్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే బీమా సొమ్ము తక్కువగా జమ అయ్యిందని ఆరోపిస్తున్నారు.
- తనకల్లు మండలానికి హెక్టారుకు రూ.13,160.65 చొప్పున బీమాను వర్తింపజేశారు. అయితే మండలంలో వ్యవసాయ శాఖ గణాంకాలకు మరింత ఎక్కువ విస్తీర్ణానికి ప్రీమియం కట్టారని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీ... ప్రీమియం కట్టిన విస్తీర్ణంలో 33 శాతాన్ని తగ్గించింది. మండల పరిధిలోని స్టేట్‌బ్యాంక్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, కో ఆపరేటివ్ సొసైటీలో బ్యాంకులన్నిటిలోనూ 33 శాతం విస్తీర్ణాన్ని తగ్గించి సొమ్ము జమ చేస్తున్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ అనాలోచిత నిర్ణయాల మూలంగా... ప్రీమియం చెల్లించిన విస్తీర్ణంలో నిజంగా వేరుశనగ సాగు చేసిన అర్హులైన రైతులు నష్టపోవాల్సి వస్తోంది.

సమాధానం చెప్పేవారే కరువు

గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 19 బ్యాంకుల్లో 9 లక్షల హెక్టార్లకు రుణాలు రెన్యువల్ చేశారు. ఆ మేరకు వాతావరణ బీమాకు ప్రీమియం మొత్తాన్ని బ్యాంక్ అధికారులు కట్టించుకున్నారు. అయితే వ్యవసాయ శాఖ రికార్డుల మేరకు జిల్లాలో 6 లక్షల హెక్టార్లలోనే వేరుశనగ సాగైనట్లు ఉందని, ఆ మేరకు పరిహారం ఇస్తామని బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీ మెలికపెట్టింది. జిల్లా రైతుల నుంచి 9 లక్షల హెక్టార్లల్లో వేరుశనగ పంటకు ప్రీమియం కట్టించుకున్న ఇన్సూరెన్స్ కంపెనీ తక్కువగా పరిహారాన్ని మంజూరు చేయడంతో సరిపెట్టింది. కాగా, వాతావరణ బీమా వర్తించేందుకు పంట నష్టాన్ని ఎలా లెక్కకడతారో ఇప్పటి వరకు జిల్లాస్థాయి ఉన్నతాధికారులకే అర్థం కాని పరిస్థితులున్నాయి. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులెవరూ సంబంధిత జిల్లా స్థాయి అధికారులకే సరైన సమాధానం చెప్పని పరిస్థితులు ఉన్నాయి. బీమా మంజూరుకు పంటనష్టం అంచనాలపైనా రైతుల్లో పలు సందేహాలున్నాయి. అయితే కొద్దోగొప్పో పరిహారం వస్తోందని భావించినా... ఈ ఏడాది ఆ పరిహారంలోనూ భారీగా కోత పెట్టారు. దీంతో ఏం చేయాలో తోచని అయోమయంలో కరువు రైతులు పడ్డారు. దీనిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన రైతులకు నిర్ధేశించిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఇదెక్కడి అన్యాయం...

- నారాయణస్వామి, రైతు, గాండ్లపర్తి, రాప్తాడు మండలం



మండలంలోని కెనరా, సొసైటీ బ్యాంకుల్లో వాతావరణ బీమా సొమ్ము సక్రమంగా అందిస్తున్నారు. గ్రామీణ బ్యాంకులో తక్కువ సొమ్ము రైతుల ఖాతాల్లోకి వేస్తున్నారు. నాకు 4.47 ఎకరాలకు రూ.9వేలు మాత్రమే ఇచ్చారు. ఇదెక్కడి అన్యాయమని బ్యాంక్ అధికారులను అడిగితే మేమిచ్చేది ఇంతేనని ఖరాకండిగా చెబుతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదు.

హెక్టారుకు రూ.6,500 ఇవ్వాల్సిందే...

- అరుణ్ కుమార్, ఏఓ, రాప్తాడు



మండలంలోని రైతులకు హెక్టారుకు రూ.6,500 అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ప్రకారమే బ్యాంక్ అధికారులు వాతావరణ బీమా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేయాలి.

ఇన్సూరెన్స్ కంపెనీ తక్కువ మొత్తం పంపారు....

- ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్లు

ఇన్సూరెన్స్ కంపెనీ ఉన్నతాధికారులు వాతావరణ బీమా సొమ్మును తక్కువగా పంపారు. అందుకే వచ్చిన మొత్తాన్ని రైతులందరికీ సమానంగా పంపిణీ చేస్తున్నామని బండమీదపల్లి, గాండ్లపర్తి, ఏపీజీబీ బ్యాంకు మేనేజర్లు, సుబ్రహ్మణ్యం, రంగప్ప తెలిపారు. మిగాతా బీమా సొమ్ము బ్యాంక్‌లకు అందితే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు.

1.88 ఎకరాలకు బీమా ఇవ్వలేదు

- రామచంద్ర, రైతు, పరాకువాండ్లపల్లి, తనకల్లు మండలం



గత ఏడాది ఖరీఫ్‌లో 5.5 ఎకరాల్లో వేరుశనగ సాగు చేశా. స్టేట్ బ్యాంక్‌లో పంట రుణాన్ని రెన్యువల్ చేసే సమయంలో అంతే విస్తీర్ణానికి బీమా ప్రీమి యం కట్టా. 5.50 ఎకరాలకు పరిహారం రావాల్సి ఉండగా 3.67 ఎకరాలకు మాత్రమే పరిహారం మంజూరైంది. మిగిలిన 1.88 ఎకరాలకు బీమా ఇవ్వలేదు.

13 ఎకరాలకు ప్రీమియం చెల్లించినా నయాపైసా రాలేదు

వెంకటనారాయణరెడ్డి, జీసీపల్లి, పుట్లూరు మండలం



వాతావరణ బీమా కింద కుటుంబ సభ్యులందరం కలిసి 13 ఎకరాలకు వాతావరణ బీమా కోసం ప్రీమియం చెల్లించినా నయాపైసా కూడా రాలేదు. నా పేరుపై ఉన్న ఐదెకరాలతో పాటు భార్య లక్ష్మిదేవి 4.5 ఎకరాలు, తల్లి సుభద్రమ్మ 3.5 ఎకరాలకు ఎకరానికి రూ.600 చొప్పున ప్రీమియం చెల్లించాం. అధికారులు, బ్యాంకుల వద్దకు వెళితే బీమా రాలేదని చెబుతున్నారు. మా ఇంట్లో ఒక్కరికి కూడా బీమా వర్తింపజేయకపోవడం బాధాకరం. అసలు బీమా సొమ్ము ఇస్తారా..? ఇవ్వరో ఎవరూ చెప్పడం లేదు.

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ ప్రక్రియ కొలిక్కి వచ్చింది. స్థానిక డీసీఎంఎస్‌లో శుక్రవారం జేడీఏ శ్రీరామమూర్తి స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక యాప్ నిర్వహణపై ట్రయల్ రన్ నిర్వహించారు. కొందరు రైతులకు యాప్ ద్వారా ప్రత్యామ్నాయ విత్తనాలు అందించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో శనివారం నుంచి జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీని ప్రారంభించనున్నట్లు జేడీఏ పేర్కొన్నారు. జిల్లాకు ఈ ఏడాది 1.12 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 5530 క్వింటాళ్లు సరఫరా అయ్యాయి. అందులో కంది 5250కి గాను 497 క్వింటాళ్లు సరఫరా చేశారు. ఉలవలు 50వేలకు 1500, అలసందలు 18,990కి 250, కొర్రలు 2,500కు 240, మేతజొన్న 4500లకు 600, పెసలు 11వేలకు 1330, మొక్కజొన్న 12,500లకు 722, సజ్జలు 2,300లకు 410 క్వింటాళ్లు తెప్పించారు. ఏపీ సీడ్స్‌కు వంద శాతం సబ్సిడీతో అందించే ఏడు రకాల విత్తనాల సరఫరా బాధ్యతలు అప్పగించారు. మిగతా వాటిని పలు కంపెనీలకు అప్పగించారు. ప్రస్తుతం యాప్‌లో కేవలం వంద శాతం సబ్సిడీతో అందించే ప్రత్యామ్నాయ పంటలైన కంది, ఉలవలు, అలసంద, కొర్ర, మేత జొన్న, పెసలు, అనప విత్తనాలను పొందుపర్చారు. మిగతా రకాలను చేర్చలేదు. మరోవైపు నవ ధాన్యాల కిట్లను వంద శాతం సబ్సిడీతో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాప్‌లో ఆ మేరకు మార్పులు చేయలేదు. కాగా ఇప్పటివరకు జిల్లాలోని 35 మండలాల్లో 5530 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు నిల్వ చేశారు.మిగిలిన మండలాలకు ప్రత్యామ్నాయ విత్తనాలు చేరలేదు. వ్యవసాయ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల ముందస్తు ప్రణాళిక లోపం మూలంగానే ప్రత్యామ్నాయ విత్తనాల ధరల నిర్ణయంతో పాటు ప్రకటనలోనూ జాప్యం చేస్తూ వచ్చారు. మూడు రోజుల క్రితం అధికారికంగా సబ్సిడీ నిర్ణయించారు. ఈ క్రమంలో జిల్లా రైతులకు సరిపడా ప్రత్యామ్నాయ విత్తనాలు తక్షణం సరఫరా చేయడం ఏపీ సీడ్స్‌కు భారంగా మారుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వైపు ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు విత్తనాలు తెప్పించమంటే ఎలా అని ఆ సంస్థ అధికారులు మదనపడుతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేక నానా అవస్థలు పడుతున్నారన్న వాదనలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మరి ఏ మేరకు పూర్తి స్థాయిలో ప్రత్యామ్నాయ విత్తనాలు జిల్లాకు తెప్పించడంలో సఫలీకృతులవుతారో వేచిచూడాల్సిందే. శనివారం విత్తన పంపిణీ మొదలు పెట్టినా ఆశించిన మేరకు నిల్వలు లేకపోవడంతో రైతుల నుంచి సమస్యలు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు ప్రత్యేక యాప్‌లో ఇప్పటి వరకు ఇతర పంటల వివరాలు నమోదు చేయకపోవడంతో ఆయా విత్తనాల కోసం రెండోసారి రైతులు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇలాంటి సాంకేతిక సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి ఒకే సారి అన్ని విత్తనాల వివరాలు యాప్‌లో వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరోవైపు సర్వర్ సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. జిల్లా యంత్రాంగం ఆ మేరకు ప్రత్యేక దృష్టి సారిస్తే తప్పా విత్తన పంపిణీ సవ్యంగా జరిగే పరిస్థితులు లేవనే వాదనలున్నాయి. లేదంటే ఏఓ కార్యాలయాల వద్ద రైతుల అవస్థలు తప్పవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.


17 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ప్రమోషన్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న 17 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా ప్రమోషన్ లభించింది. శుక్రవారం జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్ పొందిన వారిలో 1987, 89, 90 బ్యాచ్‌లకు చెందిన వారున్నారు. పదోన్నతి పొందిన వారిలో జనార్దన్ (రాప్తాడు), దేవదాస్ (ఎన్‌పీ కుంట), ఖాసీం (డీ హీరేహాళ్), ఖాదర్‌బాషా (ఆత్మకూరు), నాగరాజు (సీసీఎస్), రమణారెడ్డి (ఓడీసీ), గురుమూర్తి (కళ్యాణదుర్గం),రామాంజనేయులు (హిందూపురం వన్‌టౌన్), మహబూబ్‌బాషా (అనంతపురం నాలుగోటౌన్), బ్రహ్మానందరెడ్డి (చిలమత్తూరు), బాలరాజు (హిందూపురం టూటౌన్), అన్వర్‌ఖాన్ (ఉరవకొండ), సత్తార్ (విడపనకల్లు), రాజాప్రసాద్, రామలింగారెడ్డి (అనంతపురం పీసీఆర్), రామచంద్రారెడ్డి (అనంతపురం ట్రాఫిక్) ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని కూలీ మృతి

సోమందేపల్లి: స్థానిక వాల్మీకి విగ్రహం వద్ద గురువారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని కూలీ ఉప్పర శ్రీరాములు (31) దుర్మరణం చెందాడు. గ్రామానికి చెందిన ఇతడు డెకరేషన్ పనులకు దినకూలీగా వెళ్లేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. గురువారం రాత్రి మద్యం సేవించి, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొని, అక్కడికక్కడే మృతిచెందాడు. నిత్యం మద్యం సేవిస్తూ ఉండటంతో అపస్మారక స్థితిలో పడివున్నాడని అందరూ భావించారు. రక్త గాయాలుండటంతో పరిశీలించగా.. అప్పటికే మృతిచెందినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

డెంగీతో బీటెక్ విద్యార్థిని మృతి


నందిని (ఫైల్)

ఆత్మకూరు: మండలంలోని శింగంపల్లి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని నందిని (20) డెంగి జ్వరంతో మృతిచెందింది. సుశాంకచౌదరి, నీలిమ దంపతుల కుమార్తె నందిని అనంతపురంలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతుండేది. సెలవులకని ఇంటికొచ్చింది. రెండు రోజుల క్రితం విపరీతమైన జ్వరం రావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం బెంగుళూరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ... మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. డెంగి జ్వరంతో విద్యార్థిని మృతిచెందడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్రియుడు వచ్చే వరకు పట్టాలపైనే..

యువతి ఆత్మహత్యాయత్నం..

కాపాడిన ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: 'ప్రియుడు వచ్చేంత వరకు ఇక్కడే ఉంటా' అంటూ ఓ యువతి రైలు పట్టాల మధ్య నిలబడి, ఆత్మహత్యకు యత్నించింది. ఆమె కేకలు విన్న స్థానికులు, ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని, ఆమెను కాపాడారు. నగరంలోని బుడ్డప్పనగర్‌కు చెందిన ఓ యువతి శుక్రవారం సాయంత్రం స్థానిక ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న రైలు పట్టాలవైపు వెళ్లింది. పట్టాల మధ్యలో నిల్చుని, తాను ప్రేమించిన వ్యక్తి వచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని కేకలు వేసింది. వాటిని విన్న ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు అక్కడికి పరుగున వెళ్లారు. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న యువతిని రైలు పట్టాలపై నుంచి పక్కకు లాక్కొచ్చారు. కొన్ని నిముషాల వ్యవధిలోనే ఆ పట్టాలపై వేగంగా ఓ రైలు వెళ్లిపోయింది. విద్యార్థులు, పోలీసులు అడ్డుకోకపోయుంటే ఆ యువతి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయేవి. సదరు యువతిని ట్రాఫిక్ ఎస్ఐ వీరేష్ మహిళా స్టేషన్‌లో అప్పగించారు. ఆమెకు మహిళా పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, పంపారు.

ఈవ్‌టీజర్‌కు దేహశుద్ధి..

ధర్మవరంఅర్బన్: అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఓ ఈవ్ టీజర్‌ను స్థానికులు చితకబాది, పోలీసులకు అప్పగించారు. కాలేజి సర్కిల్ సమీపంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థినిని ఇతడు నిత్యం వేధిస్తుండేవాడు. దీంతో అతడిని విద్యార్థిని తండ్రి, బంధువులు పట్టుకుని, చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఈవ్‌టీజర్ తల్లిదండ్రులను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఆ యువకుడిని వదిలిపెట్టినట్టు తెలుస్తోంది. ఇటువంటి వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి, అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణవాసులు కోరుతున్నారు.

అదృశ్యమైన వరుడి విషాదాంతం..

రైలు పట్టాలపై శవమై తేలిన వైనం..

హత్యా.. ఆత్మహత్యా.. అన్న అనుమానాలు..

అమ్మాయి బంధువులపైనే సందేహాలు..


పురం నుంచి తనే వెళ్లాడా..

కిడ్నాప్ చేశారా?

అదృశ్యమైన మరుసటి రోజు

తిరుపతిలో ఉన్నట్లు సమాచారం..

మూడు రోజులు ఎక్కడున్నట్లు?



పవన్‌కుమార్ (ఫైల్), రైలు పట్టాల సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన కుక్క

హిందూపురం టౌన్: పెళ్లికి ముందు రోజు అదృశ్యమైన వరుడి జీవితం విషాదాంతమైంది. మూడు రోజుల తరువాత రైలు పట్టాలపై శవమై కనిపించాడు. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని పోచనపల్లికి చెందిన పవన్‌కుమార్ (27)కు వరుసకు మేనకోడలైన అమ్మాయితో వివాహం కుదిరింది. ఈనెల 16న ముహూర్తం నిర్ణయించారు. అందుకు ఒకరోజు ముందు ఈ నెల 15న ఉదయం 11 గంటల సమయంలో చెప్పులు తీసుకొస్తానని ఇంట్లో చెప్పి హిందూపురం వచ్చాడు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఓ చెప్పుల దుకాణంలో చెప్పులు కొనుగోలు చేశాడు. వాటిని, తను వచ్చిన ద్విచక్రవాహనాన్ని అక్కడే వదిలేసి, వెళ్లాడు. ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో మంగళవారం సాయంత్రం వధూవరుల బంధువులు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు, కుటుంబికులు, స్నేహితులు ఆరోజు రాత్రి నుంచి వెతకడం మొదలు పెట్టారు. ఆచూకీ దొరకలేదు. అదేరోజు రాత్రి తిరుపతి రైల్వేస్టేషన్‌లో పవన్ గ్రామస్థులకు కనబడినట్లు తెలిసింది. విషయాన్ని పవన్ తల్లి రామలక్ష్మమ్మకు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం హిందూపురం మండలంలోని కొటిపి గేట్ సమీపాన రైల్వే పట్టాలపై గుర్తుతెలియని శవాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడి జేబులో ఉన్న ఏటీఎం కార్డు ఆధారంగా పోచనపల్లికి చెందిన పవన్‌గా గుర్తించి, గ్రామస్థులకు సమాచారమిచ్చారు. అతడి బంధువులు అక్కడికి చేరుకుని, శవాన్ని గుర్తించారు. అదృశ్యమైన రోజు నుంచి మూడు రోజులు ఎక్కడున్నట్లో అంతుచిక్కట్లేదు. వధువు తరపు ఖర్చులు కూడా తనే భరిస్తూ.. పోచనపల్లిలోనే పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకున్న అతడికి పెళ్లికి ముందురోజు పరారవాల్సిన ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీంతో అతడి మృతి అనుమానాలకు తావిస్తోంది. అతడే వెళ్లిపోయాడు.. ఎవరైనా కిడ్నాప్ చేశారా.. అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. గ్రామస్థుల కథనం మరోలా ఉంది. పవన్‌కుమార్ మంచివాడనీ, పెళ్లికి అతడే ఒప్పుకున్నాడనీ, పెళ్లికి ముందురోజే వెళ్లిపోయే అవసరం లేదంటున్నారు. అమ్మాయి బంధువులేమైనా ఇబ్బంది పెట్టి ఉంటారనీ, వారివల్లే ఇంటి నుంచి వెళ్లిపోయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రైలు పట్టాలపై పవన్ మృతదేహానికి సమీపంలోనే శుక్రవారం అనుమానాస్పద స్థితిలో నోటిలో మాంసం ముక్క పెట్టుకుని, కుక్క మృతిచెందడం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్‌ను అడగ్గా.. పవన్ మృతిపై అనుమానాలున్నట్లు బంధువులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడతామన్నారు.

శ్లాబ్ కూలి ముగ్గురికి గాయాలు

పెద్దపప్పూరు: మండలకేంద్రంలో శుక్రవారం శ్లాబ్ కూలి, ముగ్గురు గాయపడ్డారు. ఇంటికి శ్లాబ్ వేస్తుండగా హఠాత్తుగా శబ్దం చేస్తూ కూలిపోయింది. దీంతో శ్లాబ్ పైన పని చేస్తున్న లక్ష్మీనారాయణమ్మ, వరలక్ష్మి, అంజినమ్మ కింద పడి, తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందగానే.. అక్కడికి చేరుకుని, క్షతగాత్రులను తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ శ్రీహర్ష తెలిపారు.

సాంకేతికతతోనే మెరుగైన ఫలితాలు



మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్, హాజరైన అధికారులు, సిబ్బంది

తద్వారా ప్రజలకు సత్వర సేవలు

జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

ఎలక్ట్రానిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరోపై పోలీసులకు అవగాహన..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం మూలంగా విధి నిర్వహణలో మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. తద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించవచ్చన్నారు. ఆ దిశగా అధికారులు ముందుకు సాగాలని ఆదేశించారు. శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎలక్ట్రానిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరోపై ఆ శాఖాధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో అప్లికేషన్ వల్ల పోలీస్ విధుల్లో చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు ఇలా పెద్ద పెద్ద వాటి నుంచి చిన్న చిన్న కేసుల వరకు బాధితుల ఫిర్యాదు, కేసుల నమోదు, నిందితుల అరెస్టు ఏ రోజుకారోజు వివరాలను ఈ అప్లికేషన్‌లో నిక్షిప్తం చేయవచ్చన్నారు. తద్వారా జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ సమాచారాన్ని అధికారులు సులువుగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. రెండు మూడు రోజులు పట్టే ఎంసీఆర్ జాబితా తయారీ ఈ అప్లికేషన్ ద్వారా కొన్ని నిమిషాల్లోనే చేయవచ్చన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న నేరాల వివరాలే కాకుండా ట్రాఫిక్, పోలీస్ కంట్రోల్, ఈ-చలానా తదితర విభాగాల పనితీరును ఏరోజుకారోజు అప్లికేషన్‌లో పొందుపరుచుకోవచ్చన్నారు. ఈ అప్లికేషన్ మూలంగా కలిగే ప్రయోజనాలను ఇన్నోవేషన్ సంస్థ ఎండీ రాకేష్.. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలీసు అధికారులకు వివరించారు. చెడు నడత కలిగిన వ్యక్తులు, నిందితులపై సులువుగా నిఘా పెట్టడం, గుర్తించడంపైనా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులకు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ-చలానా అమలు చేయనున్నారన్నారు. జరిమానాల విధింపు నమోదు పుస్తకాల స్థానంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఆ వివరాలను ఇక్కడి పోలీసు అధికారులకు వివరించారు. వెహికల్ అక్నాలెడ్జ్‌మెంట్ సిస్టమ్ తదితర టెక్నాలజీతో అమలయ్యే కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు మల్లికార్జున, వెంకటరమణ, శ్రీధర్‌రావు, నరసింగప్పతో పాటు పలువురు సీఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

పెయింటర్ మృతి..

కదిరిటౌన్: పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డుకు చెందిన పెయింటర్ రమణ (32) శుక్రవారం మృతిచెందాడు. ఇతడు గట్ల సమీపంలో పెయింటింగ్ వేయడానికి వెళ్లి, మద్యం సేవించి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కల వారు అతడిని వెంటనే ఆటోలో కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స నిర్వహించేలోపు అతడు మృతి చెందాడు. అతడు మద్యం సేవించి మృతి చెందాడా.. మరేదైనా కారణం ఉందా.. అన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

వివాహిత అదృశ్యం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగరంలోని మారుతీనగర్‌కు చెందిన వివాహిత అనూష కనిపించకుండా పోయింది. ఈ మేరకు ఆమె భర్త సాయినాథాచారి శుక్రవారం నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇతడు ఇంటీరియల్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న అనూషతో వివాహమైంది. సంతానం వద్దంటూ భర్తను అనూష వారిస్తూ వస్తోంది. ఆ విషయమై వారి మధ్య సఖ్యత లేదు. ఈ క్రమంలోనే గురువారం కళాశాలకని వెళ్లిన అనూష సాయంత్రం ఇంటికి చేరలేదు. భార్య ఆచూకీ కోసం సాయినాథాచారి ఆరా తీశారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఆమె ఆచూకీతెలియకపోవడంతో నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాప్తాడులో అపహరించి..

ఓడీసీలో వదిలెళ్లారు..

ఓబుళదేవరచెరువు: రాప్తాడులో అపహరించిన కారును దొంగలు ఓడీసీలో వదిలి వెళ్లారు. నాలుగు రోజుల క్రితం ఓడీసీలోని స్టేట్ బ్యాంకు శాఖ ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన కారును శుక్రవారం తహసీల్దార్ ఎల్ రెడ్డి సమక్షంలో రాప్తాడు పోలీసులకు ఎస్ఐ సత్యనారాయణ అప్పగించారు. నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు స్టేట్ బ్యాంకు ఎదురుగా ప్రధాన రహదారి పక్కన కారు వదిలి వెళ్లారు. బీట్ పోలీసులు ప్రతాప్, అంజి కారును పోలీసుస్టేషన్‌కు చేర్చారు. కారు నెంబర్ ఆన్‌లైన్‌లో పొందుపరచగా.. రాప్తాడు పోలీసులు గుర్తించారు. దీనిని గతనేల 17న అపహరించినట్లు కేసు నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో పొందుపరచిన నెంబర్ ఆధారంగా రాప్తాడు పోలీసులు శుక్రవారం పోలీసుస్టేషన్‌కు వచ్చారు. దీంతో కారును తహసీల్దార్ సమక్షంలో రాప్తాడు పోలీసులకు అప్పగించారు. ఈ కారును జూలై 17న రాప్తాడులో నల్లమాడ తహసీల్దార్ అబ్దుల్‌ వాహీద్ పార్కింగ్ చేయగా అపహరించారనీ, 18న రాప్తాడు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తాడిపత్రి



1992లో ఆవిష్కరించిన శిలాఫలకం

రెండు మండలాల ప్రజల ఆశలు.. అడియాసలవుతున్నాయి. సాగు, తాగు నీటి కలలు.. కల్లలవుతున్నాయి. ఏళ్లుగా ఎదురుచూసిన ఫలం.. అందకుండానే పోతోంది. తాడిపత్రి, పెద్దపప్పూరు మండలాల సాగు, తాగునీటి వరప్రదాయిని పెండేకల్లు ప్రాజెక్టు ప్రారంభం కాకుండానే.. శిథిలావస్థకు చేరుకుంటోంది. సైడ్‌వాల్స్ నెర్రెలిచ్చాయి. రాతిచప్పట దెబ్బతింది. అందులోని రాళ్లు పైకి లేచాయి. ప్రాజెక్టు నెర్రెలిచ్చింది. దీంతో ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుందా? ప్రారంభమయితే మాత్రం.. నీటికి నిలబడుతుందా? తమకు నీరిస్తుందా? అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

నీరొస్తే.. నిలబడుతుందా.. కొట్టుకుపోతుందా?



సిమెంటు పెచ్చులూడిన సేఫ్టీవాల్

- ప్రారంభం కాకమునుపే శిథిలావస్థకు చేరుకుంటున్న పెండేకల్లు రిజర్వాయర్..
- నెర్రెలు చీలిన సైడ్‌వాల్స్, బ్రిడ్జి..
- పిల్లకాలువల్లో దెబ్బతిన్న సిమెంటు నిర్మాణాలు..
- భూసేకరణ సమస్యతో ప్రారంభానికి నోచుకోని వైనం..
- రూ.వందకోట్ల ప్రాజెక్టుపై నీలినీడలు..
- పలుచోట్ల పెద్దపెద్ద బండరాళ్లతో నింపిన రాతిచప్పట..




నెర్రెలిచ్చిన మిషన్ రూం

పెండేకల్లు దాదాపు 18,500 ఎకరాల ఆయకట్టుకు ప్రాణవాయువు. ప్రాజెక్టు పేరుతో రూ.80-90కోట్ల వరకు ఖర్చు చేశారు. భూసేకరణ సాకుతో ఏళ్ల తరబడి ప్రాజెక్టును ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభం కాకమునుపే శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి దాపురించింది. మరికొన్నేళ్ల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం లేకపోలేదు. దాదాపు 14 చెరువుల నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న సంకల్పంతో 1992లో రూ.కోటి అంచనా వ్యయంతో పెండేకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పట్లో ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. నాటి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ దివాకర్‌రెడ్డి చొరవతో పనులు వేగవంతమయ్యాయి. రూ.70లక్షల పనులు పూర్తయ్యాయి. 1994 ఎన్నికల్లో అధికార మార్పిడి తర్వాత 2005 వరకు ప్రాజెక్టు గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో ఆనకట్ట కోసం ఖర్చు పెట్టిన నిధులు నిరుపయోగమయ్యాయి. ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడంతో నెర్రెలు చీలి, ముళ్ల కంపలతో కట్ట నాసిరకంగా మారింది. జలయజ్ఞం పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2005లో రూ.104కోట్లతో ఈ ప్రాజెక్టును ప్రారంభించి, 2007లో పూర్తి చేయాలని ఆదేశించారు. తదనంతరం పలు కారణాలతో ప్రాజెక్టు పనులు వేగవంతమైనా భూసేకరణలో తీవ్ర జాప్యమైంది. ప్రారంభంలో పాతకట్టకు తాత్కాలిక మరమ్మతులు చేసి, ఉపయోగించుకోవాలని ఇంజనీర్లు అంచనా వేశారు. తర్వాత ఆలోచన మార్చుకున్నారు. ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా ఆనకట్ట పటిష్టంగా లేకపోవడంతో కొత్తగా నిర్మించాలని నిర్ణయించారు. దీంతో గడువులోగా ప్రాజెక్టు పనులు పూర్తికాలేదు. మరోవైపు భూమాయ వల్ల ముంపు పొలాల రేట్లు గణనీయంగా పెరిగాయి. అప్పట్లో మార్కెట్ ధరకు, ప్రస్తుతం పెరిగిన దానికి వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో అనేకమంది రైతులు తమ భూములను ప్రాజెక్టుకు అప్పగించేందుకు నిరాకరిస్తున్నారు. ఇదే రిజర్వాయర్ పూర్తికి అడ్డంకిగా మారింది.



పెండేకల్లు రిజర్వాయర్


రాతిచప్పటకు ఉపయోగించిన రాళ్లు వివిధ సైజుల్లో కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల పెద్దపెద్ద బండరాళ్లను ఉపయోగించారు. మరికొన్నిచోట్ల చిన్నాచితకా రాళ్లను వాడటం గమనార్హం. ఒకే సైజు రాళ్లను ఉపయోగించడంలో నిర్లక్ష్యం చూపారన్న ఆరోపణలున్నాయి. ప్రాజెక్టు పైభాగంలో పలుచోట్ల రాతిచప్పట దెబ్బతింది. రాతిచప్పట, సైడ్‌వాల్ మధ్య గ్యాప్ కనిపిస్తోంది. రాతిచప్పట రాళ్లు కిందికి దొర్లడం కనిపిస్తోంది. ప్రాజెక్టు విస్తీర్ణం దాదాపు 4.7 కి.మీ.లు కాగా.. అత్యధిక భాగం రాతిచప్పటకు పైభాగంలో రక్షణ భాగం కింద సైడ్‌వాల్స్ నిర్మించారు. పలుచోట్ల సైడ్‌వాల్స్‌ను నాసిరకంగా కట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని కారణంగా నెర్రెలు ఏర్పడ్డాయని పలువురు విశ్లేషిస్తున్నారు. మరికొన్నిచోట్ల సైడ్‌వాల్‌కు సిమెంటు పూత పూశారన్న రీతిలో కనిపిస్తోంది.



నెర్రెలు చీలిన బ్రిడ్జి సైడ్ వాల్ →

ప్రారంభం కాకనే శిథిలావస్థకు..

దాదాపు రూ.90కోట్లు ఖర్చు పెట్టిన పెండేకల్లు ప్రాజెక్టుకు పలుచోట్ల నాసిరకం పనులు మచ్చ తీసుకొస్తున్నాయి. వీటి కారణంగా ప్రాజెక్టు ప్రారంభం కాకమునుపే శిథిలావస్థకు చేరుకుంటోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాజెక్టు స్పిల్‌వేకు ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లు దెబ్బతిన్నాయి. ఆకతాయిల ఆగడాల మూలంగా పగిలిపోయాయి. స్పిల్‌వే సమీపంలోని మిషన్ రూంకు పెద్దఎత్తున నెర్రెలు ఏర్పడటంతోపాటు ముళ్లకంపలు పెరిగాయి. స్పిల్‌వే పైభాగంలో ఏర్పాటు చేసిన బ్రిడ్జి కూడా నాసిరకం పనులకు అద్దం పడుతోంది. పలుచోట్ల నాణ్యత లోపించింది. నెర్రెలు చీలి, దిష్టిబొమ్మలా కనిపిస్తోంది. బ్రిడ్జి సైడ్‌వాల్ సైతం దెబ్బతింది. పలుచోట్ల సిమెంటు పూత వేశారు. దాని కారణంగా పెచ్చులూడిపోయాయి. బ్రిడ్జి కింది భాగం కూడా దెబ్బతింది. పలుచోట్ల నెర్రెలు చీలాయి. ప్రాజెక్టులో ప్రధాన భాగమైన రాతిచప్పట నిబంధనల మేరకు ఏర్పాటు చేయలేదన్న విమర్శలున్నాయి.





రాతిచప్పటకు పెద్దసైజు బండరాళ్లను ఉపయోగించిన దృశ్యం.. పిల్ల కాలువ వద్ద దెబ్బతిన్న సిమెంటు నిర్మాణం





వర్షాల కారణంగా కోసుకుపోయిన ఆనకట్ట.. దెబ్బతిన్న రాతిచప్పట

0.65 టీఎంసీల సామర్థ్యం..

పెండేకల్లు ప్రాజెక్టును 0.65 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. యాడికి, పెద్దవడుగూరు, గుత్తి, పెద్దపప్పూరు ప్రాంతాల్లోని వంకల నుంచి వచ్చే వర్షపు నీటితో రిజర్వాయర్‌ను నింపాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకనుగుణంగా ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. పీఏబీఆర్ ఫేజ్-2 కింద కూడా నీటిని నింపాలని భావించారు. ప్రాజెక్టు విస్తీర్ణం దాదాపు 4.7కి.మీ.లు ఉండగా.. 30 కి.మీ., ప్రధాన కాలువ, 9 కి.మీ., సప్లయ్ చానల్, 73 కి.మీ., మేర పిల్ల కాలువలు నిర్మించాలని అంచనా వేశారు. పలుచోట్ల భూసేకరణ వల్ల కాలువ పనులు నిలిచిపోయాయి.

పెండేకల్లు ప్రాజెక్టు లోపలి భాగం



అనంతపురం టౌన్

ప్రపంచమే ఓ ఫొటో



కవులు వర్ణించలేని కవిత ఫొటో. సంగీతకారుడు విని పించలేని స్వరం ఫొటో. ఎన్నో భావాల సమ్మిళితం ఫొటో. కోట్లకొద్దీ అక్షరాలు చెప్పలేని అద్భుతం. సజీవ ఘటనకు చెరగని సాక్ష్యంగా.. జ్ఞాపకాలను గుర్తుచేసే ప్రతిరూపంగా నిలుస్తుంది. అలాంటి ఫొటోగ్రఫీకి ఆదరణ పెరుగుతోంది. ఔత్సాహికులకు ఇదో ఆదాయ వనరుగా కూడా నిలుస్తోంది. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫొటో మారిన తీరుపై 'ఆంధ్రజ్యోతి' కథనం.

బ్లాక్ అండ్ వైట్ నుంచి డిజిటల్ వరకు ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి కెమెరాలు. ఒక ఫొటో అద్భుతంగా వచ్చిందంటే ఆ ఫొటోగ్రాఫర్ ప్రతిభతోపాటు కెమెరా పనితనం కూడా వుంటుందనే మాట ఎవరూ కాదనలేని వాస్తవం. పాత కాలం కెమెరాల నుంచి ఇప్పటి డిజిటల్



కెమెరాల్లో ఎన్నో మార్పులు...

కెమెరాల వరకు ఎన్నో ఎన్నెన్నో మార్పులు వచ్చాయి. 19వ శతాబ్దం చివర్లో కెమెరా కనుగొనడంతో అప్పటి వరకూ వున్న సంప్రదాయ శిల్పకలలు, చిత్రకలలను ఫొటోగ్రఫీ కాస్త వెనక్కు నెట్టిందనే అభిప్రాయం వ్యక్తమైంది. 1986లో శాస్త్రవేత్త నెసాఫర్ నిప్పే ఓ ఛాయాచిత్రాన్ని తీశారు. ప్రపంచంలో అదే మొట్టమొదటి ఫొటోగా పేరు తెచ్చుకుంది. మొదట్లో ఫొటోగ్రఫీ మొత్తం బ్లాక్ అండ్ వైట్‌లోనే వుండేది. ఇందులోనే ఇక్కువశాతం ఫొటోలు అద్భుతంగా వస్తుండటంతో ఇప్పటికీ కొన్నిరకాల ఫొటోలను డెవలప్ చేయాలంటే బ్లాక్ అండ్ వైట్‌నే ఉపయోగిస్తున్నారు. ఆ తర్వాతి కాలంలో రంగుల కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. అంతకు ముందే జేమ్స్‌క్లర్క్ మాక్స్‌వెల్ మూడురంగుల వేర్పాటు సిద్ధాంతంతో కలర్ ఫొటో తీశారు. చరిత్రలో అదే మొదటి రంగుల ఫొటోగా నిలిచిపోయింది. 1907లో లూమియర్ బ్రదర్స్ కనుగొన్న ఆటోక్రోం అనే కలర్ ఫొటోగ్రఫీ వాణిజ్యపరంగా విజయవంతమైంది. ఆ తర్వాత కొడాక్ సంస్థ 1935లో మొట్టమొదటి కలర్ ఫిలింను కొడాక్ హోం పేరుతో తీసుకొచ్చింది. దీంతో కలర్ కెమెరాల వినియోగం మెల్లమెల్లగా పెరగడం ప్రారంభమైంది. 1963లో పూర్తిస్థాయి కలర్ ప్రింట్‌ను రెండు నిముషాల వ్యవధిలోనే ఇచ్చే ప్రక్రియను పోలరాయిడ్ కనుగొంది. అప్పట్లో ఈ పోలరాయిడ్ కెమెరాలు బాగా పాపులర్ అయ్యాయి. 90వ దశకంలో డిజిటల్ కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. 1991లో కొడాక్ సంస్థ విడుదల చేసిన డీఎస్ 100 మొదటిసారిగా అందుబాటులోకి వచ్చిన సింగిల్ లెన్స్ కెమెరా. ఫిల్మ్ అవసరం లేకుండా వచ్చిన ఈ టెక్నాలజీ ఫొటోగ్రఫీ ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. ఇక అప్పట్నుంచి ఒకదాన్ని మించి ఒకటి పలు కంపెనీలు కెమెరాలను తయారు చేశాయి. వినియోగదారులకు అత్యంత అధునాతనమైన సౌకర్యాలు కల్పించాయి.

సెల్‌ఫోన్ కెమెరాలతో విప్లవాత్మక మార్పులు...

బ్లాక్ అండ్ వైట్ కాలం నుంచి కలర్, ఆ తర్వాత డిజిటల్ కెమెరాలు ఇలా ఫొటోగ్రఫీలో ఎన్నో మార్పులు వచ్చాయి. కొన్నేళ్లుగా సెల్‌ఫోన్‌లలోనూ కెమెరాలు అందుబాటులోకి రావడంతో ఈ మార్పులు మరింతగా పెరుగుతున్నాయి. సెల్‌ఫోన్‌తో తీసిన ఫొటోలను మిత్రులతో షేర్ చేసుకోవడం, యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో పెట్టడం ద్వారా పదిమందికీ చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే డిజిటల్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి.





స్టాంపు సైజు.. వేలెడంతే ఉంటుంది..
చిన్న నాటిది..
చూడగానే.. ఇలా ఉంటినా.. అనిపిస్తుంది..
పెదాలపైకి చిరునవ్వు తెస్తుంది..
మనసును పులకరింపజేస్తుంది..
ప్రతి ఒక్కరినీ పరవశింపజేస్తుంది..
ద టీజ్ ఫొటో..

పాస్‌పోర్ట్ సైజు..
అరచేతిలో ఐదో వంతు ఉంటుంది..
దూరమైన ఆత్మీయుడిది.. ఆప్తుడిది..
చూడగానే.. కదిలిస్తుంది..
గుండెను కరిగించి.. కన్నీళ్లు తెప్పిస్తుంది..
ద టీజ్ ఫొటో..


లార్జ్ సైజు.. పెద్దగా ఉంటుంది..
మండే సూర్యుడిని సైతం బంధిస్తుంది..
చీకట్లో ఉండే చంద్రుడినీ చిత్రిస్తుంది..
ఈ గెలాక్సీనే గది గోడలపై నింపుతుంది..
ద టీజ్ ఫొటో..


చెట్టు ఓ ఫొటో..
పుట్ట ఓ ఫొటో..
గుట్ట ఓ ఫొటో..
మెరిసే మెరుపు ఓ ఫొటో..
గర్జించే మేఘం ఓ ఫొటో..
కాసే ఎండ ఓ ఫొటో..
కురిసే వాన ఓ ఫొటో..
దట్టమైన పొగమంచు ఓ ఫొటో..
జాలువారే మంచు ఓ ఫొటో..
మన చుట్టూ ఉన్న ప్రతిదీ ఓ ఫొటో..
అస్సలు ఫొటో కానిదేముంది?
ఈ ప్రపంచమే జస్ట్.. ఎ ఫొటో..

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం









కరువు నేలలో కెమెరాకు చిక్కిన అపురూప దృశ్యాలు

ఫొటోలు : శ్రీకృష్ణ





అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, ------------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, --------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ----------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ----------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, --------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చ్యురియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఏసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఏసిఎంఏ/ ఏసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

జనరల్ స్టడీస్ - బయాలజీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. **తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?**
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. **ఈల్ అనేది ఒక ....**
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. **కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?**
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. **కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?**
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. **వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?**
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. **కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?**
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. **పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?**
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. **ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?**
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. **'బ్లూ బేబీ సింڈ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?**
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. **'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?**
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. **కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?**
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. **'కానిబాల్స్' అంటే?**
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. **కింది వాటిలో జలచర క్షీరదం?**
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. **వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?**
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. **కింది వాటిలో అవశేష అవయవం?**
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. **'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. **చేప ప్రధాన విసర్జక పదార్థం?**
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. **కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?**
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. **కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?**
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. **చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?**
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. **ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?**
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. **కింది వాటిలో చేపల లక్షణం కానిది?**
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. **మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?**
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. **'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?**
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. **ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?**
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. **అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?**
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. **కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?**
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. **చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?**
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. **కింది వాటిలో ఎగిరే చేప ఏది?**
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. **పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?**
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. **మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?**
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. **సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?**
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. **టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?**
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. **'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. **చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?**
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. **పాలలో ఉండే ప్రోటీన్ ఏది?**
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. **కింది వాటిని జతపరచండి.**
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. **మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?**
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. **'పెప్సిన్' అనేది ఒక ......**
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. **కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. **ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. **పాలలో లభించని పోషక పదార్థం?**
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. **హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?**
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. **వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....**
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. **ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?**
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. **మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?**
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. **బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?**
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. **కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?**
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. **పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?**
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

బడిలో పొగ లేని బువ్వ

అనంతపురం అర్బన్ : సర్కారు బడుల్లో ఇక పొగలేని బువ్వ తినొచ్చు. దశాబ్దకాలంగా కట్టెల పొయ్యితో వంటలు చేయడానికి ఏజెన్సీలు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. వర్షాకాలంలో అయితే వారి తిప్పలు ఆ దేవుడికే ఎరుక. ఇదే పరిస్థితులోనూ విద్యార్థులు సైతం పొగ మధ్యనే చదువులు సాగిస్తూ వస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కట్టెల పొయ్యిలో పిల్లలు పడి గాయాలపాలైన ఘటనలూ లేకపోలేదు. ఈ నేపథ్యంలో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి మధ్యాహ్న భోజనానికి గ్యాస్ వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే రీతిలోనే జిల్లా విద్యాశాఖ స్పందించి గ్యాస్ కొనుగోలు చేయాలని ఎంఈఓ, హెచ్‌ఎంలకు ఆదేశాలు జారీ చేసింది. అది కూడా సోమవారం నుంచి ప్రతి పాఠశాలలోనూ గ్యాస్‌పైనే భోజనం తయారు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పంపారు.

పిల్లల సంఖ్య పెంపు, పౌష్టికాహారం అందజేయడమే లక్ష్యంగా..

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచడమే కాకుండా, పేద పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఇందుకోసం పదేళ్ల నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. అయినా అనేక సమస్యలతో భోజన పథకం సతమతమవుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్న భోజన కష్టాలను పరిష్కరించే పనిలో పడింది. ఇప్పటికే ప్రతి పాఠశాలలోనూ ఆరు బయట వంటలు చేయకుండా వంట గదులను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా కట్టెల పొయ్యిలకు కటీఫ్ ఇచ్చింది. పాఠశాలల్లో పొగ లేని బువ్వను పిల్లలకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. వెంటనే గ్యాస్ కనెక్షన్లు కొనుగోలు చేయాలని, గ్యాస్‌పైనే మధ్యాహ్న భోజనం తయారు చేసి పిల్లలకు వడ్డించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ జిల్లా విద్యాశాఖకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లా విద్యాశాఖ పాఠశాలల్లో గ్యాస్ కనెక్షన్లు ఇప్పించే పనిలో పడింది. పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న నిధుల్లో వెంటనే గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఎంఈఓలు, హెచ్‌ఎంలకు డీఈఓ లక్ష్మినారాయణ, ఏడీ చంద్రలీల ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించి గ్యాస్ కనెక్షన్లు పొందాలని సూచించారు. పాఠశాల యూడైస్ కోడ్, ఎస్‌ఎంసీ బ్యాంకు ఖాతా పుస్తకంతో ఏజెన్సీ వద్దకు వెళ్లి గ్యాస్‌కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే గ్యాస్ కనెక్షన్ ఇస్తారని ఆదేశించారు. ఇందు కోసం డిపాజిట్ కింద రూ. 1600, గ్యాస్ సిలిండర్ విలువ రూ.587, గ్యాస్ పుస్తకానికి రూ.50 చొప్పున మొత్తం రూ.2237 ఏదైనా పాఠశాల గ్రాంట్‌లో డబ్బులు చెల్లించాలని డీఈఓ, ఏడీలు సూచించారు. అయితే స్టౌను మాత్రం ఏజెన్సీలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ గ్యాస్ కనెక్షన్‌కు ఎలాంటి ఆధార్ నంబర్ అవసరం లేకుండా చర్యలు తీసుకున్నారు. అయితే గ్యాస్ బుకింగ్ మాత్రం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చిరునామాపై చేయాల్సి ఉంటుంది. దీనికి గ్యాస్ ఏజెన్సీలు సహకరించకపోతే జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తే చర్యలు తీసుకుంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జిల్లాలో 3798 పాఠశాలల్లో గ్యాస్‌తో వంటలు

అధికారిక లెక్కల ప్రకారమే జిల్లావ్యాప్తంగా 3798 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతోంది. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 2708 ఉండగా, ప్రాథమికోన్నత పాఠశాలు 551, ఉన్నత పాఠశాలలు 539 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులు 328904 మంది ఉన్నారు. ఈ పాఠశాలలకు వంట చేయడానికి ప్రతి పాఠశాలకు ఒక ఏజెన్సీ ఉంది. ఆ ఏజెన్సీల వారందరూ ఇక నుంచి గ్యాస్ సిలిండర్లపైనే మధ్యాహ్న భోజనం తయారు చేసి పిల్లలకు వడ్డించాల్సి ఉంటుంది.

సోమవారం నుంచే గ్యాస్‌పై వంటలు చేయాలి
- చంద్రలీల, ఏడీ, మధ్యాహ్న భోజనం

మధ్యాహ్న భోజనం ఇక నుంచి గ్యాస్ పైనే తయారు చేయాలి. కట్టెల పొయ్యిలు వినియోగిస్తే చర్యలు తప్పవు. ఇప్పటికే పాఠశాలల గ్రాంట్ నుంచి గ్యాస్ కనెక్షన్ కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. జిల్లా పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు గ్యాస్ ఏజెన్సీలకు కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఎవరైనా ఎక్కడైనా ఇబ్బంది పడితే తగిన చర్యలు తీసుకోవడానికి డివిజన్ల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాం. అనంతపురం డివిజన్ వారు 8008300547, ధర్మవరం డివిజన్ వారు 9848395097, పెనుకొండ డివిజన్ వారు 9866763114 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయంలో ఎంఈఓలు, హెచ్‌ఎంలు నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.

ఏపీఆర్ఎస్‌కు జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కార్



ఏపీఆర్ఎస్ పాఠశాల

పరిగి : మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ఎస్ పాఠశాలకు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ లభించింది. కేంద్ర హెచ్ఆర్డీ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం వచ్చింది. ఈ మేరకు ఎస్ఎస్ఏ ద్వారా పాఠశాలకు శుక్రవారం ఉత్తర్వులు అందాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గతంలో పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపికైంది. సెప్టంబర్ 1న ఢిల్లీలో అవార్డును అందుకోనున్నట్లు ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ అవార్డు కింద రూ.50వేల నగదును పాఠశాలకు పారితోషికంగా అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు 450 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం, పాఠశాల పరిశుభ్రత, మరుగుదొడ్ల వంటి కార్యక్రమాలను స్వచ్ఛభారత్ ద్వారా చేపట్టినందుకు ఈ పురస్కారం దక్కింది. జాతీయ స్థాయి పురస్కారం దక్కడంతో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు హర్షంవ్యక్తం చేశారు.

ఓబీసీల సంక్షేమానికి బీజేపీ కృషి
రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య



బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా పదాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య

అనంతపురం కలెక్టరేట్ : ఓబీసీల సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడ్డారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ అధికారం చేపట్టిన తర్వాత ఆ వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. బీసీలు తాము ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు బీసీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తే చట్టబద్ధంగా వివిధ సంస్థలను జవాబుదారీగా చేసి వారికి న్యాయం జరిగేలా కమిషన్ వ్యవహరిస్తుందన్నారు. ఈనెల 30వ తేదీన విజయవాడలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ కులాల ముఖ్యనేతలతో సమావేశాన్ని నిర్వహించనున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీజేపీ బీసీ నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు అమర దేవేంద్రనాథ్ రాజు, నగర అధ్యక్షుడు లక్ష్మినారాయణ, నాయకులు హరి, వెంకటేశ్వరరావు, శివప్రసాద్ పాల్గొన్నారు.

అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య
భగ్గుమన్న విభేదాలు



సమస్యలపై సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అధికార పార్టీ కౌన్సిలర్లు ఉడుముల రాము, పామిశెట్టి శివశంకర్

ధర్మవరం: స్థానిక మున్సిపాలిటీలో అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఏకంగా కౌన్సిల్ సమావేశంలోనే బాహాబాహీకి దిగారు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ బజారున పడ్డారు. కొందరు కౌన్సిలర్లు చైర్మన్ తీరును ప్రశ్నించగా, అదేరీతిలో చైర్మన్ వర్గంలోని కౌన్సిలర్లు వాటిని తిప్పికొట్టారు. ఈ తంతు కొనసాగుతుండగా ప్రతిపక్షం ప్రేక్షకపాత్ర వహించింది. సమావేశంలో తామెందుకు ఉండాలంటూ మధ్యలోనే నిష్క్రమించారు. శుక్రవారం ధర్మవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ బీరే గోపాలకృష్ణ అధ్యక్షతన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. ప్రారంభంలోనే అధికార పార్టీకి చెందిన సీనియర్ కౌన్సిలర్లు ఉడుముల రాము, పామిశెట్టి శివశంకర్ మాట్లాడారు. విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఏకంగా రూ. 4,55,07,652 అపరాధ రుసుం వచ్చిందని, ఈ మొత్తాన్ని ఎవరు భరిస్తారంటూ ప్రశ్నించారు. సాధారణ నిధులను స్వలాభం కోసం ఇతర పనులకు మళ్లించారని, విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని నిలదీశారు. దాదాపు రూ.5 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, దీనికి ఏం సమాధానం చెబుతారంటూ చైర్మన్‌ను ప్రశ్నించారు. చైర్మన్ మాట్లాడుతూ ఇందుకు కమిషనర్‌దే బాధ్యతంటూ తప్పించుకోవడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో చైర్మన్, అధికారపార్టీ కౌన్సిలర్లు ఒకరికి ఒకరు ఎదురుదాడికి దిగారు. ఎజెండాను ఎమ్మెల్యే సలహా మేరకే తయారు చేస్తున్నామని, ఎక్కువ మాట్లాడితే మిమ్మల్ని బయటకు నెట్టాల్సి వస్తుందని చైర్మన్ హెచ్చరించారు. ఎవడబ్బ సొమ్మని రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారంటూ కౌన్సిలర్లు మరోసారి లేవనెత్తుతూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో సీపీఐ కౌన్సిలర్ జింకా చలపతి కల్పించుకుని...ప్రతి విషయానికి ఎమ్మెల్యే పేరు వాడుకుంటున్నారు, అంతా ఎమ్మెల్యేదే అయినప్పుడు నీవెందుకు చైర్మన్‌గా ఉండాలంటూ ధ్వజమెత్తారు. చైర్మన్ దిష్టిబొమ్మలా ఉండేబదులు రాజీనామా చేయాలన్నారు. ఇందుకు చైర్మన్ సమాధానమిస్తూ మీ ప్రలోభాలకు లొంగే ప్రసక్తి ఉండదని, మున్సిపాలిటీ అభివృద్ధే తమ ఆకాంక్ష అన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతిపై చర్చ జరిగింది. ఇదిలాఉండగా అధికార పార్టీలో విభేదాలు రావడం పట్టణాభివృద్ధికి ఆటంకంగా మారుతుందన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు.

బీఏఎస్ లాటరీకి దరఖాస్తుదారులందరూ హాజరుకావాలి

అనంతపురం సెంట్రల్: గిరిజన విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ప్రభుత్వం ద్వారా విద్యను అందించడానికి ప్రవేశపెట్టిన బీఏఎస్ (బెస్ట్ అవేలబుల్ స్కూల్) పథకానికి సంబంధించి శనివారం జిల్లా కేంద్రంలోని వేమన టెలిఫోన్ భవనం పక్కన ఉన్న ఎస్సీ వసతి గృహంలో లాటరీ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమాధికారి కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.


కూలీల శాతం పెంచాలి

రాయదుర్గంరూరల్ : జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల శాతాన్ని పెంచేందుకు క్షేత్ర సహాయకులు కృషి చేయాలని ఏపీవో అప్పస్వామినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో క్షేత్రసహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూలీల ఆధార్ సీడింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీ ఖాతాల క్రమబద్ధీకరణను, పని ప్రదేశంలో సమాచార బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేసినచోట మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** నేనే రాజు నేనే మంత్రి
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : లై
కణేకల్లు - **శ్రీ చిక్కణ్ణేశ్వర :** జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : **తాజ్ :** లై

రైల్వే సమాచారం

రాయదుర్గం రైల్వే స్టేషన్ నుంచి వెళ్లే రైళ్ల వివరాలు. హోస్పేట నుంచి బెంగళూరు వైపు రైలు నెంబర్ 56910 సాయంత్రం. 06.32 గంటలకు, బెంగళూరు నుంచి హస్పేట్‌కు రైలు నెంబర్ 56909 ఉదయం. 08.00 గంటలకు, చిక్కజాజూర్ నుంచి గుంతకల్లు వైపు రైలు నెంబర్ 57451 సాయంత్రం. 06.40 గంటలకు, గుంతకల్లు నుంచి చిక్‌జాజూర్‌కు రైలు నెంబర్ 57452 ఉదయం. 10.25 గంటలకు వెళతాయి. అలాగే రైలు నెంబర్ 57477 రాయదుర్గం నుంచి కళ్యాణదుర్గంకు ఉదయం 11. 55 గంటలకు బయలుదేరుతుంది. రైలునెం. 57478 రాయదుర్గం నుంచి తిరుపతికు మధ్యాహ్నం 2. 45 గంటలకు బయలుదేరుతుంది.

గ్రామాల్లోనే రైతుల సమస్యల పరిష్కారం

బొమ్మనహాళ్ : ప్రతి గ్రామంలోను రైతుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు రెవెన్యూ రైతు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆర్ఐ ఎంఎం వీరేష్ తెలిపారు. శుక్రవారం సింగేపల్లిలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. రైతులు మూడు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలమ్మ, ఉప సర్పంచ్ గోపాల్, రైతులు, గ్రామస్థులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కణేకల్లులో : రైతు సేవలో రెవెన్యూ శాఖలో భాగంగా శుక్రవారం మండలంలోని మాల్యం గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ఐదు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ పోతన్న, వీఆర్వో రాధమ్మ పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : రైతులు చిన్న చిన్న సమస్యలుంటే గ్రామసభల్లోనే పరిష్కరించుకోవాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. శుక్రవారం మండలంలోని చదం గ్రామంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు భూసమస్యలతో కాలాన్ని వృథా చేయకుండా ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమానికి ఎనిమిది దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు


ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

రాయదుర్గంరూరల్ : శ్రావణ మాస నాలుగో శుక్రవారం సందర్భంగా బొమ్మక్కపల్లి సమీపంలో వెలసిన రాజరాజేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ఆకుపూజలు చేశారు. అనంతరం మహామంగళ హారతి, తీర్థ ప్రసాదాలు గా వించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

21 నుంచి ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

కణేకల్లు : విద్యాబోధనలో ఉపాధ్యాయులు సాధించాల్సిన అభ్యసన సామర్థ్యాలు తదితర అంశాలపై 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో బసవరాజుగౌడ్ తెలిపారు. 21, 22 తేదీల్లో ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు, 23న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులలోను, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు తెలుగు, సోషియల్, సైన్స్, గణితం సబ్జెక్టులపైన టెలీకాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ఉపాధ్యాయులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా చూడండి


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్‌పర్సన్ జ్యోతి

రాయదుర్గంటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యంగా ఉండేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం జ్యోతి అధికారులను కోరారు. పైతోటలోని భక్తకన్నప్ప ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ప్రధానంగా పాఠశాలలో 70 మంది విద్యార్థులుండగా ఇద్దరు మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే ఉన్నారు. శివారు పాఠశాలలో పనిచేయడానికి తీవ్ర ఇబ్బందిగా మారిందని మహిళా ఉపాధ్యాయురాలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ హామీనిచ్చారు. ముందుగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని, కోడిగుడ్లను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా, కౌన్సిలర్ రఘు, కోఆప్షన్ సభ్యులు ఎన్ సిద్దప్ప, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ, డీఈ సురేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం


వరలక్ష్మీవ్రతం ఆచరిస్తున్న మహిళలు

రాయదుర్గంటౌన్ : స్వకుళసాళి సమాజసత్రం ఆధ్వర్యంలో శుక్రవారం వరమహాలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజరాజేశ్వరి మహిళా మండలి అధ్యక్షురాలు శశికళ, ఉపాధ్యక్షురాలు కాంబ్లి అరుణబాయి, ప్రధాన కార్యదర్శి సునంద, సంయుక్త కార్యదర్శి సరస్వతి ఆధ్వర్యంలో పట్టణంలోని హటకేశ్వరస్వామి దేవాలయంలో వరలక్ష్మీ పూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు వెంకటేష్ శాస్త్రి వరమహాలక్ష్మీ వ్రత కథను, పూజ ప్రాముఖ్యతను వివరించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పూజా కార్యక్రమంలో స్వకుళసాళి సమాజ అధ్యక్షుడు సుందర్‌రావు, కార్యదర్శి వెంకటేశులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

గడువులోగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

ఎంపీడీఓ రెహానాబేగం

కణేకల్లు : జిల్లా ఉన్నతాధికారులు నిర్దేశించిన గడువులోపు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో రెహానాబేగమ్ కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శివకృష్ణారెడ్డి, ఆర్డీటీ ఏటీఎల్ కిష్టయ్యతో ఆమె సమీక్ష నిర్వహించారు. 19వ తేదీలోపు పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేయాలని ఆదేశించారని, రేపటితో గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరుగుదొడ్ల నిర్మాణాలు ఏస్థాయిలో ఉన్నాయనే విషయంపై అధికారులు చర్చించారు. మండల వ్యాప్తంగా దాదాపు 1422 వ్యక్తిగత మరుగుదొడ్లు పెండింగ్‌లో ఉండగా అందులో వారం క్రితం నుంచి 250 పూర్తి చేయగా మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. బ్రహ్మసముద్రంలో 230, బెణకల్లులో 77, యర్రగుంటలో 650 వరకు మరుగుదొడ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. బ్రహ్మసముద్రం, బెణకల్లు గ్రామాల్లో ఆర్డీటీ సంస్థ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించినప్పటికీ నిధులు రావడంలో ఆలస్యం జరిగినందువల్ల పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయలేమని ఏటీఎల్ ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు.

బొమ్మనహాళ్‌లో : ప్రభుత్వం మంజూరు చేసిన ఐఎస్‌ఎల్‌లను వందశాతం పూర్తి చేసేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగన్న తెలిపారు. శుక్రవారం బొమ్మనహాళ్, ఉంతకల్లు తదితర గ్రామాల్లో అధికారులు ఇంటింటి సర్వే చేశారు. జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు గ్రామాల్లో వందశాతం ఐఎస్‌ఎల్‌ల నిర్మాణం పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈసీ మునెప్ప, పంచాయతీ కార్యదర్శులు శివయ్య, శ్రీరాములు, టెక్నికల్ అసిస్టెంట్లు సోమన గౌడ్, సుభాన్, వీరాంజనేయులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు

23న స్మార్ట్ ప్రతినిధుల రాక

బొమ్మనహాళ్ : స్మార్ట్‌విలేజ్, స్మార్ట్ గ్రామంగా ఎంపికైన ఉద్దేహాళ్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ విలేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు రానున్నట్లు సర్పంచ్ మారుతీప్రసాద్ తెలిపారు. డ్రైనేజీల వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు, చెట్ల పెంపకం, తదితర అంశాలను పరిశీలించి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తగిన ప్రతిపాదనలు చేసేందుకు అధికారుల బృందం పర్యటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజలు తగిన సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.

గ్రామాలకు చేరుతున్న వలస కూలీలు

గుమ్మఘట్ట : తీవ్ర వర్షాభావం కారణంగా రెండేళ్లుగా గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కొరవడి కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లి, మైసూరు, తదితర ప్రాంతాలకు ఉపాధి కోసం వందలాది కుటుంబాలు వెళ్లి జీవనం సాగిస్తుండేవారు. 22వ తేదీన మారెమ్మ పండుగ ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో వలస వెళ్లిన కూలీలందరు గ్రామాలకు తిరిగి చేరుకుంటున్నారు. నెల రోజుల పాటు మారెమ్మ ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకుని తిరిగి ఉపాధి కోసం వలసలు వెళతామని ప్రజలుపేర్కొంటున్నారు. బోరుబావుల్లో నీరు అడుగంటి పోవడం, బీటీపీ రిజర్వాయర్ వట్టి పోవడంతో ఇటు మత్స్యకారులు, రైతులు దిక్కుతోచని స్థితిలో వలసలు వెళ్లక తప్పనిపరిస్థితి అయ్యిందని అంటున్నారు. సొంత గ్రామాల్లో ప్రతి ఏటా ఆనవాయితీగా జరుపుకునే మారెమ్మ పండుగ ఉత్సవాలను నిర్వహించుకునేందుకు గ్రామాలకు చేరుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా యల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ


ప్రతిష్ఠించిన యల్లమ్మ దేవత

బొమ్మనహాళ్ : మండలంలోని గౌనూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో యల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం నుంచి గణపతి హోమం, వాస్తు హోమం, ప్రతిష్ట హోమం, యల్లమ్మ దేవతకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున యువతులు, మహిళలు స్థానిక వేదావతి నది నుంచి 101 కలశాలతో పవిత్ర గంగాజలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. అమ్మవారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నూతన వస్త్రాలంకరణ, ప్రత్యేకాలంకరణ, పసుపు కుంకుమల అర్చన, అనంతరం ప్రాణప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, ఆకుపూజలు నిర్వహించారు. రంగాపురం, కృష్ణాపురం, శ్రీధరఘట్ట, బండూరు, ఉప్పరహాళ్ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగరాజు, గోవిందరెడ్డి, ఎంపీటీసీ రామారావు, మోహన్, ధనుంజయ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

డీ హీరేహాళ్ : ఉత్తమ అవార్డు పొందిన ఎస్ఐ శేఖర్‌కు శుక్రవారం మండల హమాలీల సంఘం తరపున సన్మానం చేశారు. ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. హమాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్ఐ ఎర్రచందనం పట్టివేత కేసు, సైకో అరెస్టు అక్రమ లారీల పట్టివేతతో పాటు ఎన్నో కీలకకేసులను ఛేదించిన నేపథ్యంలో ఆయనకు అవార్డు రావడం హర్షణీయమన్నారు.

'చదువు - ఎదుగు'కు కణేకల్లు విద్యార్థి ఎంపిక

కణేకల్లు : చదువు - ఎదుగు కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమానికి కణేకల్లు విద్యార్థి ఎంపికైనట్లు ఎంఈవో బసవరాజుగౌడ్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ ఆసిఫ్ అనే విద్యార్థి హిందీ పుస్తకాలను చదవడంలో తన ప్రావీణ్యతను నిరూపించుకున్నారని మండలం తరపున ఈ విద్యార్థిని పంపుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలోని రాజేంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సమీక్ష ఉంటుందని, ఇందులో ప్రతిభ కనబరిస్తే ప్రభుత్వం నుంచి అవార్డు అందుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థి ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

ల్యాబ్, లైబ్రరీలంటే ఇలాగేనే..!

పరికరాలున్నా ఉపయోగించరా...

పాఠశాలలకు నిధులున్నా ఖర్చుపెట్టరా...

ప్రశ్నలు కురిపించిన కేంద్ర బృందం

రెండో రోజూ

నాలుగు పాఠశాలల తనిఖీ



నార్పల బాలికల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం ప్రతినిధి

అనంతపురం అర్బన్: పాఠశాలల్లో పిల్లలకు అత్యంత ఉపయోగకరమైన ల్యాబ్, లైబ్రరీలను ఇలాగేనా ఉంచుకునేది అంటూ కేంద్ర బృందం ప్రతినిధులు అవాక్కయ్యారు. ఆర్ఎంఎస్ఏ పథకాల అమలు అధ్యయనం కోసం కేంద్ర ప్రభుత్వం సర్వేకు ప్రత్యేక బృందాన్ని జిల్లాకు పంపిన విషయం తెలిసిందే. తొలి రోజు హిందూపురం డివిజన్‌లోని పాఠశాలలను పరిశీలించారు. బృందం ప్రతినిధులు వాసుదేవన్ కృష్ణమూర్తి, తరుణ్‌కుమార్, ప్రిన్సీతో పాటు విద్యాశాఖ డైరెక్టరేట్ నుంచి విజయ్‌కుమార్ రెండో రోజు శుక్రవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. నార్పల, శింగనమల, రాప్తాడు మండలాల్లోని నాలుగు పాఠశాలలను కేంద్ర సర్వే బృందం తనిఖీ చేసింది. తొలుత నార్పల బాలికల ఉన్నత పాఠశాల, కేశేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. అనంతరం శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, అవసరమైన గదుల సౌకర్యం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్ల నిర్వహణ, వినియోగాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ప్రధానంగా ల్యాబ్‌లు, లైబ్రరీల నిర్వహణపై రెండోరోజు కేంద్ర బృందం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భవిష్యత్‌కు ల్యాబ్, లైబ్రరీలు చాలా కీలకం. అలాంటి వాటిని ఇలాగేనా నిర్వహించేది అంటూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కేంద్ర ప్రతినిధులు ప్రశ్నించారు. అన్ని పాఠశాలల్లోనూ సైన్స్ పరికరాలు ఉన్నా ల్యాబ్‌లకు వినియోగించడం లేదు. పైగా పాఠశాలల ఖాతాల్లో ఆర్ఎంఎస్ఏ నిధులున్నా అవసరమైన వాటిని కొనుగోలు చేయకుండా ఖాతాల్లోనే నిధులు ఉంచారు. లైబ్రరీలో పుస్తకాలు కనిపించినా వాటిని పిల్లలకు వినియోగించడం లేదు. నార్పల బాలికల పాఠశాలలో రూ.1.32 లక్షలు, కేశేపల్లి పాఠశాలలో రూ.2.56 లక్షలు, శింగనమల పాఠశాలలో ఈ ఏడాదికి సంబంధించి రూ.1.66 లక్షలు, పాత నిధులు మరో రూ.50 వేల వరకూ పాఠశాలల ఖాతాల్లో మిగిలి ఉన్నాయి. ఆ నిధులను చూసి కేంద్ర బృందం అవాక్కయింది. పాఠశాలల అభివృద్ధి, పిల్లల సామర్థ్యాల పెంపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులిస్తున్నాయి. అలాంటప్పుడు వాటిని వినియోగించుకోకుండా ఖాతాల్లో మురుగు పెట్టుకుంటే ఏం ప్రయోజనం అని కేంద్ర బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాప్తాడు ఆదర్శ పాఠశాలను పరిశీలించారు. ఇటీవల ప్రారంభించిన బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. ఎంత మంది అమ్మాయిలు ఉన్నారు, అవసరమైన గదులు, మంచాలు, పరుపులు, ఫర్నీచర్ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అమ్మాయిలతో పలు వివరాలు ఆరాతీశారు.

సెప్టెంబర్ 15 వరకు ఇన్‌స్పైర్ అవార్డులకు గడువు

అనంతపురం అర్బన్: ఇన్‌స్పైర్ అవార్డులకు సెప్టెంబర్ 15 వరకూ దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచినట్లు డీఈఓ లక్ష్మీనారాయణ, సైన్స్ సెంటర్ క్యూరేటర్ వెంకటరంగయ్య తెలిపారు. సృజనాత్మకమైన, నాణ్యమైన ప్రాజెక్టలను నామినేషన్స్‌కు పంపాలని సూచించారు. వెబ్‌సైట్ ద్వారా నామినేషన్స్ పంపవచ్చన్నారు. ఎవరికైనా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ లేకపోతే కొత్త పాస్‌వర్డ్ రిజిస్ట్రేషన్ వెంటనే చేసుకోవచ్చున్నారు. పెంచిన గడువులోగా ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా అవార్డులకు దర ఖాస్తు చేసుకోవాలన్నారు. లేదంటే శా ఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే సెల్ 94400 88488, 9441 823923 నెంబర్లను సంప్ర దించాలని సూచించారు.

'పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి'

అనంతపురం టౌన్ : ఉపాధి హామీ పథకం కింద గత రెండు నెలలుగా పనిచేసిన కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు రూ.80కోట్ల ఉపాధి బిల్లులు కూలీలకు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీలకు పనులు కల్పించాల్సిన ఈ పథకం నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత పథకాలకు దారి మళ్లించిందని విమర్శించారు. ఈ పథకం నిధులు, అమలును పరిశీలించేందుకు కేంద్ర బృందం జిల్లాకు వస్తున్నందున రికార్డులను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు రావడం ఆందోళనకరమన్నారు. జిల్లాకు రావాల్సిన రూ.80కోట్ల నిధులను వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలన్నారు.

పీజీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

అనంతపురం అర్బన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం మిగిలిన పీజీ సీట్లకు ఈనెల 21న ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంగస్వామి తెలిపారు. ఎంఎస్సీ బాటనీలో 05, జువాలజీలో 03, మైక్రోబయాలజీలో 17, జియాలజీలో 22, ఆర్గానిక్ కెమిస్ట్రీలో 08, ఫిజిక్స్‌లో 12, స్టాటిస్టిక్స్‌లో 07, ఎలక్ట్రానిక్స్‌లో 29 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎంఏ ఇంగ్లీష్‌లో 23, తెలుగులో 10 సీట్లు ఉన్నాయన్నారు. వీటిని ఈనెల 21న స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: నేనే రాజు నేనే మంత్రి
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: జయ జానకి నాయక
తరంగిణి	: నక్షత్రం
తేజస్వీణి	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: లై
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా	: రారండోయ్.. వేడుకచూద్దాం...

తెలంగాణ నుంచి 14వ బెటాలియన్‌కు..

పలువురు అధికారుల బదిలీ



బదిలీపై వచ్చిన అధికారులను అభినందిస్తున్న కమాండెంట్ జగదీశ్‌కుమార్

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నుంచి 14వ బెటాలియన్‌కు పలువురు అధికారులు బదిలీ అయ్యారు. ఆ రాష్ట్రం నుంచి ఆర్ఎస్ఐ ఓబుళ్‌రెడ్డి, సంపత్‌కుమార్‌తో పాటు ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు, ఆరుగురు కానిస్టేబుళ్లను 14వ బెటాలియన్‌కు బదిలీ చేశారు. వీరంతా శుక్రవారం బెటాలియన్ కమాండెంట్ జగదీశ్‌కుమార్‌ను కలిశారు. బదిలీపై వచ్చిన సదరు అధికారులను కమాండెంట్ అభినందిస్తూ వారికి వివిధ విభాగాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు. విధి నిర్వహణలో రాజీ ప్రసక్తే లేదని సూచించారు. ఇదిలా ఉండగా స్వాతంత్ర్య దినోత్సవంలో మంచి ప్రతిభ కనబరిచిన ఆ శాఖలోని 13మంది అధికారులు, సిబ్బందికి ప్రతిభా అవార్డులు అందజేసిన విషయం తెలిసిందే. మంత్రి కాలవ శ్రీనివాసులు చేతులమీదుగా ప్రతిభా అవార్డులు పొందిన ఆర్ఎస్ఐ మల్లికార్జున, ఏఆర్ఎస్ఐ రాజు నాయక్, మరో 11మంది అధికారులు, సిబ్బందిని కమాండెంట్ జగదీశ్‌కుమార్ అభినందించారు. విధి నిర్వహణలో ఇదే ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

–బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶ ....
2. SGNI ▶ ....
3. FTLI ▶ ....
4. CPYO ▶ ....

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶ ....
2. వేశంమాస ▶ ....
3. కాగారారం ▶ ....
4. వాదేయంల ▶ ....


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?


సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day



స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!!

రంగులు దిద్దండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం







1వ రోడ్డు శివాలయంలో వరలక్ష్మి, సత్యనారాయణ వ్రతాలు చేయిస్తున్న అర్చకులు, వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు

వైభవంగా శ్రావణ శుక్రవార వేడుకలు

అనంతపురం టౌన్ : శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయ హరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య విశేషంగా హాజరైన భక్తులు సామూహికంగా వ్రతాన్ని ఆచరించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో భజనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగేంద్రరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఓబులేసు, సభ్యులు స్వప్న, నరసంహమూర్తి, శ్రీనివాసులు, ఆంజనేయులు, మాణిక్యం పాల్గొన్నారు.

చాముండేశ్వరి ఆలయంలో...

హెచ్చెల్సీ కాలనీలోని చాముండేశ్వరి దేవాలయంలో శుక్రవారం అష్టలక్ష్మీ వైభవాన్ని నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అష్టలక్ష్మీ వ్రతంలో భక్తులు వ్రతాన్ని ఆచరించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో...

రామ్‌నగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కుబేరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు నిర్మాల్య విసర్జన, పంచామృతాభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో కుబేరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణాలు చేశారు.

ఉపాధ్యాయుడు లేక మూతపడ్డ

ప్రాథమిక పాఠశాల



చెరువుకిందపల్లిలో మూతబడిన పాఠశాల

చిలమత్తూరు: మండలంలోని చెరువుకిందపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడంతో గత మూడు రోజులుగా మూతబడింది. పాఠశాలలో మొత్తం 16 మంది విద్యార్థులు ఉన్నారు. గత 18 నెలలుగా ఇక్కడ టీచర్ పోస్టు ఖాళీగా ఉంది. అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా సుదీర్ఘకాలంగా ఇక్కడ టీచర్ పోస్టు ఖాళీగా ఉంది. అయినప్పటికీ రెగ్యులర్ ఉపాధ్యాయుడిని కేటాయించలేదని తెలిసింది. గత 18 నెలలుగా డెప్యుటేషన్ ఉపాధ్యాయులతో పాఠశాల కొనసాగిస్తూ వచ్చారు. అయితే ఇటీవల ఉపాధ్యాయులెవరూ అంగీకరించకపోవడంతో ప్రస్తుతం పాఠశాల మూతపడింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యా వనరుల కార్యాలయంలో శుక్రవారం వారు ఎంఈఓ సురేష్‌బాబును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. గ్రామంలోని పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ఎంఈఓను వివరణ కోరగా పక్కనే ఉన్న చెరువు ముందరపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సరస్వతిని శనివారం నుంచి డెప్యుటేషన్‌పై చెరువుకిందపల్లికి పంపనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

18-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1617.5	1617.75
సామర్థ్యం (టీఎంసీలు)	52. 35	52. 35
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	4, 988	12, 150
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	642	7, 728

శ్రీవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

కదిరి టౌన్ : పట్టణంలోని శ్రీఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పు రస్కరించుకుని వరలక్ష్మీ వత్రాన్ని శాస్త్రోక్తంగా వేదపండితులు, మహిళలు వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవీ సమేతంగా శ్రీఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. కల్యాణమంటపం వద్ద శ్రీవారికి ప్రత్యేక అలంకరణ చేసి స్వామి వారి బంగారు కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి శ్రావణ శుక్రవారం కావడంతో సామూహిక వరలక్ష్మీ వ్రతా లకు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చా రు. శ్రీవారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఒకరినొకరు కంకణాలు కట్టుకున్నారు.

సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగాపండాలని, అందరూ ఆయురారోగ్యంగా ఉండాలని ఆకాంక్షిం చారు. కార్యక్ర మంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పచ్చిపు లుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వ రరెడ్డి, పాలక వర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్ర శేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



శ్రీవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా ఊంజల సేవ



అద్దాల మండపంలో కొలువుదీరిన శ్రీసీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులు

గుంతకల్లు రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా ఊంజల సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజామునే ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అద్దాల మండపంలోని శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలు, విశేష పుష్పాలతో అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులను ఉయ్యాలలో కొలువు దీర్చి ఊంజల సేవలు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు, వేదపండితులు అనంత పద్మనాభశర్మ, రామక్రిష్ణ అవధాని, అర్చకులు ప్రశాంత్‌కుమార్, అనంతాచార్యులు, చక్రవర్తి పాల్గొన్నారు.

ముగిసిన మార్కెట్ కమిటీ గడువు

మూడవ సారీ పొడిగిస్తారా!

హిందూపురం: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ కాలం గడువు బుధవారంతో ముగిసింది. దీంతో మరోసారి గడువు పొడిగిస్తారా, లేదా అనే చర్చ సర్వత్రా జరుగుతోంది. తెలుగుదేశం అధికారం చేపట్టిన ఏడాది అనంతరం.. అంటే 2015 ఆగస్టు 16న హిందూపురం వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ మార్కెటింగ్ శాఖ జీఓ జారీ చేసింది. అదే నెల 21న పాలకవర్గ చైర్మన్ క్రిష్టప్పతో పాటు వైస్ చైర్మన్‌గా ఆదిరెడ్డి, 17 మంది కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. పాలకమండలి పదవీ కాలం ఏడాది కాగా, 2016 ఆగస్టు 16తో ముగియడంతో తిరిగి ఆరు నెలలు పొడిగించారు. ఆ గడువు కాస్త 2017 ఫిబ్రవరి 16తో ముగియడంతో మళ్లీ ఆగస్టు 16 వరకు పొడిగించారు. ప్రస్తుతం మళ్లీ పొడిగిస్తారా? లేదా? అనేది చర్చంశనీయాంశంగా మారింది. పురం వ్యవసాయ మార్కెట్‌కు ప్రతి ఏటా కోటికి పైగా ఆదాయం వస్తుండడంతో పాలకవర్గంలో స్థానం కోసం చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. తమకు అవకాశం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవచూపి రెండుసార్లు పాలకవర్గం గడువు పొడిగింపజేస్తూ ఆదేశాలు జారీ చేయించారు. అయితే మరోసారి అవకాశం ఇస్తారా? లేక కొత్త కమిటీని ఎంపిక చేస్తారా? అనే విషయమై జోరుగా చర్చ జరుగుతోంది. అయితే మరోసారీ పొడి గించే అవకాశం ఉందని మార్కెట్ కమిటీ పాలకవర్గం ధైర్యంగా చెబుతోంది.

నేడు కళాతపస్వి కే విశ్వనాథ్ రాక

అనంతపురం టౌన్ : కళాతపస్వి, దర్శకుడు కే విశ్వనాథ్ శనివారం అనంతకు రానున్నారు. మొదటిరోడ్డులోని త్యాగరాజ సంగీతసభనందు శనివారం సాయంత్రం 6 గంటలకు సంధ్యావందనం శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. అనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు విశ్వనాథ్ హాజరుకానున్నారు. ఈనెల 12, 13వ తేదీల్లో నిర్వహించిన శంకరాభరణం పాటల పోటీల విజేతలకు విశ్వనాథ్ చేతులమీదుగా బహుమతులు అందించనున్నారు. అనంతరం పలువురు కళాకారులు కే విశ్వనాథ్ చిత్రాల్లోని పాటలకు నాట్యప్రదర్శనలు ఇవ్వనున్నారు.

'జేఎన్‌టీయూ వీసీ పదవి బీసీలకు ఇవ్వాలి'

అనంతపురం జిల్లా పరిషత్తు : జేఎన్‌టీయూ ఉపకులపతి పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల చక్రధర్‌యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్కేయూ, జేఎన్‌టీయూలకు గతంలో కూడా వీసీ పదవి బీసీలకు ఇవ్వలేదన్నారు. బీసీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న టీడీపీ బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. జిల్లాలో బీసీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీలు వీసీ పదవికి అర్హులు కారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై నెలాఖరులోపు గవర్నర్‌ను కలిసి విన్నవిస్తామన్నారు.

మెస్ చార్జీలు పెంచండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని సమాజ్‌పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు అశ్వర్థ డిమాండ్ చేశారు. శుక్రవారం సమాజ్ పార్టీ స్టూడెంట్ ఫెడరేషన్(ఎస్‌పీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అశ్వర్థ మాట్లాడుతూ గత ఐదేళ్లగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచలేదన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువయిందన్నారు. అనంతరం బీసీ వెల్ఫేర్ అధికారి రమాభార్గవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్, హనుమేష్, పవన్, శశియాదవ్, నాని, గోవిందు పాల్గొన్నారు.

హాస్టల్ ఉద్యోగులకు యూనిఫామ్ పంపిణీ


ఎస్కేయూ: వర్సిటీ టైమ్‌స్కేల్, మినిమమ్‌స్కేల్, రెగ్యులర్ హాస్టల్ ఉద్యోగులకు శుక్రవారం వీసీ ఆచార్య రాజగోపాల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.... హాస్టల్ ఉద్యోగులకు డ్రస్‌కోడ్ ఉండాలన్నారు. ప్రతిహాస్టల్ ఉద్యోగి డ్రస్‌కోడ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు, ప్రిన్సిపాల్ సీఎన్ కృష్ణానాయక్, వార్డెన్ ఉస్సేన్‌రెడ్డి, హాస్టల్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఉస్సేన్‌పీరా పాల్గొన్నారు.

కారుణ్య నియామకాల విద్యార్హత సాధించేందుకు ఐదేళ్లు అవకాశం

అనంతపురం కలెక్టరేట్ : కారుణ్య నియామకాల్లో అభ్యర్థులకు తగిన విద్యార్హత డిగ్రీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల అవకాశం కల్పించినట్లు రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు కారుణ్య నియామకాల కింద జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు ఉద్యోగం ఇచ్చేందుకు ఇంటర్ విద్యార్హత పెట్టారన్నారు. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు పోస్టులకు డిగ్రీ విద్యార్హత పెట్టారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులెవరైనా చనిపోతే వారి వారసులైన పిల్లల్లో పదోతరగతి పాసైన వారికి జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుగా అవకాశం కల్పిస్తూ మూడేళ్లలో ఇంటర్ పూర్తి చేయాలని కండిషనల్ అపాయింట్‌మెంట్ ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం డిగ్రీ విద్యార్హత కావడంతో ఐదేళ్ల అవకాశం కల్పించాలని తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విన్నవించామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఐదేళ్ల సడలింపునిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రభుత్వంతోపాటు తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీచైతన్యలో 1700 మంది విద్యార్థులకు టీకాలు

అనంతపురం అర్బన్ : మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణ కోసం శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాలలో 1700 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలకు వ్యాక్సినేషన్ చేశారు. ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సాగింది. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

అపరిశుభ్రత కనిపిస్తే చర్యలు : కమిషనర్

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో అపరిశుభ్రత కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ మూర్తి ప్రజారోగ్య విభాగం అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్‌ను పరిశీలించారు. ముఖ్యంగా భాగ్యనగర్, భవానీ నగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. భాగ్యనగర్‌లో కాలువలు స్తంభించిపోవడం, చెత్త కుప్పలు పేరుకుపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత చెప్పినా... శానిటేషన్ మెరుగుపడకుంటే ఎలా అంటూ పెదవి విరిచారు. మేస్త్రీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా లేకున్నా...ఒక్కటే అన్న చందంగా తయారయిందని మండిపడ్డారు. ఇష్టముంటే పని చేయండి లేకుంటే వెళ్లిపోవాలంటూ ఆయన అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన అంబేద్కర్ నగర్‌లో ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, టీపీఓ మునిచంద్రశేఖర్, ఎస్ఎస్ గంగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ మూర్తి, అధికారులు

మంత్రి ఆదినారాయణరెడ్డిని తప్పించాల్సిందే

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి యత్నం : ఆందోళనకారుల అరెస్ట్ - విడుదల

అనంతపురం జిల్లా పరిషత్తు : దళితులను కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మంత్రిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ రాజు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉంటూ దళిత, గిరిజనుల ను హేళన చేస్తూ మాట్లాడటం అగ్రకుల భావజాలానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే మంత్రి పదవి నుంచి ఆదినారాయణరెడ్డిని తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చే యాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. పోలీస్ బలగాలు రంగ ప్రవే శం చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ క్ర మంలో పోలీసులకు, ఆందోళనకారుల మధ్య తో పులాట జరిగింది. చివరకు ఎంఎస్ రాజుతో మరికొందరు ముఖ్యనాయకులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు కుంటిమద్ది ఓబులేసు, చిన్న పెద్దన్న, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్, చిరంజీవి, రామదాసు, కుళ్లాయప్ప, ఆంజినేయ లు, నాగరాజు, సంజీవులు, రాఘవ, నాగేంద్ర, సుధాకర్, కదిరప్ప,శివ, బాల కంబగిరి పాల్గొన్నారు.



ఎంఎస్ రాజును అరెస్ట్ చేస్తున్న పోలీసులు

నేటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

అనంతపురం కలెక్టరేట్ : బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి ఒక ప్రటనలో తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు కబడ్డీ పోటీలు సాగుతాయన్నారు. బీజేపీ ముఖ్యనాయకులు శనివారం కబడ్డీ పోటీలను ప్రారంభించనున్నారన్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి : మేయర్

అనంతపురం కార్పొరేషన్ : క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషిచేస్తోందని మేయర్ స్వరూప పేర్కొన్నారు. అమ్మ స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు శుక్రవారం బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ స్వరూప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అమ్మ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 5 జట్లు పాల్గొనగా రాజేంద్ర స్కూల్ జట్టు విజేతగా నిలవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రీడలవైపు మరింత మొగ్గు చూపాలన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్రికెట్‌లో విజేతగా నిలిచిన జట్టు క్రీడాకారులకు మేయర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్ జయసింహారెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం కమలాకర్, నిర్వాహకులు నవీన్, శ్రీనివాస్, నరేష్, చక్రవర్తి పాల్గొన్నారు.



మేయర్ స్వరూపతో విద్యార్థులు

బీకేఎస్ జడ్పీటీసీ సభ్యుడు రామలింగారెడ్డిపై కేసు నమోదు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద గురువారం రాత్రి జరిగిన గొడవలో బుక్కరాయసముద్రం జడ్పీటీసీ సభ్యుడు రామలింగారెడ్డిపై కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు....గురువారం రాత్రి టీడీపీ ఎస్సీ సెల్ నగరాధ్యక్షుడు బంగి నాగేంద్ర తన వాహనంలో డీజిల్ పోయించుకోవడానికి బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు. రూ.600 డీజిల్ పోయించుకున్నాడు. అయితే రీడింగ్ మీటర్‌లో ముల్లు తిరగలేదని చెప్పాడు. ఈ విషయంపై డీజిల్ పోసిన యువకుడితో వాగ్వాదం నెలకొంది. ఇదే సమయంలో ఆ బంక్ యజమాని హరినాథరెడ్డి అక్కడికి వచ్చాడు. ఇద్దరి మధ్య ఘర్షణ నెలకొంది. సమాచారం అందుకున్న బుక్కరాయసముద్రం జడ్పీటీసీ సభ్యుడు, ఆ బంక్‌లో భాగస్వామి అయిన రామలింగారెడ్డి అక్కడికి చేరుకున్నాడు. వెంటనే నాగేంద్రపై దాడికి దిగారు. దీంతో నాగేంద్ర తన మనుషులను పిలిపించుకుని పెట్రోల్ బంక్ వద్ద ఆందోళనకు దిగాడు. వన్‌టౌన్ సీఐ సాయిప్రసాద్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఆందోళనను విరమింపజేశారు. బాధితుడు బంగి నాగేంద్ర, సీసీ పుటేజీల ఆధారంగా జెడ్పీటీసీ రామలింగారెడ్డితో పాటు హరినాథరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో చిరుజల్లులు

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా గురువారం పలు ప్రాంతాల్లో చిరుజల్లులు పడ్డాయి. నాలుగు మండలాల్లో ఓ మోస్తారు వర్షం పడగా.. మరో 44 మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. శుక్రవారం రాయదుర్గంలో ఓ మోస్తారు వర్షం పడింది. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ వర్షపాతం కాగా ఇప్పటి వరకు 55.0 మి.మిల వర్షపాతం నమోదైంది.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణనివ్వండి

ఎస్కేయూ : శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉచిత శిక్షణనివ్వాలని కోరుతూ ఎస్కేయూ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎస్కేయూనందు రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ పేద విద్యార్థులు చదువుకోడానికి వేలాదిరూపాయలు చెల్లించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకునే స్థోమత లేదన్నారు. ప్రభుత్వం వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న నేపథ్యంలో ఎస్కేయూ విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించాలన్నారు. ఆంగ్ల వ్యాకరణంపై విద్యార్థులకు అవగాహన లేనందున పోటీ పరీక్షల్లో ఇంగ్లీష్ కీలకం కావున శిక్షణ ఇవ్వాలన్నారు.

వృద్ధుడికి గాయాలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలోని తాడిపత్రి బస్టాండ్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్న కొండన్న అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. శింగనమల మండలం జలాలపురం గ్రామానికి చెందిన చిన్నకొండన్న తాడిపత్రి బస్టాండ్‌లో నిలుచొని ఉండగా ఆటో వచ్చి ఢీ కొంది. దీం తో తీవ్ర రక్తగాయాలకు గురైన సదరు వృద్ధుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జేఎన్‌టీయూ నాన్‌టీచింగ్ కార్యాలయం ప్రారంభం

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ నాన్‌టీచింగ్ అసోసియేషన్ కార్యాలయాన్ని శుక్రవారం డీఈఈ శివలింగరావు ప్రారంభించారు. వర్సిటీ ప్రారంభం నుంచి నాన్‌టీచింగ్ అసోసియేషన్‌కు కార్యాలయం లేదు. ఈ సందర్భంగా నాన్‌టీచింగ్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ నాగభూషణం, నాయకులు రామ్మోహన్, రామాంజనేయులు, ఓబిలేసు, నల్లప్ప, పరూక్, రమణారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీఈఈ శివలింగరావు

వంద వాహనాలకు జరిమానా

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా శుక్రవారం అనంతపురం నగర, రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. వంద వాహనాలకు జరిమానాలు విధించారు. నాలుగోపట్టణ సీఐ శ్యామరావు ఆధ్వర్యంలో రుద్రంపేట సర్కిల్‌లో వాహనాల తనిఖీలు చేపట్టారు. 40వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.2400లు జరిమానా వసూలు చేశారు. అదేవిధంగా అనంతపురం రూరల్ సీఐ క్రిష్ణమోహన్ ఆ ధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టి 60వాహనాలకుపైగా కేసులు నమోదు చేసి రూ.6వేల దాకా జరిమానా విధించారు.

గ్రామీణ తపాల ఉద్యోగులకు అండగా ఉంటాం

ప్రభుత్వం స్పందించి డిమాండ్లు పరిష్కరించాల్సిందే.. తపాల ఉద్యోగుల సమ్మెలో వక్తలు



తపాల ఉద్యోగుల ఆందోళనలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు

అనంతపురం సెంట్రల్: గ్రామీణ తపాల ఉద్యోగులకు అండగా ఉంటామని, వారి సమస్యలపై ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్లను పరిష్కరించాల్సిందేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. పలు డిమాండ్లతో ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరింది. 3వ రోజు సమ్మెలో భాగంగా వివిధ పార్టీ నాయకులు హాజరై తపాల ఉద్యోగులకు అండగా ఉంటామని ప్రకటించారు. అందులో భాగంగా ప్రధాన తపాల కార్యాలయం ముందు చేపట్టిన దీక్షకు మాజీ ఎమ్మెల్సీలు గేయానంద్, చంద్రశేఖర్‌రావు, సీపీఎం రాష్ట్ర నాయకులు ఓబులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, వాసు, కిరణ్, సీఐటీయూ నాయకులు గోపాల్, నాగరాజు, తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కిష్టయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాల ఉద్యోగులకు అండగా ఉంటామని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. తపాల ఉద్యోగులు సమ్మెబాట పట్టడంలో గ్రామీణ ప్రాంతాల్లో తపాల సేవలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి డిమాండ్ల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర నాయకుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులు సమ్మెబాట చేపట్టడంలో తపాల సేవలు ఎక్కడివి అక్కడ స్తంభించిపోయాయన్నారు. తమ సమస్యలను ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చలు జరిపారు. ఉద్యోగుల డిమాండ్లపై ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. అధికారులు చర్చలు విఫలం కావడంలో సమ్మెకొనసాగించాలని గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు ఏడీసీసీ బ్యాంక్ వద్ద నిరసన



విచారణ అధికారికి వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు, యూనియన్ నాయకులు

అనంతపురం సెంట్రల్: జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో సెక్షన్ 51 విచారణ జరుగుతోంది. అయితే విచారణ అధికారి పరిధిని దాటి వేధింపులకు గురి చేస్తున్నారని అందుకు నిరసనగా శనివారం ఉదయం 9:30 గంటలకు ఏడీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఉద్యోగులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలన్నారు. విచారణ పేరుతో ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ఉద్యోగులు, యూనియన్ నాయకులు కలిసి శుక్రవారం విచారణ అధికారి నారాయణస్వామికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా బ్యాంక్ ఉద్యోగులు సమన్వయ సంఘం అధ్యక్షుడు రుష్యేంద్రబాబు, కార్యదర్శి మున్వర్, బ్యాంకు సీఈఓ బాబు, నాయకులు అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆనందోత్సవ్ తరగతుల ప్రారంభం



తరగతులు నిర్వహిస్తున్న ఆర్ట్‌ఆఫ్ లివింగ్ శిక్షకులు

అనంతపురం టౌన్ : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం గుల్జార్ పేట కొత్తూరు అమ్మవారిశాల వద్ద గల వాసవీభవన్ నందు ఆనందోత్సవ్ పేరుతో మూడు రోజుల శిక్షణాతరగతులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ శిక్షకులు లంకా నాగరాజు, మమత, గోపాలక్రిష్ణ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రాణాయామం, సుదర్శన ప్రక్రియలు చేయించారు. అనంతరం తరగతుల్లో భాగంగా బెంగళూరులోని ప్రధాన ఆశ్రమమందు రవిశంకర్ గురూజీ లక్షమందితో నిర్వహిస్తున్న తరగతులను వెబ్‌క్యాస్టింగ్ ద్వారా ఇక్కడ ప్రదర్శించారు. సంతోష జీవనానికి కావాల్సిన మెళకువలను వివరించారు. కాగా తరగతులు శని, ఆదివారాల్లో కూడా కొనసాగనున్నాయి. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రమేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, ప్రణీత్, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక



ఎన్‌సీసీ అభ్యర్థులను ఎంపిక చేస్తున్న అధికారి

అనంతపురం అర్బన్ : ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ఎన్‌సీసీ క్యాడెట్లను ఎంపిక చేశారు. 28వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక కోసం సుబేదార్ శక్తిగురుంగ్ ప్రత్యేక అధికారిగా వచ్చారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 800 మంది పాల్గొనగా ఆయన స్క్రీనింగ్, శారీరక దారుఢ్య పరీక్షలు చేపట్టారు. ఇందులో 90 మంది విద్యార్థులు అర్హత సాధించి ఎన్‌సీసీ క్యాడెట్లుగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగస్వామి, ఎన్‌సీసీ ఆఫీసర్లు రమణమూర్తి, రంగనాథ్ శివచంద్ర, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శ్రీధర్, జబీవుల్లా పాల్గొన్నారు.

పది మంది జూదరుల అరెస్ట్

అనంతపురం, ఆంధ్రజ్యోతి: అనంతపురం నగర త్రీటౌన్ పోలీసులు పది మంది పేకాట జూదరులను శుక్రవారం రాత్రి అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.25 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు... సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఎర్రనేల కొట్టాలలోని ఓ ఇంటిపై ఆకస్మిక దాడి చేశారు. పేకాట ఆడుతున్న పది మందిని అరెస్ట్ చేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం సెంట్రల్: పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు సాంఘిక సంక్షేమ శాఖాధికారి రోశన్న తెలిపారు. డిసెంబర్15, 2016 తరువాత కౌన్సిలింగ్ ద్వారా కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు ఆధార్ నెంబర్, ఎస్ఎస్‌సీ హాల్ టికెట్ నెంబర్, సెట్ వివరాలను కళాశాల జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీఎస్సీ, బీసీటీ,ఎంపీటీ, బీఎస్సీ(ఎంఎల్‌టీ), బీఎంఎస్(ఎండి హోమియో), బీఎస్సీ (అగ్రికల్చర్), బీవీఎస్‌సీ, లాసెట్ సంబంధిత కోర్సులకు మాత్రమే ఈ అకాశం కల్పించామన్నారు. ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత కళాశాల జ్ఞానభూమి పోర్టల్ ద్వారా అవకాశం కల్పించామన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ టీడీపీ శీన రాజీనామా ఆమోదం

ధర్మవరంఅర్బన్: మున్సిపల్ వైస్‌చైర్మన్ టీడీపీ శీన రాజీనామాను ఆమోదిస్తూ శుక్రవారం కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తీర్మానించారు. మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడినప్పుడు టీడీపీ శీన, గవ్వల బాబులకు చెరో రెండున్నర సంవత్సరకాలం వైస్‌చైర్మన్ పదవిని ఇవ్వడానికి ఒప్పందం చేశారు. దీంతో టీడీపీ శీన వైస్‌చైర్మన్ పదవికాలం ముగియడంతో ఆయన రాజీనామా చేశారు. దీంతో ఆయన ఉన్న కాలంలో పట్టణ అభివృద్ధి సహకరించారని పలువురు కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. త్వరలో వైస్‌చైర్మన్‌గా పదవీ బాధ్యతలను గవ్వలబాబు తీసుకోనున్నారు. ఈ మేరకు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కమిషనర్ తెలిపారు.

టౌన్‌ప్లానింగ్‌లో పెరిగిపోతున్న అవినీతి

కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ధ్వజం - సమస్యలపై కౌన్సిలర్ల ఏకరువు - రసాభాసగా సాగిన సభ

ధర్మవరంఅర్బన్: టౌన్‌ప్లానింగ్ విభాగంలో లెక్కలేనంత అవినీతి చోటు చేసుకుంటున్నా ఏ ఒక్కరైనా స్పందిస్తున్నారా? అక్రమ కట్టడాలను నియంత్రించే చర్యలకు కనీసం చొరవ తీసుకున్నారా? రాత్రి వేళల్లో వీధి దీపాలు చాలా పని చేయడం లేదు... అధికారులు కనీసం అటువైపు చూశారా? అంటూ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు... మరో వైపు అధికారుల అవినీతిపై కౌన్సిల్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది.

మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు పట్టణ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్లు ఉడుముల రాము, పామిశెట్టి శివ శంకర్, వైస్‌చైర్మన్ టీడీపీ శీన తదితరులు అక్రమ కట్టడాలు, విద్యుత్ బిల్లుల బకాయిలపై అధికారులను నిలదీశారు. టౌన్‌ప్లానింగ్‌లో అవినీతి పెరిగిపోయిందని దీనిని అరికట్టాలని లేనిపక్షంలో పాలక వర్గానికే చెడ్డపేరు వస్తోందన్నారు. కేశవనగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఇరిగేషన్ స్థలంలో భవనం కడుతున్నారని తానే స్వయంగా ఫిర్యాదు చేసినా టీపీఎస్ మంజుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు వసూళ్లు చేయడం జరుగుతోందన్నారు. కావున ఆమెను సరెండర్ చేయాలని వైస్ చైర్మన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. అదే విధంగా వీధిదీపాలురాత్రి సమయాల్లో సక్రమంగా వెలగలేదని, దీని వల్ల ప్రజలకు ఏం సమాదానం చెప్పుకోలేకపోతున్నాయని, వెంటనే వీదిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్ కమిషనర్ దృష్టికి తెచ్చారు.




మాట్లాడుతున్న చైర్మన్ బీరే గోపాలకృష్ణ - సమస్యలపై మాట్లాడుతున్న కౌన్సిలర్

స్పందించిన ఈఈ నాగమోహన్ ఎఈడీ బల్బులు వేయడంతో అవి రిపేరి కావడంతో అవి రిపేరి చేయాలంటే కంపెనీవారే రావాలని అంతవరకు ఇబ్బందులు ఉంటాయన్నారు. త్వరలో బల్బులు వేస్తామన్నారు. గతంలో పట్టణంలో సేకరించిన చెత్తను రోజుకు మూడు ట్రాక్టర్ల ద్వారా కంపోస్టు యార్డ్‌కు తరలించేవారని, ప్రస్తుతం రోజుకు రెండు ట్రాక్టర్ల ద్వారానే చెత్తను కంపోస్టుయార్డ్‌కు తరలిస్తున్నారని కౌన్సిలర్ ఉడుములరాము అన్నారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై కౌన్సిలర్‌లు సమావేశంలో ఏకరువు పెట్టారు.

ఈ సమావేశంలో ఈఈ నాగమోహన్, డీఈ మురళీ, ఏఈ వాణి, టీపీఓ చిన బాబయ్య, మేనేజర్ రంగస్వామి, శానటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ, కౌన్సిలర్ రాళ్లపల్లిబావమ్మ, బండారు రామాంజినేయులు, పామిశెట్టి శివశంకర్, చింతాగోవిందు, రాయపాటి రామక్రిష్ణ, అంబటి బద్రి, ఇనయ్‌తుల్లా, కెహెచ్‌ప్రకాశ్, బీ సాహెబ్బీ, సుజాత, పద్మావతి, రాణి, అలివేళమ్మ, రమాదేవి, చంద్రకళ, బాలాశాంతకుమారి, మాదన మహేశ్వరి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శనివారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** ఏజెంటు బైరవ, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** డీజే, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు



తుంపర్తిలో పల్లకిపై విహరిస్తున్న శ్రీకృష్ణుడు

ధర్మవరంరూరల్: శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా మండలంలోని తుంపర్తి గ్రామంలో ప్రభోదాసేవాసమితి, ఇందూజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణుడిని ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడిని పల్లకీపై ఉంచి గ్రామంలో ఊరేగించారు.ఈ ఊరేగింపులో తోలుబొమ్మలాట, కీలుగుర్రాలాట తదితర వాటిని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ధర్మవరం అర్బన్: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా స్థానిక లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని ప్రతిమను శుక్రవారం ప్రబోధసేవాసమితి, ఇందుజ్ఞానవేధిక ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపులో భగవద్గీత పారాయణం, నాధస్వరం, కీలుగుర్రాలు, కోలాటంతో భక్తులు పల్లకీని ఊరేగించారు.

కన్నెకలగొందిలో ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: మండలంలోని గుంజేపల్లి సమీపాన గల కన్నెకల గొందిలో వెలసిన శివపార్వతులు, అక్కదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. శివపార్వతుల విగ్రహాలను పూలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు చేశారు.



అలంకరణలో శివలింగం

వినాయక విగ్రహాల
ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ముదిగుబ్బ: వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి అని ఏఎస్ఐ భాస్కర్‌రాజు సూచించారు. గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలంటే అందుకు సంబంధించిన నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాల్సిందేనన్నారు. మంటపాల్లో భక్తితో పూజావిధానం ఉండాలి కానీ, రికార్డుడ్యాన్స్‌లు ఉండరాదన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ధర్మవరంఅర్బన్: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగా గురువు వెంకటేశ్వర్లు గురూజీ పేర్కొన్నారు. సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో ధ్యాన, వైదద్య, యోగా ఉచిత శిక్షణ తరగతులు, కర్మయోగ రహస్యం గురించి వెంకటేశ్వర్లు గురూజీ వివరించారు.ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ...యోగా వల్ల ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మొదటి విడత శిక్షణా తరగతులు మంగళవారంతో ముగుస్తాయని, తిరిగి రెండవ విడత శిక్షణా తరగతులు ఈ నెల 27 ఉచిత పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు.

సెల్‌ఫోన్ ద్వారా బస్సు వేళలు : డీపో మేనేజర్

ధర్మవరంఅర్బన్: ధర్మవరం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల కోసం బస్సు సర్వీసుల సమయవివరాలను తెలుసుకొనేందుకు, ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలుసుకునేందుకు 99592 25893 నెంబర్‌కు ఫోన్‌చేయాలని డీఎం ప్రశాంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెంబర్‌కు ఫోన్‌చేస్తే క్షణాల్లో బస్సు వచ్చే సమయాన్ని తెలుసుకోవచ్చన్నారు.ఈ నెంబర్ ప్రయాణీకులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గొల్లపల్లి వద్ద ఉన్నట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించండి

ధర్మవరంరూరల్: మండల పరిధిలోని చిగిచెర్ల మీదుగా అనంతపురం వెళ్లే రహదారిలో గొల్లపల్లి వద్ద ప్రమాద కరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించి పక్కకు ఏర్పాటుచేయాలని ట్రాన్స్‌కోఏఈ చాంద్ బాషాకు రైతుసంఘం డివిజన్‌ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, తదితరులు విన్నవించారు.ఈ సందర్భంగా జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ వాహనదారులకు చాలా ఇబ్బది కలిగిస్తోందన్నారు. ఈ రహదారిలో రోజూ వందలాది వాహనాలు వెళ్తుంటాయని, రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాలు ఈ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల కనపడక రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. దీనికి కంచె కూడా ఏర్పాటు చేయలేదని, గొల్లపల్లి నుంచి పశువులు మేత కోసం ప్రతి రోజూ వస్తుంటాయని, కంచెలేని కారణంగా పశువులు ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకితే చాలా నష్టం సంభవిస్తుందన్నారు. ఇదే విధంగా పలు గ్రామాలలో కూడా ట్రాన్స్‌ఫార్మర్‌లు రోడ్డుకుఅడ్డంగా ఉన్నాయన్నారు. విద్యుత్ తీగలు కిందకు ఉన్నాయని, వాటి వల్ల గొర్రెలకాపరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి ఎత్తు పెంచాలని ఆయన కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం మండల నాయకులు చంద్రాయుడు, మారుతి, నాగార్జున తదితరులు ఉన్నారు.



ట్రాన్స్‌కో ఏఈకివినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

చైనా ఉత్పత్తులను వాడటం నిలిపివేయాలి : ఎస్ఐ



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ

ధర్మవరంఅర్బన్: చైనా ఉత్పత్తులను వాడటం ప్రజలు నిలిపి వేయాలని ఎస్ఐ జయానాయక్ తెలిపారు. స్థానిక శ్రీచైతన్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఎంపవర్ ఇండియా అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ జయానాయక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలంతా చైనా దేశపు ఉత్పత్తులను వాడటం నిలిపివేయాలన్నారు. చౌకవస్తువులను ఎరవేసి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న శత్రుదేశమైన చైనా ఉత్పత్తులను అరికట్టాలన్నారు. కేవలం నాణ్యమైన స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం ప్రజలను చైతన్య వంతుల్ని చేయడం కోసం ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నరేశ్‌కుమార్‌రెడ్డి, డీన్ అనిల్‌కుమార్, ఏఓ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

కౌన్సిలర్ చలపతి నిరసన

ధర్మవరంఅర్బన్: తన వార్డు ప్రజలు కూడా పన్ను కడుతున్నారని అభివృద్ధి చేయాలంటూ ప్లకార్డుతో రెండో వార్డు కౌన్సిలర్ జింకా చలపతి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్లకార్డులు చేతపట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. పాలకపక్ష సభ్యులతో సమానంగా తన వార్డుకు కూడా నిధులు సమకూర్చాలని కోరారు.

రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎంవీఐ

ముదిగుబ్బ: రోడ్డు భద్రతాసూత్రాల ప్రకారం వాహనాలు నడపాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కదిరి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శేషాద్రి, శిరారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కొత్త సినిమాహాల్ ఎదురుగా వాహనాల తనిఖీ చేపట్టారు. రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వాహనాలకు, పరిమితికి మించి లోడ్ వేసిన వారికి జరిమానాలు విధించారు. జాతీయ రహదారిపై ఆటోలు ఎక్కువగా తిరగరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈసందర్భంగా పలు వాహనాలను సీజ్ చేశారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించండి

మున్సిపల్ కార్యాలయం వద్ద ఐక్యవిద్యార్థి సంఘాల నాయకుల ధర్నా

ధర్మవరంఅర్బన్: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ ఐక్యవిద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నరసింహమూర్తి, ప్రసాద్, మహేశ్ తదితరులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ర్యాలీ నిర్వహిస్తూ మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే ఎస్ఐ జయానాయక్, ఏఎస్ఐ వెంకటరమణ, సిబ్బంది వారిని అడ్డుకున్నారు. కార్యాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో ఎస్ఐ కలుగజేసుకుని కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, ఏవైనా సమస్యలుంటే తరువాత వచ్చి కమీషనర్, ఛైర్మన్‌ను కలిసి మాట్లాడుకోవాలని ధర్నా విరమించుకోవాలని విద్యార్థిసంఘాల నాయకులకు తెలియజేశారు. అయినా వారు ధర్నా విరమించకుండా అలాగే కుర్చోవడంతో పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.




మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు , అరెస్టుచేస్తున్న పోలీసులు

సైలేజ్‌గడ్డికి దరఖాస్తు చేసుకోండి

ముదిగుబ్బ: పాడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీతో సైలేజ్ గడ్డిని పంపిణీ చేస్తోందని, అవసరమున్న రైతులు దరఖాస్తులు చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం పశువైద్యశాలలో ఆయన మాట్లాడుతూ సైలేజ్‌గడ్డి కిలో రూ.2ల ప్రకారం రైతులకు పంపిణీ చేస్తామని, కావాల్సిన రైతులు ఆధార్, ఫోటోతో పశువైద్యశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కొక్కరికి గరిష్ఠంగా 4 పాడి ఆవులకు గడ్డిని పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వారపుసంత క్రమబద్ధీకరణ

ముదిగుబ్బ: స్థానిక వారపుసంత ప్రతి శుక్రవారం ముదిగుబ్బ సొసైటీ ఆవరణలో జరుగుతోంది. కానీ ఆ ఆవరణలోనే కాకుండా ఎక్కువ దుకాణాలు జాతీయరహదారి పక్కన వెలిసేవి. వాటితో ప్రమాదాలు జరుగుతుంటే..శుక్రవారం జరిగిన వారపుసంతలో ఏఎస్ఐ భాస్కర్‌రాజు తన సిబ్బందితో వెళ్లారు. జాతీయ రహదారి పక్కన ఎవరూ దుకాణాలను ఏర్పాటు చేయకుండా కట్టుదిట్టం చేశారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహనదారులు, ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా ఉంది. పోలీసుల చొరవను పలువురు ప్రశంసించారు. ప్రతి వారపుసంతను ఇలాగే కొనసాగించాలని పలువురు కోరారు.

స్పందన ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని స్పందన ఆస్పత్రిలో ఈనెల 20న ఆదివారం ఉచితంగా గుండెకు సంబంధించి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్టు ఆస్పత్రి వైద్యులు బషీర్, సోనియాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. బీపీ,షుగర్ ఉన్నవారికి, వంశపార్య గుండెసమస్యలున్నవారికి, పొగతాగేవారికి ఉచిత గుండె పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

హాస్టల్ వద్ద బారును ఎత్తివేయాలి

ధర్మవరంఅర్బన్: పుట్టపర్తి రహదారి వద్ద ఉన్న బాలికల హాస్టల్ వద్ద నూతనంగా ఏర్పాటుచేస్తున్న మద్యంబార్‌ను ఎత్తివేయాలని విద్యార్థిసంఘాలనాయకులు అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు.శుక్రవారం ఆయన తహసీల్దార్ కార్యాలయానికి విచ్చేశారు.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు అసిస్టెంట్ కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థిసంఘాల నాయకులు నాగార్జున, సురేశ్, జనార్దన్‌గౌడ్‌లు అసిస్టెంట్ కలెక్టర్‌తో మాట్లాడుతూ స్థానిక బాలికల హాస్టల్ ప్రక్కనే మద్యంబార్‌ను ఏర్పాటుచేస్తున్న మద్యంబార్‌ను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ వద్ద బార్‌అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ముగిసిన గ్రామసభలు

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలో రైతుల నుంచి 11 అర్జీలు అందాయి. శుక్రవారంతో ఈ గ్రామసభలు ముగిసినట్టు అధికారులు తెలిపారు. రైతు భూసమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ గ్రామసభలకు వారి నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. చాలా మంది సమస్యలను ఆయా గ్రామాల్లోనే పరిష్కరించడం జరిగిందని తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేశ్, ఆర్ఐ అనూరాధ, వీఆర్ఓ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ఈ క్రాప్ బుకింగ్‌ను పూర్తి చేయండి : అసిస్టెంట్ కలెక్టర్

ధర్మవరంరూరల్: ధర్మవరం మండలం ఈ క్రాప్ బుకింగ్ చేయడంలో చాలా వెనుకబడి ఉందని, దీనిని వెంటనే పూర్తి చేయాలని వ్యవసాయాధికారి శ్రావణ్ కుమార్‌ను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వ్యవసాయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఎన్ని హెక్టార్లలో వేరుశెనగపంట సాగుచేశారు, అందులో ఎంతమంది ఈ క్రాప్‌బుకింగ్ చేసుకున్నారని, అయితే ఈ క్రాప్ బుకింగ్‌లో వెనకబడ్డారన్నారు. రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీ, వాతావరణ బీమా అందరికి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తుమ్మలగ్రామానికి వెళ్లి రైతుల సమస్యలను ఆయన అడిగితెలుసుకున్నారు. ఎంతమందికి సబ్సిడీ, బీమా వచ్చిందని ఆరాతీశారు. ఎవరికైనా రాకుంటే అధికారులను సంప్రదించాలన్నారు. అదే విధంగా పంట సాగుచేసిన ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బాలానాయక్, డిప్యూటీ తహసీల్దార్ నారాయణమూర్తి, ఏఓ శ్రావణ్ కుమార్, వీఆర్వో వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

తాడిమర్రి: గ్రామీణ తపాలాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు కమలేశ్‌చంద్ర కమిటీ చేసిన సిఫార్సుల ప్రకారం వేతనాలు అమలు పరచాలని ఉద్యోగుల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు బాల ఓబుళపతి, గౌరవాధ్యక్షుడు లక్ష్మీనారాయణలు అన్నారు. ఈనెల 16 నుంచి నిర్వహిస్తున్న ధర్నాలో భాగంగా శుక్రవారం తాడిమర్రి పోస్టల్ కార్యాలయం ఎదురుగా ధర్మవరం, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు సబ్‌పోస్టల్ ఉద్యోగులందరూ ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ 7వ వేతన సవరణ చట్టం ప్రకారం వేతనాలు అందిస్తూ 2004కు ముందు విధుల్లోకి చేరిన పోస్టల్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పింఛన్లు అమలు పరచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణప్రాంతాల ఉద్యోగులకు అనుకూలంగా ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రామ్మోహన్‌రెడ్డి, వేణుగోపాల్, ఉద్యోగులందరూ పాల్గొన్నారు.



పోస్టల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చండి : ఎస్ఐ

తాడిమర్రి: విద్యార్థులు బాగా వారి తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలు నెరవేర్చాలని తాడిమర్రి ఎస్ఐ రాంభూపాల్ అన్నారు. తాడిమర్రిలోని బీసీ బాలుర వసతిగృహంలోని 100 మంది విద్యార్థులకు శుక్రవారం దుప్పట్లు, రెండుజతల చొప్పున దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ ప్రసంగిస్తూ..గ్రామీణ ప్రాంతాలకు చెందిన తల్లిదండ్రులకు వారి పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలుంటాయన్నారు. వారి ఆశలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీదారుల బైండోవర్

ముదిగుబ్బ: నాటుసారా తయారీ, బెల్టుషాపులను నిర్వహించిన వారిని ఎక్సైజ్ సీఐ నర్సానాయుడు, తహసీల్దార్ ఎదుట శుక్రవారం బైండోవర్ చేశారు. మండలంలోని గరుగుతండా, బుడ్డంపల్లితండా, ఏబీ.పల్లితండా, జేకే.పల్లితండా, ముక్తాపురం తదితర ప్రాంతాల్లో నాటుసారా తయారు చేయడం, విక్రయించడం, బెల్టుషాపులు నిర్వహించడం తదితర వాటిని నిర్వహించిన 20 మందిని గుర్తించి బైండోవర్ చేశామన్నారు. తహసీల్దార్ మాధవరెడ్డి రూ.1 లక్ష పూచికత్తుతో వీరిని బైండోవర్ చేసి విడుదల చేశారన్నారు. నాటుసారా తయారు చేయకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టామని సీఐ తెలిపారు. ఎవరైనా నిర్వహిస్తున్నట్టు తెలిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు

ముదిగుబ్బ: మండలంలో ప్రతిభా అవార్డు పొందిన ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్డీ బోయేజ్‌బాబు, ఏపీఓ కిరణ్‌కుమార్‌లను శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో సన్మానించారు. మండలాభివృద్ధికి వీరు చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. విధులు సక్రమంగా నిర్వహిస్తే గుర్తింపు ఉంటుందనడానికి ఈ అవార్డులే నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ పండరీనాథ్, సూపరింటెండెంట్ ప్రభాకర్, ఏపీఓ ఎర్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు నరసింహులు, రంగనాథ్, రామాంజినేయులు, విజయశేఖర్, పద్మావతి, అరుణ, నిర్మళ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దర్శినమల ఉపాధ్యాయుడికి సన్మానం

ధర్మవరం: మండలంలోని దర్శినమల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు కొండప్పను ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈయన ఎనిమిదేళ్లపాటు ఇక్కడ పనిచేసి, బదిలీపై రామగిరి మండలం ఎపీ.పల్లికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.రామాంజినమ్మ, నారాయణస్వామి, బాబా ఫక్రుద్దీన్, చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్, నారాయణస్వామినాయక్, తిప్పన్న తదితరులు ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయుడు కొండప్ప అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారన్నారు. ఈయన బదిలీ కావడం బాధాకరమన్నారు. బదిలీపై వెళ్లినా అక్కడ కూడా ఇలాగే పనిచేసి విద్యార్థుల కోసం కృషి చేయాలని కోరుతున్నామన్నారు.

ఏబీ పల్లి తండాలో ఎంఆర్ వ్యాక్సినేషన్

ముదిగుబ్బ: ఒక్కటీకాతో రెండు వ్యాధులు దూరమని ఎంపీహెచ్ఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని ఏబీ.పల్లితండాలో పిల్లలకు శుక్రవారం ఎంఆర్ టీకాలు వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ టీకాలు వేస్తారు కావున ప్రతి ఒక్కరు తమ పిల్లలకు టీకాలు వేయించాలని ఆయన కోరారు. ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ముసల్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండ, గుట్టలను రక్షించాలంటూ వినతి

గుత్తి: మండలంలోని తురకపల్లి, గుత్తి అనంతపురం గ్రామాల మధ్యలో ఉన్న గుట్టల నుంచి గరుసు మన్నును ఓ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఫోర్‌వే రోడ్డు నిర్మాణానికి అక్రమంగా తరలిస్తోందని ఓపీడీఆర్ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి సురేష్ స్థానిక డిప్యూటీ తహసీల్దారు మునివేలుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే కన్‌స్ట్రక్షన్ సిబ్బంది అనేక ప్రాంతాల్లో ఫోర్‌వే రోడ్డు నిర్మాణం కోసం విచ్చలవిడిగా తవ్వకాలను చేపట్టారన్నారు. గతంలో తురకపల్లి గ్రామ పొలంలో దేవుడి మాన్యం భూములను గరుసు కోసం తవ్వారన్నారు. రాళ్ల గుట్టలను పరిరక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కన్వీనర్ శ్రీరాములు, నాయకులు గోపాల్ రెడ్డి, శివశేఖర రెడ్డి పాల్గొన్నారు.

టూల్ డౌన్ నోటీసు ఇచ్చిన రైల్వే కాంట్రాక్టర్లు

గుంతకల్లు: పాత వర్కులకు జీఎస్టీ నుంచి మినహాయించాలంటూ గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని కాంట్రాక్టర్లు అధికారులకు టూల్ డౌన్ నోటీసును అందజేశారు. శుక్రవారం ఉదయం స్థానిక డీఆర్ఎం కార్యాలయానికి వచ్చిన రైల్వే కాంట్రాక్టర్లు ఏడీఆర్ఎం సుబ్బరాయుడు, ఇతర బ్రాంచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ల సంఘ నాయకులు కొట్టాల సురేశ్, నాగవెంకట్ మాట్లాడుతూ జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిందని, కానీ అంతకు ముందే ఒప్పందమైన వర్కులకు కూడా జీఎస్టీని వర్తింపజేస్తున్నారని, అది అన్యాయమన్నారు. రైల్వే వర్కుల్లో సరుకుల కొనుగోళ్లు, లేబర్ పోర్షన్ వేర్వేరుగా ఉంటాయని, కానీ రెండూ కలిపి కాంట్రాక్టు మొత్తం ఎస్టిమేషనుకు పన్నును విధిస్తుండటం వల్ల సమస్య ఏర్పడుతోందన్నారు. జీఎస్టీపై విధించిన గడువు సమీపిస్తుండటంతో కాంట్రాక్టర్లు తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతున్నారని తెలియజేశారు. కనుక ఈ నెల 20వ తేదీ లోపు కేంద్ర ప్రభుత్వం పాత కాంట్రాక్టు వర్కులపై కొత్త పన్నును విధించకుండా మినహాయింపును ఇవ్వాలని, లేనిపక్షంలో పనులను ఎక్కడివక్కడ నిలిపివేయడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే కాంట్రాక్టర్లు ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ పేరిట సంఘటితమై ఈ విషయంగా పోరాటం చేయదలచినట్లు తెలిపారు. ఈ మేరకు 20వ తేదీ నుంచి తాము రైల్వే డివిజన్ వ్యాప్తంగా టూల్ డౌన్ నిరసన చేపట్టనున్నట్లు వివరించి, సమ్మె నోటీసును ఏడీఆర్ఎంకు అందజేశారు. విషయాన్ని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపుతానని ఏఈడీఆర్ఎం కాంట్రాక్టర్లకు తెలిపారు. రైల్వే కాంట్రాక్టర్లు ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ నాయకులు కే సురేశ్, భీమలింగప్ప, వీరుపాక్షి, వెంకటేశ్, కృష్ణరంగయ్య, సత్యనారాయణ, ధనపాల్ పాల్గొన్నారు.


సమ్మె నోటీసును ఏడీఆర్ఎంకు అందజేస్తున్న కాంట్రాక్టర్లు

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. శనివారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 20, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : జయ జానకి నాయక
చైతన్య : లై
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి
అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

గుత్తి

పామిడి
మంజు: నేనే రాజు నేనే మంత్రి
హనుమాన్ : జయ జానకి నాయక

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి


సమావేశంలో సమస్యలు ఆలకిస్తున్న జాయింట్ కలెక్టర్

గుంతకల్లుటౌన్: కసాపురం రోడ్డులోని నల్లెనిగుట్టలో అర్హులైన సినిమా వర్కర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ రమామణికి శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో సీపీఐ నాయకులు వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి మాట్లాడుతూ సినిమా పంపిణీ పరిశ్రమల్లో పనిచేయకపోయినా కొందరు సినిమా వర్కర్స్ అని పేరు చేర్చుకుని నిజమైన వర్కర్లకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆచారమ్మ కొట్టాల కాలనీలో స్థలాలు మావి ఖాళీ చేయాలని ఈమధ్య కొందరు అక్కడి వారిని బెదిరిస్తున్నారని తెలిపారు. వినతి పత్రాన్ని ఇచ్చిన వారిలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మహేష్, నాయకులు ఎస్ఎండీ గౌస్, ఏఐటీయూసీ నాయకులు కత్తి శ్రీనివాసులు, వరహాలరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులకు ఇంటి పట్టాలిస్తాం : జేసీ

గుంతకల్లురూరల్: పట్టణ శివారులోని నల్లెనిగుట్టలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్లకు మంజూరు చేసిన ఇంటి పట్టాలను జేసీ రమామణి, ఆర్డీఓ మలోల శుక్రవారం పరిశీలించారు. ప్రజాసాధికారిక సర్వేలో 78 ఇంటి పట్టాలు అనర్హులకు మంజూరైనట్లు అధికారులకు స్థానిక రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దీనిపై కొందరు లబ్ధిదారులు తమకు అన్యాయం జరిగిందంటూ ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంతకల్లుకు వచ్చిన జేసీ రమామణి ఇంటి పట్టాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు హరిప్రసాద్, సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి, డీటీలు రమేష్, ఖాజాహుసేన్, వీఆర్వోలు భరత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గుంతకల్లుటౌన్: నవరత్నాల పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మూడేళ్లపాలనలో ఒక్క ఇంటిని నిర్మించిన పాపానపోలేదన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు, కార్యకర్తలకు ఇళ్లను మంజూరు చేశారన్నారు. రైతులు, బడుగు, బలహీన వర్గాలు, పేదల కష్టసుఖాలను పట్టించుకునే వైసీపీకి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జింకల రామాంజినేయులు, బీసీ సెల్‌రాష్ట్ర కార్యదర్శి రామలింగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వరబాబు, జిల్లా కమిటీ సభ్యులు భీమలింగ, వీరాంజినేయులు, ఎస్టీ సెల్ మండల కన్వీనర్ గోవిందనాయక్, కౌన్సిలర్లు గోపి, రంగన్న, నగేశ్, అహ్మద్‌బాషా, పీ మహబూబ్ బాషా, నాగరత్న, భవాని, శ్రీవిద్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గుత్తి, పామిడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రజావేదిక

గుంతకల్లురూరల్: మండలంలో పలు అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన నిధులకు సంబంధించి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం బహిరంగ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. 2016 జూన్ నుంచి 2017 మే 31 వరకూ జరిగిన అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిపై అధికారులు చర్చించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ శంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా డ్వామా అసిస్టెంట్ పీడీ శైలజా కుమారి, జిల్లా విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్‌రావు, సహాయ విజిలెన్స్ అధికారి షాహిద్, అడిషనల్ ఏపీఓ రామచంద్రారెడ్డి, నెల్లూరు ఎస్ఆర్‌పీ జీ తిరుమలేశ్ పాల్గొన్నారు. నాగసముద్రం గ్రామంలో 71 లక్షలతో 178 పనులు చేపట్టగా 25 వర్కులకు మినహా మిగిలిన వాటికి ఫొటోలను రికార్డులలో ఎందుకు భద్రపరచలేదని అధికారులు ప్రశ్నించారు. పైగా ఎంబుక్‌లో మూడు చోట్ల వైట్‌నర్‌ను ఎందుకు వాడరని సామాజిక తనిఖీ బృంద అధికారులు ప్రశ్నించారు. ఈ విషయంగా మస్టర్‌లో కూలీల పేర్లు తప్పులు దొర్లటంతో వైట్‌నర్‌ను వాడాల్సి వచ్చిందని టీఏ మల్లికార్జున, మేట్ ధనుంజయ సమాధానమిచ్చారు. పలు పంచాయతీలలోనూ ఇదే మాదిరిగానే వర్కులకు సంబంధించిన ఫొటోలు లేకపోవడం, రికార్డులోని గణాంకాలకు, చేసిన పనులకు, ఖర్చు చేసిన నిధులకు పొంతన లేకపోవడం, వంకల్లో తవ్వీన పారంపొండ్లు కొలతలు లేకపోవడంపై అధికారులు సాంకేతిక సహాయకులను మందలించారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందంకు చెందిన 12 మంది డీఆర్పీలు, 19 వీఎస్ఏలు, వెలుగు ఏపీఎం ఖలీల్, ఏపీఓ విజయభారతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

రెండు గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలు

పామిడి: మండలంలోని సొరకాయలపేట, కండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలను తహసీల్దారు రమణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై రైతులతో చర్చించారు. అనంతరం ఆన్‌లైన్ అడంగల్ నమోదుకు నాలుగు వినతులు అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ దివాకర్, వీఆర్వో వెంకటరాముడు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

90 రోజుల్లో హంద్రీనీవా పనులు పూర్తి చేయాలి : సీపీఎం

గుంతకల్లు: హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ముఖ్యమంత్రి చెప్పినట్లుగా 90 రోజుల్లో పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాం భూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక రాజేంద్రనగర్‌లోని హంద్రీనీవా ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా హంద్రీనీవాలో పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రధాన కాంట్రాక్టరు పనిని చేక్కించుకుని సబ్ కాంట్రాక్టులు ఇవ్వడంతో పనులు వేగంగా జరగడంలేదన్నారు. శ్రీశైలం డ్యాంలో తగినన్ని నీటి నిల్వలు ఉన్నా కూడా హంద్రీనీవాలో విస్తృతి పనులు సక్రమంగా జరగని కారణంగా నీటిని పంపింగ్ చేయలేకపోతున్నారని ఆరోపించారు. గుంతకల్లు ఎస్ఎస్ ట్యాంకులలో నీరు ఖాళీ అయిపోయిందని, కాలువకు నీరు రాకపోతే పట్టణ ప్రజల పరిస్థితి దారుణంగా తయారవుతుందన్నారు. హంద్రీనీవా ఈఈ రాజశేఖర్ బాబు సమాధానమిస్తూ మూడు నెలల్లో పనులు ముగించాలని ప్రభుత్వం భావించినా, కాంట్రాక్టర్లకు 6 నెలల గడువును ఇచ్చిందన్నారు. కాలువలో పనులైతే వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పాటికి నీరు వదలి ఉంటే పనులను పూర్తిగా నిలిపేసేవారమని, నీరు రానందున పనులను కొనసాగిస్తున్నామన్నారు. ఈఈ ఇచ్చిన సమాధానంపై సంతృప్తి చెందని సీపీఎం డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కాలువపైకి పరిశీలనకు వెళ్దాం రండని అధికారులను కోరారు. మెగా ఇంజనీరింగ్ కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకుని సోమవారం లోపు పనులను వేగవంతం చేయకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని పేర్కొంటూ ఈఈ రాజశేఖర్‌కు మెమొరాండం అందజేశారు. కార్యక్రమం లో సీపీఎం డివిజన్ కార్యదర్శి డీ శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి బీ శ్రీనివాసులు, నాయకుడు మారుతీ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.


హంద్రీనీవా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

గుత్తి: మండలంలోని రజాపురం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గుంతకల్లు రైల్వే జోన్ కోసం పాదయాత్ర చేస్తున్నప్పుడు నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తామని హామీ ఇచ్చామన్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగు నోటు పుస్తకాల చొప్పున 130 మందికి అందజేశామన్నారు. రైల్వే జోన్ సాధన సమితి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు సుధాకర్, రాజశేఖర్ రామ్మోహన్‌రెడ్డి, హెచ్ఎం మహబూబీ, ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి పాల్గొన్నారు.


నోటు పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

ఘనంగా మారెమ్మ గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ఠ

గుత్తి: మండలంలోని ధర్మాపురం గ్రామంలో మారెమ్మ గ్రామ దేవత శిఖర కలశ, పోతులయ్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి హోమాలు, అర్చనలు చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్రికె మధుసూదన్ గుప్తా, గ్రామస్థులు పాల్గొన్నారు.



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



గుంతకల్లులో అష్టలక్ష్మి పూజలో పాల్గొన్న మహిళలు

గుంతకల్లుటౌన్: పాతగుంతకల్లులోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో వరలక్ష్మీ ఉత్సవ విగ్రహాన్ని కొలువుదీర్చారు. అర్చకులు వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి జిల్లా ప్రతినిధి పీ నాగశయన, సభ్యులు లోకేశ్, సత్యవతి, సునంద, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా అష్టలక్ష్మి పూజలు

స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా కస్తూర్బా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి పూజలు నిర్వహించారు. సాయంత్రం 4-30 గంటలకు అష్టలక్ష్మి ఉత్సవ విగ్రహాలను విశేష పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. అర్చకుడు సాయికుమార్ ఆధ్వర్యంలో సామూహిక అష్టలక్ష్మి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 121 మంది మహిళలు సామూహిక అష్టలక్ష్మి పూజలో పాల్గొన్నారు. రాత్రి వాసవీమాత ఉత్సవ విగ్రహాన్ని వెండిరథంపై కొలువుదీర్చి ప్రాకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కస్తూర్బా ఆర్య వైశ్య మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు సత్రసాల ఆదిలక్ష్మి, అధ్యక్షురాలు గీతావాణి, కార్యదర్శి ఎన్ రాజ్యలక్ష్మి, కోశాధికారి సత్రసాల శృతి, పూజా కమిటీ చైర్మన్ సుధారమణ, సభ్యులు రాధ, జయంతి విజయ పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యామందిరం పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ వ్రతాన్ని ఆచరించారు. అనంతరం వ్రత విశిష్ఠతను వేదపండితులు మహిళలకు వివరించారు. మహిళలు ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



పామిడిలో వరలక్ష్మి పూజ చేస్తున్న మహిళలు

గుత్తి: మండలంలోని తొండపాడు గ్రామంలో బొలికొండ రంగనాథస్వామి దేవాలయంలో శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన, పూజలు చేశారు.

ఆసుపత్రిలో భోజన సౌకర్యాన్ని ప్రారంభించిన జేసీ

గుంతకల్లుటౌన్: స్థానిక వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ఇన్‌పెషెంట్లకు భోజన వసతిని జాయింట్ కలెక్టర్ రమామణి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేసీ రమామణి, ఆర్టీఓ మలోల, అడిషినల్ డీఎంహెచ్ఓ అనిల్‌కుమార్, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మా ట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యంతో పాటు, భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారన్నారు. రోగులకు రోజుకు రూ. 40లతో మూడు పూటలు భోజన సౌకర్యాన్ని అందించడానికి ముందుకు వచ్చిన కాంట్రాక్టర్‌ను అభినందిచారు. డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవలు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, 104, ప్రతి నెల 9వ తేదీన గర్భిణులకు 9 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇజంతరకర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కే అపర్ణ, వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వై సత్యనారాయణ, తహసీల్దారు హరిప్రసాద్, ఆసుపత్రి సూపరిటెండెంట్ కమలమ్మ, వైద్యులు మల్లికార్జున రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హరిప్రసాద్, గంగన్న, లలితా, మేర్సి, సూజాత, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కృపాకర్, టీడీపీ నాయకులు గిడ్డయ్య, పవన్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ ఎమ్మార్ టీకా వేయించాలి

ప్రతి చిన్నారికీ ఎమ్మార్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని జాయింట్ కలెక్టర్ రమామణి పేర్కొన్నారు. స్థానిక భాగ్యనగర్‌లోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మీజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ రమామణి, ఆర్డీఓ మలోల హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మీజిల్స్ రూబెల్లా టీకాలను 9 నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు తప్పనిసరిగా వేయించడాన్ని వైద్యులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో అడిషినల్ డీఎంహెచ్ఓ అనిల్‌కుమార్, తహసీల్దార్ హరిప్రసాద్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కమలమ్మ, వైద్యులు రోహినాథ్, గంగన్న, జ్యోతిర్మయి, ఎమ్మార్ జిల్లా చైర్మన్ నాగార్జున, లయన్ క్లబ్ రిజనల్ చైర్మన్ రాము, కార్యదర్శి గోపాలక్రిష్ణ, సభ్యులు వీ ప్రభాకర్, పూర్ణయ్య, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ చిత్ర, హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



రోగులకు భోజనం వడ్డిస్తున్న జేసీ రమామణి

ట్రస్ట్ ద్వారా విస్తృత సేవలు

గుత్తి: పేద ప్రజలకు తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల అధినేత వీకే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ భవనంలో శుక్రవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీని శనివారం ప్రారంభిస్తామన్నారు. ఈ సంస్థ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు వారికి అందేలా పని చేస్తుందన్నారు. ఈ సొసైటీ ప్రారంభానికి నియోజవవర్గ ఎమ్మెల్యేతో పాటు, జిల్లా, స్థానిక అధికారులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ అధ్యక్షుడు హెచ్ఎస్ బాషా, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు సుధాకర్, సహాయ కార్యదర్శి ఇషాక్, కోశాధికారి ఫిరోజ్, పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు పరిశీలించిన జేసీ

గుత్తి: పట్టణంలోని రెవెన్యూ కార్యాలయాన్ని జేసీ రమామణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. రైతు సేవలో రెవె న్యూ శాఖ అనే కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించిన వాటి వివరాలు, వివాదాలు ఉన్న భూముల గురించి తహసీల్దారు విజయకుమారితో ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్డీఓ మలోలా, డిప్యూటీ తహసీల్దారు మునివేలు, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ప్లేట్లు, గ్లాసుల వితరణ

పామిడి: నగర పంచాయతీ పరిధిలోని పీ కొండాపురం 1వ అంగన్‌వాడీ కేంద్రానికి వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి శుక్రవారం ఉదయం ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తోపుదుర్తి రామ్మోహన్‌రెడ్డి, నారాయణ రెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి రికార్డులు తనిఖీ చేసిన ఏపీడీ

వజ్రకరూరు: స్థానిక స్త్రీ శక్తి భవన కార్యాలయంలో ఉపాధి హామీ పనులకు సంబందించి రికార్డులను ఏపీడీ విజయలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి మస్టర్లను, ఎం బుక్‌లు, సెవెన్ రిజిస్టర్లను పరిశీలించారు. మస్టర్ల, ఎంబుక్‌లలో నమోదు చేసిన వివరాల గురించి టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన కేంద్ర బృంద సభ్యులు రికార్డులను తనిఖీ చేయడానికి వస్తున్నారన్నారు. రికార్డులను సరి చూసుకోవాలని సూచించారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు

కూడేరు: మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో మద్దికేర మద్దమ్మ , నాగుల ప్రతిష్ఠ సందర్భంగా రాతిదూలం లాగుడుపోటీలు నిర్వహిం చారు. ఈపోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన ఏడు జతల వృషభాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతి మదిగుబ్బ రాజగోపాల్ వృషభాలు, రెండో బహుమతి గుమ్మేపల్లి శివారెడ్డి వృషభాలు, మదిగుబ్బ రాజన్న వృషభాలు, నాలుగో బహుమతి కుందనకుంట పెదయ్య వృషభాలు గెలుచుకున్నాయి.

బళ్లారి రాఘవ అవార్డు గ్రహీతకు సన్మానం

గుంతకల్లు: బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత, రైల్వే విశ్రాంత ఉద్యోగి జబీవుల్లాను పట్టణానికి చెందిన శ్రీ పరంజ్యోతి నాటక కళా సమితి నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉదయం పట్టణంలోని తిలక్‌నగర్‌లో ఉన్న శ్రీరామభద్ర నిలయం సమావేశ భవనంలో కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పరంధామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గండపెండేర గ్రహీత దాదన చిన్నయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పరంధామయ్య పద్య కుసుమాలు పేరిట పద్య కవితలను జబీవుల్లా కళాసేవపై రచించి చదివి వినిపించి కొనియాడారు. కళాసమితి కార్యదర్శి ఈఓ రాముడు మాట్లాడుతూ సాంఘిక పాత్రల పోషణతో జబీవుల్లా సామాజిక స్పృహ కలిగిన ఏకపాత్రాభినయాలు చేసి రంజింపజేయడమే కాకుండా, ఆలోచింపజేశారని ప్రశంసించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన బళ్లారి రాఘవ అవార్డు జబీవుల్లాకు లభించడం పట్టణ ప్రజలకు గర్వకారణమన్నారు. అనంతరం జబీవుల్లాను శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాకారులు నరసన్న యాదవ్, గాజుల వెంకట రమణప్ప, మార్కండేయులు, రామాంజనేయులు, చిన్న కుళ్లాయప్ప, పులిరాజు, కొనకొండ్ల అంజినప్ప, లక్ష్మీనారాయణ, శ్రీ భారతీ సాహితీ సమితి కార్యదర్శి గంగమ్మ, సభ్యులు రామాంజనేయులు, శివదయాళ్, దాసరి భీమప్ప, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, చిత్రకారులు శ్రీధరన్, జీసీ చంద్రశేఖర్, తదతరులు పాల్గొన్నారు.



జబీవుల్లాను సన్మానిస్తున్న పరంజ్యోతి నాటక కళా సమితి నాయకులు

ఏడీఏ బాధ్యతల స్వీకరణ

ఉరవకొండ: ఉరవకొండ వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకులుగా శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఏడీఏ మోహన్‌విజయ్‌కుమార్ అనంతపురం జేడీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కొన్ని నెలలుగా ఇన్‌చార్జ్ ఏడీఏగా శ్యాంసుందర్‌రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లా కోవెలకుంట్లలో ఏడీఏగా పని చేస్తున్న శ్రీనివాసరెడ్డిని ఉరవకొండ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడు తూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు.

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

లేపాక్షి : జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం శనివారం 11గం టలకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రాంరభమవుతుందని ఎంఈఓ నాగరాజునాయక్ తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి గ్యాస్ సిలెండర్లను ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు తప్పక హాజరు కావాలని సూచించారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి : మండలపరిధిలోని కొండూరువద్ద ప్రభుత్వం చేపట్టిన హంద్రీనీవా కాలువ పనులకు విద్యుత్ సరఫరా ఏర్పాటుచేసే ప్రక్రియలో భాగంగా ఆదివారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఏఈ జ్యోత్స్న తెలిపారు. ఇది గమనించి రైతులు, ప్రజలు సహ కరించాలని ఆమె కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో చిన్నారుల ఆరోగ్యం

హిందూపురం అర్బన్: ఎంఆర్ వ్యాక్సిన్‌తో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్యురాలు పద్మజ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని వాసవి విన్నర్స్ పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు అందించారు. ఒకే టీకాతో రెండు వ్యాధులు నయమవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి చిన్నారిని ఆరోగ్యకరంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రారంభించిందని, బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ టీకా వేయిస్తే దాదాపు రూ. 2వేలు ఖర్చు అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్‌రాజ, కమిటీ అధ్యక్షుడు పీవీకే కుమార్, దాసా సతీష్, అనీల్ కుమార్, దొంతి అశోక్, మధుసూదన్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన



అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

హిందూపురం అర్బన్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలపై దేశవ్యా ప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా హిందూపురంలో శుక్రవారం స్థానిక తపాలా కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కమలేష్ చంద్ర కమిటీ నివేదిక ను వెంటనే అమలు చేయాలని, ఢిల్లీ, మద్రాసు క్యాట్ ప్రిన్సిపాల్ బెంచ్ తీర్పు ప్రకారం పెన్షన్ మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశా రు. జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పని కల్పించాలని, టార్గెట్ల పేరుతో వేధింపు లు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్‌ల సంఘం డివిజన్ అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి శ్రీరాములునాయక్, కోశాధికారి ప్రభాకర్, నరసింహులు, రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు నిబంధనలు తప్పక పాటించాలి

శాంతి సంఘం సమావేశంలో డీఎస్పీ





హాజరైన శాంతి సంఘం సభ్యులు, మాట్లాడుతున్న డీఎస్పీ కరీముల్లా షరీఫ్

హిందూపురం టౌన్: వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసుల నిబంధనలు తప్పక పాటించాలని డీఎస్పీ కరీముల్లా షరీఫ్ సూచించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసే నిర్వాహకులతో శుక్రవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ ఆధ్వర్యంలో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీసు నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఏదైనా జరిగితే కమిటీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు . కార్యక్రమంలో సీఐ మధుభూషణ్, ఎస్ఐ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

20న డీఎస్పీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ఈ నెల 20వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్ తెలిపారు. శుక్రవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం పట్టణంలోని కంచికామాక్షి కళ్యాణమండపంలో డీఆర్‌డీఏ వారి సౌజన్యంతో డీఎస్పీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇది దోహదపడుతుందని టైలరింగ్‌శిక్షణ, కంప్యూటర్ ట్రైనింగ్, మోటార్ రీవైండింగ్, ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్ రిపేరీలు, బ్యూటీషియన్, తదితర వాటిపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

దీనిని హిందూపురం ప్రాం తంలోని యువతియువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమాజసేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకం

హిందూపురం అర్బన్ : సమాజసేవలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల పాత్ర కీలకమని ఎన్ఎస్‌పీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హేమలత పేర్కొ న్నారు. స్థానిక ఎన్ఎస్‌పీఆర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... ఎన్ఎస్ఎస్‌లో చేరిన కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సమాజం మనకు ఏమి ఇచ్చిందనే దానికంటే సమాజానికి మనమేం చేశామన్న ధోరణిలో వారు పయనిస్తున్నారన్నారు. ఇంటి పరిసరాలతో పాటు గ్రామ మంతటినీ పరిశుభ్రంగా ఉం చుకోవాలన్నారు. ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లను నిర్మించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ పోలయ్య, నాగరాజు, నరసింహులు, విద్యార్థులు రోహిణి, శివకుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వామ్మో ఆజాద్ నగర్ డ్రైన్లు

మురుగునీరు వెళ్లే దారేలేదు

హిందూపురం అర్బన్ : పట్టణ పరిధిలోని ఆజాద్‌నగర్ నింకంపల్లి రోడ్డు ప్రాంతంలో డ్రైన్లు నిండిపోయి మురుగు కూపాలుగా మారాయి. దాదాపు ఆరు అడుగుల లోతైన డ్రైన్లనయితే ఏర్పాటు చేశారుకానీ.... మురుగునీరు బయటకు వెళ్లడానికి అవకాశం లేకుండా వాటిని నిర్మించారు. దీంతో మురుగునీరు నిలువ ఉండిపోయి చెత్తాచెదారంతో అవి నిండిపోయాయి. దీంతో వాటికి సమీపంలో పట్టుమని పది నిమిషాలు కూడా నిలబడలేని విధంగా దుర్గంధం వెద జల్లుతున్నాయి. నీరు దిగువ ప్రాంతానికి వెళ్లడానికి వీలులేకపోవడంతో మురికికూపంగా మారి భయంకరంగా దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఆరడుగుల లోతుండటంతో పొరపాటున చిన్నపిల్లలు, పశువులు అందులో పడితే ప్రాణాలు పోవాల్సిందే. ఇటీవల ఈ మురుగునీటికి తోడుగా వర్షాలు కురవడం తో దోమలు, పందుల బెడద తీవ్రమై ఆ ప్రాంత వాసులు అనారోగ్యం బారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు. అధికారులు, నాయకులకు పలుమార్లు విన్నపాలు చేసినా పట్టించుకోకపోవడంపై ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి పూర్తిగా విషమించకముందే చర్యలు చేపట్టకపోతే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. నెలకో మారుకూడా శానిటరీ సిబ్బంది కాలువలు శుభ్రం చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు.



సగం వరకు నిర్మించి వదిలేసిన డ్రైన్



చెత్తాచెదారంతో నిండిపోయిన డ్రైన్


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.286.00, (బైవోల్టీన్) 273.00, గరిష్ఠం(సీబీ)360.00, (బైవోల్టీన్) 451.00, సగటు (సీబీ) 349.00, (బైవోల్టీన్) 378.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం,
లక్ష్మి - లై, **బాలాజీ** - గౌతమ్ నంద

కొడిగెనహళ్లిలో రైతు సదస్సు



కొడిగెనహళ్లి రైతు సదస్సులో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పరిగి: వెబ్‌ల్యాండ్ నవీకరణలో భాగంగా రెవెన్యూ అధికారులు శుక్రవారం కొడిగెనహళ్లి గ్రామంలో రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ క్రిష్టప్ప, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నుంచి వెబ్‌ల్యాండ్‌కు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో వన్‌బీ, పాసుబుక్, అడంగళ్‌లో నమోదు విషయాలను పరిశీలించారు.

చిలమత్తూరు : రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మం డలంలోని ఎస్‌ముద్దిరెడ్డిపల్లిలో రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాల కోసం ఐదుగురు రైతులు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీంసాబ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బిలాల్, వీఆర్ఓ రామాంజనేయులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

లేపాక్షి : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు ఎంపీడీఓ సులోచన పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని చోళసముద్రం, శిరివరం, మైదుగోళం, కోడిపల్లి, మానెంపల్లి, నాయనపల్లి, పులమతి ఏడు గ్రామాల పంచాయతీ సర్పంచులు, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడు పంచాయతీలకు సంబంధించి 3170 మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం కాగా కేవలం 754మాత్రమే పూర్తి అయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఈ మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. అయితే వారు గ్రామంలో అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని, ఇప్పటికైనా అధికారులు స్పం దించి మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, ఇందుకు సర్పంచులు సహకరించాలని తెలిపారు.

పాఠశాలలకు వంటగ్యాస్ కనెక్షన్లు పొందండి : ఎంఈఓ

పరిగి: మండలంలోని అన్ని పాఠశాలలకు వంటగ్యాస్ కనెక్షన్లు పొందేందుకు ప్రభుత్వం అనుమతించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుల పేరు మీద పొందవచ్చని ఎంఈఓ లక్ష్మీదేవి తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు సమీప గ్యాస్ ఏజెన్సీలో సంబంధిత దరఖాస్తు సమర్పించాలన్నారు. రూ. 2237ను ఏజెన్సీకి చెల్లించి కనెక్షన్ పొందవచ్చన్నారు. ఈ సొమ్మును పాఠశాల సాధారణ గ్రాంటు నుంచి తీసుకోవచ్చన్నారు. మండలంలో 61 పాఠశాలలకు గాను ఏపీఆర్ఎస్, ఆదర్శ పాఠశాల, కేజీబీవీలు మినహా 58 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 20లోగా పొందాలన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని శ్రీకంఠపురం మజరా మరువపల్లిలో శుక్రవారం ముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కలియడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ, మంగళవాయిద్యాలతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. మూల విరాట్‌ను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమం చేశారు.


ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ మూలవిరాట్


హోమాల్లో పాల్గొన్న భక్తులు

వైభవంగా ఎల్లమ్మ దేవత జ్యోతుల ఉత్సవం

హిందూపురం రూరల్: మండలంలోని కిరికెర పంచాయతీ కే బసవనపల్లిలో శుక్రవారం యల్లమ్మదేవతకు మంగళవాయిద్యాలతో జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజలతో పాటు లేపాక్షి పంచాయతీ పీ కొత్తపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు. మొదటగా గ్రామంలోని శివాలయంచుట్టూ మహిళలు జ్యోతులతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం గ్రామ వీధుల్లో జ్యోతులను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బాబిరెడ్డి, గోపి, రామచంద్రారెడ్డి, గోపాల్, మంజునాథ్ తదితరులు మాట్లాడుతూ... ఉదయం నుంచే మూల విరాట్‌కు వివిధ అభిషేకాలు, పూజలు, అర్చనలు చేశారు. జ్యోతుల సమర్పణ అనంతరం తీర్థప్రసాద వినియోగంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జల్లయ్య గారి కుటుంబ సభ్యులు ఆలయం నిర్మించారు.


ఎల్లమ్మ దేవత మూలవిరాట్

అలాగే కొటిపి గ్రామంలో వెలసిన చౌడేశ్వరీ మాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


జ్యోతులతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

భారీగా 'నగదు' వదంతులు

హిందూపురం టౌన్: వాహనంలో భారీ మొత్తంలో నగదు తరలిస్తున్నారని శుక్రవారం హిందూపురం ప్రాంతంలో వదంతులు వ్యాపించాయి. దీనిపై స్పందించిన పోలీసులు పలు రహదారుల్లో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా చిలమత్తూరు మండలంలోని కనుమ సమీపంలో భారీ మొత్తంలో కారులో నగదును తరలిస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే అలర్ట్ అయిన డీఎస్పీ కరీముల్లాషరీఫ్, సీఐ రాజగోపాల్‌నాయుడు, మధుభూషణ్ పలు రహదారుల్లో వాహనాలు తనిఖీచేశారు. అయితే ఎలాంటి నగదు పట్టుబడలేదు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన వ్యక్తికి సంబంధించిన సెల్‌నెంబరును ఆరాతీసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇవన్నీ ఒట్టి వదంతులేనని డీఎస్పీ తెలిపారు.

విద్యార్థులకు బ్యాగ్‌లు, అట్టల వితరణ

హిందూపురం అర్బన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్నింటా ముం దుండాలని ట్రెజరీ కార్యాలయ సీనియర్ అకౌంటెంట్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పూలకుంట ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆయన బ్యాగ్‌లు, అట్టలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత సునీత, ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

పరిగి: పాఠశాలల్లో ఇటీవల చిన్నారులకు జ్వరాలు అధికంగా సోకుతుండడంతో శుక్రవారం పరిగిలోని అమర్ విద్యామందిరంలో మండల వైద్యాధికారి ఆదిశేషు వైద్యపరీక్షలు నిర్వహించారు. సాధారణ జ్వరాలు ఉన్నట్లు తెలుసుకుని వారికి మందులు పంపిణీ చేశారు. జ్వరం సోకినప్పుడు ప్రభుత్వ వైద్యుల ద్వారా చికిత్సలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇబ్రహీం పాల్గొన్నారు.

ఎర్ర బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన

హిందూపురం టౌన్: యాజమాన్యం పక్షపాత వైఖరి నశించాలంటూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. శుక్రవారం గేట్‌మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈయూ నాయకుడు నారాయణస్వామి మాట్లాడుతూ డిపోలో డ్రైవర్లకు, ప్రయాణికులకు ఇబ్బందికరమైన సర్వీసులను రద్దు చేయాలని, డ్రైవర్ కండక్టర్ల డ్యూటీ చార్టులను కొత్తగా వేయాలన్నారు. గ్యారేజీలో సూపర్‌వైజర్ల పక్షపాత వైఖరి మానుకోవాలన్నారు. ఏడీసీలను కుదించడం, బదిలీ ఉత్తర్వులు వచ్చి ఆర్నెల్లైనా వారిని రిలీవ్ చేయకపోవడం బాధాకరమన్నారు. బస్సుల కండిషన్ మెరుగు పరచాలని, ఈ నెల 7న ఇచ్చి మెమొరాండంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్ఎంయూ నాయకత్వం తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఈయూ నాయకులు రమణ, జమీర్ బాష, ఇర్షాదుల్లా, ప్రతాప్‌రెడ్డి, రూపేంద్ర, పరీప్, వెంకటేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్‌పై దృష్టి సారించండి : ఏడీఏ

హిందూపురం టౌన్: పంటలు సాగు చేసిన రైతుల పొలాల్లో పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేయించాలని వ్యవసాయశాఖ ఏడీ రవికుమార్ సిబ్బందికి సూచించారు. ఏడీ కార్యాలయంలో శుక్రవారం ఐదు మండలాలకు చెందిన ఏఓలు, ఏఈఓలు, ఎంపీఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ప్రతి రైతుకు సంబంధించి ఈ క్రాప్ చేయించాలని, చంద్రన్న రైతు క్షేత్రాలపై రైతులకు అవగాహన తీసుకురావలని, వందశాతం సబ్సిడీతో అందజేస్తున్న జిప్సంను రైతులు తీసుకెళ్లే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పొలంబడి, పొలం పిలుస్తోంది కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓలు శ్రీలత, సురేంద్రనాయక్, ఏఈఓలు శంకర్‌ప్రసాద్, పుష్పలత, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఏఓ సురేంద్రనాయక్‌ను సన్మానిస్తున్న ఏడీ కుమార్ తదితరులు

అవార్డు గ్రహీతకు సన్మానం

స్వాతంత్ర్యదినోత్సవంగా సందర్భంగా ఉత్తమ అవార్డు పొందిన లేపాక్షి ఏఓ సురేంద్ర నాయక్‌ను ఏడీ రవికుమార్, ఏఓలు, ఏఈఓలు ఘనంగా సత్కరించారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలించిన పీఆర్‌డీఈ

తనకల్లు : మండల పరిధిలోని చెండ్రాయునిపల్లిలో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను పీఆర్‌డీఈ రామచంద్రనాయక్ శుక్రవారం పరిశీలించారు. ఎస్‌డీపీ కింద రూ. 4.50 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం పనులను చేపట్టినట్లు తెలిపారు. తప్పని సరిగా వైబ్రేషన్ మిషన్ ఉపయోగించాలని సూచించారు. ఇసుక, కంకర నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నాగమల్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాసం లేక తగ్గుతున్న పాల ఉత్పత్తి


నీరు లేక ఎండిపోయిన పశుగ్రాసం


గ్రాసం లేక బక్కచిక్కిన పాడి ఆవులు


ట్రాక్టర్‌లో పశుగ్రాసం తీసుకెళ్తున్న దృశ్యం

అప్పుల ఊబిలో పాడి రైతులు

తలుపుల : వరుస కరువుతో పశుగ్రాసం దొరక్క పాడి పశువులు బక్కచిక్కిపోతున్నాయి. దీంతో పాల దిగుబడి లేక వాటి యజమానులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఒకొక్క పాడి పశువు కొనుగోలుకు రూ. 50వేల నుంచి రూ. 70 వేలు వ్యయం చేయాల్సి వస్తోంది. పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నట్లు పాడి రైతులు తెలిపారు. ప్రస్తుతం పాడి పశువులకు ఒక్కరోజు అందించాల్సిన పశు గ్రాసం, దాణా ఖర్చులో కేవలం 60శాతం మాత్రమే పాలద్వారా వస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 40శాతం నష్టపోతున్నట్లు తెలుపుతున్నారు. దీంతో వేరుశనగ పంట రైతులతో పాటు పాడి రైతులు కూడా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్లు వాపోతున్నారు. ప్రభుత్వం పాడి రైతులకు 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస జొన్నలు, సైలేజ్ గడ్డి, దాణా పంపిణీ చేస్తున్నా.. అవి ఏపాటికి సరిపోక పోవడంతో వేలాది రూపాయలు ఖర్చు చేసి పశుగ్రాసాన్ని కొనుగోలు చేస్తున్నారు. తలుపుల మండలంలో పాడి పశువులు (ఆవులు , గేదెలు) సుమారుగా 19300 ఉన్నాయి. అందులో ప్రస్తుతం పాలు ఇస్తున్నవి 12250 పశువులు ఉన్నట్లు తెలుస్తోంది. వర్షాభావంతో పశుగ్రాసం లేక పాడి ఆవులు బక్కచిక్కిపోతున్నాయి. మరి కొందరు పశుగ్రాసం కొనుగోలు చేయలేక పశువులను విక్రయిస్తున్నారు. ఒక ట్రాక్టర్ వేరుశనగ పొట్టుకు రూ. 15,000, ట్రాక్టర్ వరిగడ్డికి రూ. 8,000 వ్యయం చేయాల్సి వస్తోంది. కడప జిల్లాలోని పాపాగ్ని పరివాహక ప్రాంతమైన చక్రాయపేట, లక్కిరెడ్డిపల్లి, గండి, వేంపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లి పశుగ్రాసం కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవడానికి ఉచితంగా పశుగ్రాసాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. అలాగే పాడి పశువులను కొనుగోలు చేసిన తర్వాత ఇన్సూరెన్స్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు.

ఉచితంగా పశుగ్రాసం ఇవ్వాలి



కరువుతో పంటలు వదిలేసి, అప్పులు చేసి పాడి పశువులను కొనుగోలు చేశాం. బ్యాంక్‌లు పశువుల కొనుగోలుకు లోన్‌లు మంజూరు చేసి ఆదుకోవాలి. నేను రూ. 2.80 లక్షలు వ్యయం చేసి చిత్తూరు జిల్లా నుంచి నాలుగు జెర్సీ ఆవుల తెచ్చాను, బోరులో నీళ్లు ఉండటంతో రెండు ఎకరాల్లో గడ్డివిత్తనాలు వేశా. సంవత్సరం పాటు మంచి లాభాలు వచ్చాయి. అయితే ఈ యేడు బోరులో నీరు అడుగంటి, పశుగ్రాసం ఎండిపోయింది. పశువులకు గడ్డి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నాను. ప్రభుత్వం ఉచితంగా పశుగ్రాసం అందించాలి.

- అమరావతి, మహిళా పాడి రైతు, ఉబ్బరవాండ్లపల్లి

పాల దిగుబడి తగ్గిపోయింది



మా ఊరులో అందరూ పాడి పశువులతో జీవనం సాగిస్తున్నారు. నేను కూడా మూడేళ్ల నుంచి ఆవులను తెచ్చుకుని వాటి పాల నమ్మి పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఈ యేడు బోరుబావుల్లో నీరు ఇంకిపోవడంతో నాలుగు ఎకరాల్లో ఉన్న పశుగ్రాసం ఎండిపోయింది. పశుగ్రాసం సరైన సమయంలో ఇవ్వక పోవడంతో పాల దిగుబడి తగ్గిపోయింది. పిల్లలను చదివించలేక పోతున్నాను. పశువుల కొనుగోలుకు వెచ్చించిన రూ. 2.20 లక్షలు అప్పు అలాగే నిలిచిపోయాయి. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవాలి.

- నారాయణస్వామి, పాడి రైతు, ఉబ్బరవాండ్లపల్లి

సబ్సిడీతో విత్తనజొన్నలు, దాణా అందించాం

మండలంలోని తలుపుల, పెద్దన్నవారిపల్లి, సిద్దుగూరుపల్లిల్లో వైద్యశాల పరిధిలో 19 వేలు పాడి పశువులు ఉన్నాయి. వీరికి 75 శాతం సబ్సిడీతో పశుగ్రాసం పెంపకానికి పది టన్నుల జొన్నలు, 180 టన్నుల దాణా అందించాం. సబ్సిడీతో ఆర్డీటీ, ప్రభుత్వం ఆధ్వర్యంలో 195 టన్నులు సైలేజ్ గడ్డిని అందించాం. పశుగ్రాసం పెంపకం పథకం కింద మండలంలో బోర్లు ఉన్న పాడి రైతులను 167 మందిని ఎంపిక చేసి 185 ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. ఆ రైతుకు ఏడాది ఖర్చులకు రూ. 25 వేలు ఇస్తాం.

- సుబ్బరాయుడు, ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి తలుపుల

తక్కువ పరిహారం జమపై రైతుల ఆందోళన

- కదిరి ఏడీ, ఆర్‌ఎంకు ఫిర్యాదు

నల్లచెరువు : వరుస కరువు కాటకాలతో అల్లాడుతున్న రైతన్నలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2015-16 సంవత్సరానికి వాతావరణ బీమా మంజూరు చేసింది. నల్లచెరువు మండలానికి హెక్టార్‌కు 12,634 మంజూరు చేసింది. రైతులకు మాత్రం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ వారు హెక్టార్‌కు రూ. 4,125 మాత్రమే జమ చేస్తున్నారు. ఈ విషయం పై స్థానిక టీడీపీ నాయకులు, మాజీ సర్పంచు రాజశేఖర్, అశ్వత్థనాయుడు, నాగరాజులు కదిరి ఏడీ రామసురేష్‌బాబు, ఏపీజీబీ ఆర్‌ఎం శ్రీరంగన్నకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. రైతులకు తక్కు వ పరిహారంపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ విషయం పై అధికారులు స్పందించక పోతే మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

తనకల్లు : మండల పరిధిలోని మండ్లిపల్లికి చెందిన సుజాత అనే మహిళ రెండేళ్ల లాంబర్ స్పాండీలోసిస్ అనే వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితికి చేరుకుంది. ఈ కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న ఆమె పరిస్థితిని గమనించిన సాదీ సంస్థ ప్రతినిధి పార్వతి ఈ విషయాన్ని సంస్థ దృష్టికి తీసుకెళ్లింది. దీంతో స్పందించిన సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ రూడీత్ వ్యక్తిగతంగా రూ. 10 వేలు చేసే అధునాతనమైన చక్రాల కుర్చీని సుజాతకు శుక్రవారం గ్రామానికి వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి వెంకటరత్నం, సాదీసంస్థ పీఎం రవీంద్ర, పీఓ సుధాకర్, ఆర్డీటీ ప్రతినిధి అనిత, పార్వతి, మండ్లిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. తన సమస్యను గుర్తించి చక్రా ల కుర్చీని అందజేసినందుకు సుజాత కృతజ్ఞతలు తెలిపారు.


సాదీ సంస్థ ఆధ్వర్యంలో అధునాతన చక్రాల కుర్చీని అందిస్తున్న దృశ్యం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...

కదిరిఅర్బన్ : వికలాంగ పేద విద్యార్థికి స్థానిక రోటరీ క్లబ్ తన వంతు చేయూతనందించింది. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంట ర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న తీర్థప్రసాద్‌కు శుక్రవారం రోటరీ క్లబ్ సభ్యుడు పీ హర్షవర్ధన్ మూడు చక్రాల సైకిల్‌ను పంపిణీ చేశారు. ఆ విద్యార్థి విద్యాపరమైన ఖర్చులను రోటరీక్లబ్ భరిస్తుందని క్లబ్ అధ్యక్షుడు ఎంఎస్ ప్రశాంత్ తెలిపారు. అలాగే ఆ విద్యార్థికి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అనీల్ కుమార్‌రెడ్డి, సభ్యులు సోమశే ఖర్, డాక్టర్ మదన్‌కుమార్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.


రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగ విద్యార్థికి...

లోకల్ గైడ్

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.20, టమోటా 45, బెండ 42, బీరకాయ 22, కాకరకాయ 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 35, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 30

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,**వేమల** - ఫిదా , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా శనివారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

మరుగుదొడ్లను నాణ్యంగా నిర్మించుకోవాలి : ఎంపీడీఓ

తలుపుల : స్వచ్ఛ భారత్ కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్ధిదారులు నాణ్యంగా నిర్మించుకోవాలని ఎంపీడీఓ కే పోలప్ప పేర్కొన్నారు. మండలపరిధిలోని బట్రేపల్లి దళితవాడలో శుక్రవారం వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆయన మార్కింగ్ ఇచ్చారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి ఒకొక్క మరుగుదొడ్డికి రూ. 15 వేలు చొప్పున ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. బట్రేపల్లి పంచాయతీకి 233 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చందన, సర్పంచు రత్నమ య్య, జన్మభూమి కమిటీ సభ్యుడు సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండలంలోని రామప్పకుంటతాండాలో శుక్రవారం ఎంపీడీఓ రమేష్‌బాబు, ఈఓఆర్‌డీ ఆదినారాయణలు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. వెంటనే ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లు పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం ఒకొక్క మరుగుదొడ్డు నిర్మాణానికి రూ. 15 వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బులు ఇవ్వాలి'

తలుపుల : 2016 ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ సొమ్మును వారి ఖాతాలలో జమ చేసి ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో స్థానిక ఆంధ్రా బ్యాంక్ వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట సాగు కోసం అప్పులు చేసి నష్టపోయా రని ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్మును బ్యాంక్‌లలో జమ అయిన రైతులకు ఇవ్వక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతుల ఖాతాలలో జమ చేసి డబ్బులు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మండల కార్యదర్శి ఎల్‌వీ రమణ, ఈశ్వరయ్య, సిద్దయ్య, రమేష్‌బాబు, కొండయ్య, హసన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్‌ల్లో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

తలుపుల : మండలంలోని తొమ్మిది కాంప్లెక్స్‌ల పరిధిలోని ఉపాధ్యాయులకు ఈ నెల 21 వ తేదీ నుంచి 23 వరకు తెలుగు, లెక్కలు, సోషియల్ సబ్జెక్టులపై టెలీకాన్ఫరెన్స్ ఉన్నట్లు ఎంఈఓ వెంకటరాముడు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 21, 22వ తేదీలలో, స్కూల్ అసిస్టెంట్లకు 23న టెలీకాన్ఫరెన్స్ ఉన్నట్లు తెలిపారు.

నేటి నుంచి బ్లూమూన్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి టెన్నీకాయిట్ పోటీలు

కదిరిఅర్బన్ : స్థానిక బ్లూమూన్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో అండర్ - 14 రాష్ట్ర స్థాయి జూనియర్ బాల, బాలికల టెన్నీకాయిట్ క్రీడా పోటీలు శనివారం నుంచి సోమవారం వరకు నిర్వహిస్తున్న ట్లు హైస్కూల్ చైర్మన్ శివశంకర్ తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి క్రీడా కారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

చరిత్ర చాలా విలువైనది

కదిరిఅర్బన్ : చరిత్ర చాలా విలువైనదని ఎస్‌టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులనాయుడు పేర్కొన్నా రు. స్థానిక ఎస్‌టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ క ళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'లోహయుగం - ఇనుము ప్రా ధాన్యత' అనే అంశంపై ప్రత్యేక సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్కేయూ చరిత్ర విభాగాధిపతి డాక్టర్ వీ రాజ్‌మహమ్మద్, అనంతపురం ఆర్ట్స్ కళాశాల చరిత్ర విభాగం నుంచి డాక్టర్ కరణం సుధాకర్ హాజరయ్యారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి : ఎంపీడీఓ

నంబులపూలకుంట : మండలంలోని 13 పంచాయతీల పరిధిలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ యోగీశ్వరరెడ్డి తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నీటి ట్యాంకులు శుభ్రం చేసి, మంచినీరు సరఫరా చేయాలన్నారు. వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలన్నారు. వీధి దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కమలాబాయి, సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.

జీడీఎస్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



పోస్టాఫీసు వద్ద ధర్నా చేస్తున్న తపాలా ఉద్యోగులు

తలుపుల : గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక పోస్టాఫీసు వద్ద ఉద్యోగులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడో వేతన సంఘం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ,తపాలాశాఖలో జీడీఎస్‌ల పై వివక్ష విడనాడాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని, ఉద్యోగ భద్రత కల్పించాలనే పలు డిమాండ్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్‌ల సంఘం హిందూపురం డివిజన్ అధ్యక్షుడు నరసింహులు, స్థానిక తపాలా ఉద్యోగులు చంద్రానాయక్, సూరి, మహబూబ్‌బాషా, బాషా, దామోదర్, రాజు, రమేష్, సాంబశివ, సాలేహా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

నల్లచెరువు : మండలంలోని చెవిటివారిపల్లి, తవళంమర్రి, దిగువపల్లి, బండ్రేపల్లి, తూపల్లి, తెల్లగుట్టపల్లి, కడపలవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఎంఈఓ తిరుపాల్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠ శాలల్లో రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తూపల్లి , బండ్రే పల్లి , తెల్లగుట్టపల్లి పాఠశాలల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించక పోవడం పై ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృత మైతే చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా చూడాలని ఏజన్సీలకు సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న కోడిగుడ్లు వారంలో మూడు రోజులు విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ వెంట సీఆర్‌పీలు పాల్గొన్నారు.

రైతుసేవలో రెవెన్యూశాఖ

నల్లచెరువు : మండలంలోని ఉబిచెర్ల గ్రామంలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని తహసీల్దార్ ఏ కళావతి అధ్యక్షతన నిర్వహించారు. రైతుల నుంచి ఎనిమిది ఫిర్యాదులు అందాయని చిన్న, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు దివ్య, సూరన్న, వీఆర్‌ఓ నారాయణరెడ్డి, సర్వేయర్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండలంలోని ఈతోడు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సదస్సును తహసీల్దార్ లక్ష్మీనాయక్ నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులు తమకు అడంగల్ కరెక్షన్ చేపట్టాలని వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్ఐ మహబూబ్‌బాషా, వీఆర్ఓ నాగప్ప, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వనాథరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలపాటిదిన్నెలో ప్రత్యేక పూజలు

శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా భారీ ఏర్పాట్లు

కదిరి / నల్లచెరువు : కదిరి ప్రాంతంలో ప్రసిద్ధి గాంచిన నల్లచెరువు మండలంలోని పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకుని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, పుష్పాలతో అలంకరణ చేసి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. శ్రావణమాసం ఆరంభం అయినప్పటి నుంచి ప్రతి శనివారం పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. గత మూడు శనివారాలు ఆలయం వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శాంతి సేవాసమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున శివలింగాలు ఏర్పాటు చేసి, గంగాజలం ప్రవహించే విధంగా ఏర్పాటు చేసి భక్తులకు కనువిందు చేశారు. శనివారం కదిరి ప్రాంతంలోని గ్రామాల్లో కనువిందు చేసే చక్కభజన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పడుచూరి నాగేష్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు రామనాథ్, వనం గంగిరెడ్డి తెలిపారు. మొలకలచెరువుకు చెందిన జనార్దన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ముందు జాగ్రత్తగా భక్తుల కోసం భారీ క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

పాలపాటిదిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకునే భక్తుల కోసం శనివారం కదిరి నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఆ ప్రాంతాల్లో ఆటోల వల్ల ప్రమాదాలు జరుగుతుండటంతో... ప్రతి 20 నిమిషాలకు కదిరి డిపో నుంచి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సూర్యనారాయణ , డిపో కార్యాలయ సూపరింటెండెంట్ హరిమోహన్ తెలిపారు. గత మూడు శనివారాల్లో నూ ఆర్టీసీ బస్సులు నడిపామని తెలిపారు.

చిన్నారులను పట్టి పీడిస్తున్న విషజ్వరాలు

కదిరిటౌన్ : పట్టణంలో చాలా మంది చిన్నారులు మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలతో బాధపడుతున్నారు. ప్రతి రోజూ కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 10 నుంచి 15 మంది వైద్య చికిత్సల కోసం అడ్మిట్ అవుతున్నారు. దీంతో ఆసుపత్రిలో ఒక వార్డును చిన్నారులకు కేటాయించారు. పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డులో నివాసం ఉంటూ 6 వ తరగతి చదువుతున్న విద్యార్థి సంతోష్, కుమ్మరవాండ్లపల్లికి చెందిన 3 వ తరగతి విద్యార్థి వెంకటప్రసాద్, చౌటవాండ్లపల్లికి చెందిన నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థి చందు, గోరంట్లకు చెందిన 3 వ తరగతి విద్యార్థి ఉదయ్ విషజ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యాధికారులు స్పందించి విషజ్వరాలు ప్రబలకుండా పట్టణంలో పారిశుధ్యం మెరుగు, దోమల నివారణపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఆసుపత్రిలో జ్వరాలతో బాధపడుతున్న చిన్నారులు

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

కదిరిరూరల్ : ఈ నెల 1 న అదృశ్యమైన బాలిక ఆచూకీని కనుగొన్న రూరల్ పోలీసులు ఆ బాలికను తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. కదిరి రూరల్ మండలం కాలేడ్డిపల్లితండాకు చెందిన బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే బాలిక తిరుపతిలోని బంధువుల ఇంట్లో ఉన్నట్లు తెలడంతో ఏఎస్ఐ రాము, హెడ్‌కానిస్టేబుల్ ఆదినారాయణ, మహిళా కానిస్టేబుల్ సౌభాగ్య బాలికను రప్పిం చారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మహిళా శిశుసంక్షేమ అధికారుల ఎదుట హాజరు పరిచారు. తాను తల్లిదండ్రుల వద్దకు వెళ్తానని బాలిక చెప్పడంతో తల్లిదండ్రులకు అప్పగించారు.

వాసవీ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు



ప్రత్యేక అలంకరణలో కన్యకాపరమేశ్వరి

కదిరిటౌన్ : పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వ హించారు. నాలుగో శుక్రవారం కావడంతో అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్యకాపరమేశ్వరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పని సరి '

నల్లచెరువు : మండలంలో అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుస్టేషన్‌లో అనుమతులు పొందాలని ఎస్ఐ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. అలాగే ప్రతి విగ్రహానికి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ విగ్రహం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఉత్సవ కమిటీ బాధ్యత వహించాలన్నారు.


కిరోసిన్ దీపం వెలిగించబోయి గాయపడ్డ మహిళ

తనకల్లు : మండలంలోని కోటూరుకు చెందిన భవానీ శుక్రవారం సాయంత్రం ఇంట్లో విద్యుత్ లేక పోవడంతో కిరోసిన్ దీపం వెలిగించింది. అందులో కిరోసిన్ అయిపోయి ఉండటంతో డబ్బాలో నుంచి దీపంలోకి కిరోసిన్ వేస్తుండగా ప్రమాదవశాత్తూ కాలి గాయాలపాలైంది. ఆమెను కుటుంబ సభ్యులు, బంధువులు తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించారు. ప్రథమ చికిత్సలు నిర్వహించిన వైద్యాధికారులు మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని ధ్రువీకరించుకోవడానికి తనకల్లు పోలీసులను ఆంధ్రజ్యోతి సంప్రదించగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

తలుపుల : మండలంలోని గుండువారిపల్లికి చెందిన నరసింహులు శుక్రవారం తలుపుల బస్టాండ్ ప్రాంతంలో క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్పృహతప్పి పడిపోయిన నరసింహులను చుట్టుపక్కల వారు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. తలుపుల మండలంలో 12 సంవత్సరాల నుంచి 11 మంది గోపాలమిత్రలుగా పనిచేస్తుండే వారు. వారిని ఏడాది క్రితం ప్రభుత్వం తొలగించింది. మళ్ళీ గోపాల మిత్రలను కొనసాగించాలని ఆందోళన చేస్తున్నారు. గురువారం అనంతపురంలో కొత్తగా గోపాలమిత్రలను ప్రభుత్వం నియమించినట్లు, అయితే తనను కొనసాగించలేదని నరసింహులు శుక్రవారం క్రిమిసంహార మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు.









అంకిత భావంతో పనిచేసేవారికి సమాజంలో గుర్తింపు

మడకశిర రూరల్: అంకిత భావంతో పనిచేసేవారికే గుర్తింపు లభిస్తుందని హెచ్ఎం రామచంద్రప్ప తెలిపారు. శుక్రవారం రేకులకుంట ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన పది మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ వృత్తిలో అంకిత భావంతో పనిచేసేవారందరికి ఎక్కడ పనిచేస్తున్నా గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం వారికి పూల మాలలు వేసి , శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు దత్తాత్రేయ, మహాలింగప్ప, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరుమారెమ్మ దేవతకు విశేష పూజలు


దేవతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మడకశిర అర్బన్: శ్రావణమాస చివరి శుక్రవారం పట్టణంలోని కోటలో వెలసిన ఊరుమారెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. పూజామ్మదేవి, వడిసలమ్మ, కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేపు వైద్య శిబిరం ఏర్పాటు

అమరాపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఈనెల 20న ఆరోగ్యమైత్రి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బసవరాజు, శ్రీనివాసమూర్తిలు శుక్రవారం తెలిపారు. ఈ వైద్యశిబిరానికి ప్రముఖ వైద్య నిపుణులు హిందూపురం పట్టణానికి సాయినేత్రాలయం డాక్టర్ జింకక్రిష్ణమోహన్, డాక్టర్ వెంకట్రామనాయక్‌లు పాల్గొని వైద్య చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

చంద్రన్న బీమా ఓ వరం


చంద్రన్నబీమా అందజేస్తున్న నాయకులు

మడకశిర టౌన్: చంద్రన్నబీమా పేదలకు వరమని, ఎంతో మంది కుటుంబాల్లో వెలుగునింపుతోందని టీడీపీ పట్టణాధ్యక్షుడు మనోహర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడవ వార్డులో లక్ష్మమ్మ గుండెపోటుతో మరణించింది. దీంతో తక్షణసాయంగా రూ.5వేలను భర్త ఎర్రిస్వామికి అందజేశారు. చంద్రన్న బీమాపై మరింత అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా వెలుగు సిబ్బంది శారద తదితరులు ఉన్నారు.

21న జయంత్యుత్సవాలు

రొళ్ల: మండలంలోని కొడగార్లగుట్ట గ్రామ సమీపంలో వెలసిన బసవేశ్వర స్వామి జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

మోటారు చోరీ

మడకశిర రూరల్: కదిరేపల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మీనరసప్ప వ్యవసాయ బోరుకు సంబంధించిన మోటారు, వంద మీటర్ల వైరు, రెండు టార్పాలిన్‌లు గురువారం రాత్రి చోరీకి గురైనట్లు బాధిత రైతు లక్ష్మీనరసప్ప తెలిపాడు. రూ.7వేలకు పైగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

ఆదర్శ పాఠశాల హాస్టల్ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఈరన్న


ఆదర్శపాఠశాల హాస్టల్‌భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న

అమరాపురం: తెలుగుదేశం ప్రభుత్వ హయంలోనే విద్యకు పెద్దపీటవేయడం జరిగిందని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హలుకూరు గ్రామ సమీపంలోని ఆదర్శ పాఠశాల హాస్టల్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశం స్థానిక సర్పంచు నాగమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో అందిస్తున్న విద్యను దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అందించాలన్న సంకల్పంతో విద్యాభివృద్ధి కోసం కోట్లాదిరూ పాయలు ఖర్చు చేస్తోందన్నారు. మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల భవనాన్ని రూ.1.50 కోట్లతో అన్ని హంగులతో నిర్మించడం జరిగిందన్నారు.

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజునాథ్ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో చెట్లు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగవేణిరామలింగేశ్వరప్ప, జడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ క్రిష్ణమూర్తి, సర్పంచులు శకునప్ప, మండల కన్వీనర్ శివ రుద్రప్ప, వైస్ ఎంపీపీ గోవిందరాయ, మాజీ మైనారిటీ సెల్ జిల్లాకార్యదర్శి హుస్సేన్ పీరా, జిల్లా రైతు ఆత్మకమిటీ చైర్మన్ ఉగ్రనరసింహ, ఎంపీటీసీలు దీప్తిశివకుమార్, రంగమ్మ హనుమంతరాయ, స్థానిక నాయకులు దాదాపీర్, క్రిష్ణ మూర్తి, దనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దోమ తెరల పంపిణీ


విద్యార్థులకు దోమతెరలు, క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎస్ఐ రాంబాబు

అగళి: విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎస్ఐ రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని మధూడి గ్రామంలోని బీసీహాస్టల్‌ను, అగళి ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం మధూడి బీసీ హాస్టల్‌ను సందర్శించి కనీససౌకర్యాలపై విద్యార్థులు, వార్డెన్ నాగరాజుతో సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ చేశారు. అదేవిధంగా సీలింగ్‌ఫ్యాన్లు, క్రీడా సామగ్రిని కూడా అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. హాస్టల్‌లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సత్వరమే తనవంతుగా పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ యువసేనా నాయకుడు ఉమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కలిసివస్తే అసెంబ్లీ ఎదుట కూర్చుందాం

ధర్నా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే


ఎమ్మెల్యే తిమ్మరాయప్పకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పావగడ: భద్రనీటి కోసం తాలూకా రైతు సంఘం ఆధ్వర్యంలో గత 11 రోజుల నుంచి చేపట్టిన ధర్నా శిబిరాన్ని మధుగిరి ఏసీ వెంకటేశయ్య, ఎమ్మెల్యే తిమ్మరాయప్పలు శుక్రవారం సందర్శించారు. తాలూకా రైతు సంఘం స్వచ్ఛంద సేవా సంస్థలు భద్రనీటి సమస్యపై వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం ఏసీ మాట్లాడుతూ తాము ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

ఎమ్మెల్యే తిమ్మరాయప్ప మాట్లాడుతూ ప్రస్తుతం తాలూకా స్థాయిలో చేపట్టిన ధర్నాకు ప్రభుత్వం స్పందించడం లేదని, పావగడ రైతు సంఘం నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసివస్తే అసెంబ్లీ ముందు ధర్నాచేపట్టేందుకు తాను కూడా సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. అయితే తాలూకా భద్రనీరు తరలింపుపై ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకునేంత వరకు ధర్నా విరమించబోమని వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, జేడీఎస్ నాయకులు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న కూరగాయల ధరలు

ఏమీ కొనలేమంటున్న జనం



అమరాపురం: మండల కేంద్రంలోని కూరగాయల సంత మార్కెట్‌లో శుక్రవారం ధరలు భగ్గుమన్నాయి. సామాన్య ప్రజలు వాటిని కొనేందుకు ఇబ్బందులుపడ్డారు. కిలో టమోటా ధర రూ.40లు, బీన్స్ రూ.60, బెండ రూ.40లు, బంగాళదుంపలు రూ.40లు, మిర్చి రూ.60లు ధరలు పలికాయి. ధరలు అధికంగా ఉండడంతో కిలో కొనేవారు అరకిలోతో సరిపెట్టుకో వాల్సి వచ్చింది. సామాన్య ప్రజలు ఏమీ కొనలేని స్థితిలో ఉన్నట్లు మహిళలు గౌరమ్మ, రత్నమ్మ, భాగ్యమ్మ, చంద్రశేఖర్, శాంతరాజులు పేర్కొన్నారు. వర్షాభావం, బావులు బోర్లలో ఉన్న అరకొర నీటికి అర కొరగా కూరగాయలు పండడంతోనే ధరలు విపరీతంగా పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం

అగళి: అగళి ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. కొన్నేళ్లుగా పాఠశాలలో తాగునీటి సమస్య నెలకొంది. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి ఎంఈఓ, ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. స్పందించిన ఎస్ఎస్ఏ అధికారులు దాదాపు రూ.80వేలు నిధులు మంజూరుచేశారు. ఈ నిధులతో తాగునీటి సిస్టన్ ఏర్పాటుచేసి, ట్యాప్‌లు బిగించి ఎట్టకేలకు తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఎస్ఎస్ఏ ఇంజనీరు నితీష్ చొరవతో సమస్య పరిష్కారమయింది. శుక్రవారం పాఠశాలకు నీరందించారు. హెచ్ఎం మధూడప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

బోరుబావుల పూడ్చివేత


అగ్రంపల్లి వద్ద బోరు బావిని పూడుస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మడకశిర రూరల్: ప్రమాదాలు పొంచి ఉన్న బోరుబావులను పూడ్చేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్‌శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో మూయని బోరుబావులు అన్న కథనం ప్రచురితం అయింది. దీంతో అధికారులు స్పందించారు. మడకశిర మండలంలో 10 బోరుబావులు తెరచుకుని ఉండగా శుక్రవారం రెవెన్యూ అధికారులతో పాటు ఆర్‌డబ్ల్యుఎస్, గ్రామకార్యదర్శులు సంయుక్తంగా వాటిని పూడ్చివేశారు. మరెక్కడైనా బోర్లు ఉంటే ఆర్‌డబ్ల్యుఎస్, పోలీసులకు సమాచారం అందిస్తే పూడ్చేందుకు చర్యలు చేపడతామని ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

పరిహారం అధికంగా అందించాలి

మడకశిర రూరల్: రైల్వేలైన్ కోసం భూములు కోల్పోయే రైతులకు అధిక మొత్తంలో పరిహారం చెల్లించాలని హరేసముద్రం గ్రామానికిచెందిన అశ్వత్థామప్ప, లక్ష్మీనారాయణ, రామప్పలు డిమాండ్ చేశారు. శుక్రవారం భూ సేకరణలో భాగంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ విషయమై తహసీల్దార్ హరిలాల్‌నాయక్ మాట్లాడుతూ రైతుల అధిక పరిహారం విషయమై ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ గ్రామ సభలలో సర్వేయర్ బాల గంగయ్య, వీఆర్ఓ శివారెడ్డి , రైతులు తదితరులుపాల్గొన్నారు.

నేడు అన్నదానం ఏర్పాటు

మడకశిర అర్బన్: మండలంలోని రాళ్లపల్లి రోడ్డు కొత్తపల్లి వంక వద్ద వెలసిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద రాళ్లపల్లి ఆటోయూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆటోడ్రైవర్లు తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకో కూడదన్న ఉద్దేశంతో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకుని ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

అగళి: ద్విచక్రవాహనదారులు, ఆటోడ్రైవర్లు, వివిధ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ రాంబాబు తెలిపారు. మండలంలోని మధూడి - రొళ్ల రహదారిలో శుక్రవారం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పని సరిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. ఆటోల డ్రైవర్లు సామర్థ్యానికి మించి ప్రయాణీకులను తరలించకూడదని సూచించారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

నగదు చేతికందడంతో రైతుల్లో హర్షం


గోరంట్ల రూరల్ : పంట బీమా మొత్తం స్టేట్ బ్యాంక్ మేనేజర్ శుక్రవారం రైతుల ఖాతాలో జమ చేయడంతో వారు హర్షం వ్యక్తంచేశారు. బీమా మొత్తాన్ని పంట రుణానికి జమచేసుకోవడంతోపాటు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్ ప్రీమియం పట్టుకుంటుండటంతో గురువారం రైతులు బ్యాంక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. మండల వ్యాప్తంగా 2961మంది రైతులకు పంటల బీమా కింద ఎస్‌బిఐకు రూ.6కోట్లు మంజూరైంది. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు ఇచ్చిన హామీ మేరకు రైతుల వ్యక్తిగత ఖాతాలోకి శుక్రవారం జమ చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

తెరిచిఉన్న బోరుబావుల మూసివేత

సోమందేపల్లి : మండల వ్యాప్తంగా తెరిచి ఉన్న బోరుబావులను మూసేందుకు చర్య లు చేపట్టారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయ రామప్ప ఆదేశాల మేరకు శుక్రవారం వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు మండల వ్యాప్తంగా తెరి చిన బోరుబావులను గుర్తించారు. చర్యలు చేపట్టారు. వీఆర్‌ఓ రామాంజినేయులు మూసివేయించారు.

పెనుకొండ టౌన్ : పెనుకొండ మండలంలో నోరు తెరిచిన బోరుబావులను మూసివేసే దిశలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదురుగా తెరిచి ఉన్న బోరుబావిని ఎస్‌ఐ జనార్దన్ మూసివేశారు.

వైద్యాధికారిగా కావ్య



సోమందేపల్లి : స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారిగా డా.కావ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న గిరిధర్ ఇటీవల బదిలీ అయ్యారు. దీంతో గత నాలుగు నెలలుగా రెగ్యులర్ వైద్యాధికారి లేక రోగులు నానా ఇబ్బందులు పడుతుండేవారు. డా.కావ్యను చిత్తూరు జిల్లా పుంగనూరు నుంచి ఇక్కడికి బదిలీ చేసినట్లు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఆమె సీహెచ్‌ఓ వన్నప్పతో కలిసి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు సిబ్బంది వివరాలు అడిగి తెలుసు కున్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

పెనుకొండ : స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమవళిపై శుక్రవారం ఎస్‌ఐ అవగాహన కల్పించారు. విద్యార్థులు ద్విచక్రవాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడ రాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. వాహనాల్లో ప్రయాణించే సమయంలో హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగించుకోవాలన్నారు.

నేడు వరుణయాగం

గోరంట్ల రూరల్: మండలంలోని బూడిద గడ్డపల్లి షిర్డీసాయిబాబా ఆలయంలో శనివారం వరుణయాగంతోపాటు వివిధ రకాల హోమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ వ్యవస్థాపకులు సాయిప్రసాద్ ఆధ్వర్యంలో 9మంది రుత్వికులచే హోమాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు నారాయణానందచార్ తెలిపారు. ఉదయం 7.30కు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు.

వేణుగోపాలస్వామి ఉత్సవాలు ప్రారంభం

రొద్దం : శ్రావణమాసం పురస్కరించుకుని శ్యాంపురం గుట్టల్లో వెలసిన వేణుగోపాలస్వామి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం గంగపూజ, గణపతిపూజ, గోపూజ, దేవనాంది, రక్షా బంధన్, కళశస్థాపన నిర్వహించారు. సాయంత్రం వేదపారాయణం, అష్టావధాన సేవ, మహామంగళహారతి నిర్వహించి తీర్థప్రసాదాలు వినియోగించారు. ఈ కార్యక్రమంలో శ్యాపురం, కోగిర, కంబాలపల్లి, బొక్సంపల్లి గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలలకు అందని కోడిగుడ్లు

ఎంఈఓకు చెప్పినా పట్టించుకోవడం లేదు .. పిల్లల తల్లిదండ్రులకు చెప్పలేక పోతున్నాం: హెచ్‌ఎం

కాంట్రాక్టర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదు ఎంఈఓ అంజనేయులునాయక్



పిల్లలకు భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

పెనుకొండ : పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్ది వారి మేధోశక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టి మెనూ ప్రకారం వారికి కోడిగుడ్లు అందించాల్సి ఉంది. అయితే పెనుకొండ మండలంలో కొన్ని పాఠశాలలకు కోడిగుడ్లు అందడం లేదు. వీటిపై అధికారులు కూడా పట్టించు కోవడం లేదు. ప్రస్తుతం కాంట్రాక్టర్ల ద్వారా గుడ్లను పంపిణీ చేస్తున్నారన్నారు. పెనుకొండలోని కొత్తపేట, బోయ పేట, ఆల్విన్ కాలనీతో పా టు మండలంలోని మరికొన్ని పాఠ శాలలకు ఈనెల 1నుంచి ఇప్పటి వరకు గుడ్లు పం పిణీ నిలిచి పోయింది. గుడ్లు సరఫరాచేసే కాంట్రాక్టర్ నేరుగా పాఠశాలకు వెళ్లి గుడ్లను సరఫరా చేసి హెచ్ ఎంల ద్వారా రశీదులు పొం దాల్సి ఉంటుంది. కానీ పాఠశాలలో 15రోజు లుగా గుడ్లు సర ఫరా చేయకపోవ డంతో పాటు ఎంఈఓకు తెలిపినా పట్టించు కోవ డం లేదని ప్రధానోపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోని విద్యాశాఖాధికారి : హెచ్‌ఎం సుధాకర్



పట్టణంలో మూడు పాఠశాలలకు 15 రోజులుగా కాంట్రాక్టర్ గుడ్లను సరఫరా చేయ డం లేదు. ఈ విషయాన్ని మండల విద్యాశాఖాధికారికి ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదు. గుడ్ల సరఫరా లేక విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సమాధానం చెప్పలేకపోతున్నాం. పిల్లల భోజన విషయంలో నిర్లక్ష్యం మంచిదికాదు.

కాంట్రాక్టర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదు : ఎంఈఓ ఆంజనేయులునాయక్

పట్టణంలో మూడు పాఠశాలలకు గుడ్లుసరఫరా కాలేదన్నా విషయాన్ని హెచ్‌ఎంలు నా దృష్టికి తెచ్చారు. కాంట్రాక్టర్లతో మాట్లాడితే మరిచి పోయామని చెబుతున్నారు. వెంటనే సరఫరా చేస్తామని చెప్పారుకానీ ఇంతవరకు సరఫరా చేయ లేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

స్త్రీశక్తి భవనం స్వాధీనానికి చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



గోరంట్ల రూరల్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోరం ట్లలోని స్త్రీశక్తి భవనానికి మరమ్మతులు జరిపి స్వాదీన పరచ డానికి శుక్రవారం అధికారులు చర్యలు చేపట్టారు. ప్రారంభానికి నోచుకోక దెబ్బతిన్న స్త్రీశక్తి భవనం రూ.25లక్షల నిధులు దుర్వినియోగం అనే శీర్షిక ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురి తంకాగా జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ స్పందించి వెంటనే ఆదేశాలు జారీచేశారు. ఎంపీడీఓ ఆజాద్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ఓబుళ దాస్‌లు కాంట్రాక్టర్ సుధాకర్‌రెడ్డిని పిలిపించి భవ నా న్ని పరిశీలించారు. చదులు పట్టిన ప్రధాన ద్వారం స్థానంలో కొ త్తవాకిలి ఏర్పాటుచేసి తలుపులు బిగించాలని ఆదేశించారు. ఏ డాదిన్నర క్రితమే భవనం పనులు పూర్తయినప్పటికీ ఫైనల్ బిల్ రూ.2లక్షలు ఇప్పటికీ రాలేదని కాంట్రాక్టర్ తెలిపారు. కొత్త వాకిలి ఏర్పాటు చేసి ఐకేపీ అధికారులకు స్వాధీన పరచనున్నట్లు ఇంజనీర్ తెలిపారు.

తిరుమలకు పాదయాత్ర



పాదయాత్రగా వెలుతున్న భక్త బృందం

గోరంట్ల రూరల్ : వర్షాభావం తీవ్ర కరువుకాటకాలు నెలకొన్నందున విశ్వశాంతి కోసం అమరాపురం నుంచి తి రు మలకు 30మంది భక్తులు పాదయాత్ర చేపట్టారు. అమ రాపురం మండలం కె.శివరాం గొల్లహట్టికి చెందిన 14మంది, కర్నాటకలోని పరుశురాంపురంకు చెందిన 16మంది భక్తులతో నాలుగు రోజుల క్రితం అమరాపురంలో పాదయా త్ర ప్రారంభించినట్లు తెలిపారు. శుక్రవారం గోరంట్లకు చేరు కున్న పాదయాత్ర సిబ్బంది వెంకటరమణస్వామి చిత్రప టానికి పూలమాలలువేసి గోవిందనా మస్మరణతో నడిచి వెళ్లారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

గోరంట్ల రూరల్ : మండలంలోని కాగానపల్లి, బూదిలి ప్రాథమిక, ఉర్దూ పాఠశాలలకు చెందిన 126మంది విద్యార్థులకు సాయిబాబా భక్తుడు రమేష్, శుక్రవారం స్కూల్ బ్యాగులు పంపిణీచేశారు. తమిళనాడుకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి రమేష్ పుట్టపర్తిలో స్థిరపడి బాబా భక్తునిగా సేవలందించాలని ఒక్కో విద్యార్థికి రూ.350విలువచేసే స్కూల్ బ్యాగులు, రైటింగ్ ప్యాడ్స్, జా మెంట్రిబాక్స్‌తోపాటు ఆరు రకాల వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ కలీ ముల్లాపాల్గొని వాటిని విద్యార్థులకు అందజేశారు.



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నమ్మించి ద్రోహం చేసిన బీజేపీ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య



విలేకరులతో మాట్లాడుతున్న దండు వీరయ్య

పెనుకొండ : ఎస్సీ వర్గీకరణ కోసం 24ఏళ్ల నుంచి పోరాడుతున్న మాదిగలను బీజేపీ నమ్మించి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షు డు దండు వీరయ్య పేర్కొన్నారు. శుక్రవారం పెనుకొండకు వచ్చిన ఆయన ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా వాటి గురించి పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ బీజేపీ ఏజెంట్‌గా వ్యవ హరిస్తున్నాడని ఆరోపించారు. ఈనెల 26న బీజేపీ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన, 28న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, లోచర్ల నర్సింహులు, పెడపల్లి రంగప్ప, ప్రకాశ్, తిప్పయ్య, వెంకటరాముడు, ఓబులేసు, మురళీ, రామక్రిష్ణ, చిన్న ఓబులేసు, రామానాయక్ పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన



వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సోమందేపల్లి : గ్యాస్ సిలెండర్ల వినియోగంపై పెనుకొండ అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమందేపల్లిలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, వినియోగదారులు సిలెండర్ల వాడ కంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా సిలెండర్లను గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాల్లో ఉంచాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. పెనుకొండ ఫైర్‌స్టేషన్ అధికారి నారాయణప్ప, మంజునాథ్, గ్యాస్ ఏజెన్సీ ఎండీ డీసీ లోకేష్‌లు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్థులు

రొద్దం : పి.కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల కల్లుకుంట గ్రామానికి బదిలీ అయిన ఉపాధ్యాయుడు మల్లికార్జునకు గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది ఆయన్ను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునికి ఎంఈఓ శ్రీరాములుకు పూలమాలలువేసి దుశ్శాలువలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు మల్లికార్జున చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది రాజారమేష్, శ్రీనివాసులు, మనోహర్, ఉపాధ్యాయులు, నాయకులు నరహరి, వెంకటేశులు, రామక్రిష్ణ, తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

డివిజన్‌లో వర్షాలు

పెనుకొండ : పెనుకొండ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో గురువారం రాత్రి ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. పెనుకొండ 5.2, సోమందేపల్లి 16.8, రొద్దం 9.4, మడకశిర 6.2, అమరాపురం 37.2, గుడిబండ 12.8, రొళ్ల 3.2, హిందూపురం 4.2, లేపాక్షి 5.2, చిలమత్తూరు 5.0, గోరంట్ల 5.0, మి.మి. వర్షపాతం నమోదైంది.

బస్సులను నడపండి

కొత్తచెరువు: విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా ఆర్టీసీ బస్సులను నడపాలని శివసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు, తహసీల్దార్ వసంతకుమార్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. కొన్నిరోజులుగా బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొత్తచెరువులోని వివిధ పాఠశాలలు, కళా శాలలకు బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల్లోని గ్రామాల నుంచి విద్యార్థులు చదువు కోసం వస్తున్నారన్నారు. పాఠశాల, కళాశాలలు ముగిసిన తరువాత గంటల తరబడి బస్సుల కోసం వేచివున్నా అవి రాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు ..

సుందరీకరణ పనుల్లో బట్టబయలు
నాణ్యతాలోపాన్ని ఎత్తి చూపిన పత్రికలు, ప్రతిపక్షాలు
పట్టించుకోని పర్యాటకశాఖ అధికారులు

పుట్టపర్తిటౌన్: సత్యసాయిబాబా 90వ జయంతి వేడుకల సంద ర్భంగా చిత్రావతి సుందరీకరణకు ప్ర భుత్వం రూ.2.65 కోట్లు మం జూరు కాగా, గత ఏడాది పర్యాటకశాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగాయి. పనుల ప్రారంభం నుంచే నా ణ్యతాలోపాన్ని పత్రికలు, ప్రతిపక్షాలు ఎండగట్టాయి. కిలో మీట రుకు పైగా చిత్రా వతినది ఒడ్డున సుందరీకరణ పేరుతో ఎర్ర మట్టిని వేసి ఫుట్ పాత్‌ను ఏర్పాటు చేశారు. ఏడాది కూడా గడ వకనే సుందరీకరణ పనుల్లో అసలు నిజం బయటపడింది. నిర్మాణ పనులపై అధికారులను పత్రికలు, ప్రతిపక్షాలు ప్రశ్నించగా, పనుల్లో ఎలాంటి నాణ్యతాలోపం లేదని అధికా రులు గట్టిగా చెప్పారు. ఫుట్‌పాత్ నిర్మా ణంలో సిమెంటు, కంకర సమపాలలో వాడటం లేదనే ఆరోపణలు ఉన్నా అధికా రులు పట్టించుకో కుండా పనులు పూర్తి చేసి వెళ్లిపోయారు. ఫుట్ పాత్‌పై గుంతలు ఏర్పడి నాణ్యతలను ఎత్తి చూపుతు న్నాయి. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి బ్యూటిఫికేషన్‌లో జరిగిన నాణ్యతా లోపాలు, దెబ్బతిన్న ఫుట్‌పాత్‌ను పరిశీలించి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది.


నాణ్యతాలోప నిర్మాణానికి నిదర్శనం ఫుట్‌పాత్ పనులు

ఘనంగా సామూహిక సీమంతం,అన్నప్రాసన


అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అమడగూరు : మండలంలోని నిలువురాతిపల్లి, కొట్టువారిపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణులు మూడు నెలలు అవుతూనే అంగన్‌వాడీ కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడ్డి కొరత నివారణకు చర్యలు

బుక్కపట్నం: గడ్డి కొరతతో పాడిరైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా తగు చర్యలు చేపడుతున్నట్టు వైద్యాధికారిణి మౌనిక పేర్కొన్నారు. గడ్డి కొరత నివారణకు ప్రభుత్వం గ్రామగ్రామాన పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో పశుగ్రాస క్షేత్రాలపై ఎంపీపీ సరిపూటి పద్మగీత, టీడీపీ మండల కన్వీనర్ జోగి అంజినప్పలు శుక్రవారం వెటర్నరీ, వెలుగు సిబ్బందితో పశుగ్రాస క్షేత్రాలపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారిణి భావనజ్యోతి, ఏపీఎం హుస్సేన్, సీసీలు, టీడీపీ ప్రధానకార్యదర్శి పూజారి రాజాకృష్ణ, ఉపాధ్యక్షుడు రామాంజినేయులు, బిల్లే దామోదర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ

బుక్కపట్నం: మండలంలోని పాముదుర్తి ఉన్నతపాఠశాలలో గ్రామానికి చెందిన వరదరాజులు దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని శుక్రవారం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఎంఈఓ గోపాల్ నాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ, హెచ్ఎం శివప్రసాద్, దాత వరదరాజులు మాట్లాడుతూ సొంతూరి అభివృద్ధికి ప్రతి ఒక్కరు దోహదపడాలన్నారు. అనంతరం గత ఏడాది 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి హిందూపురానికి చెందిన డాక్టర్ వెంకటరమణ నగదు ప్రోత్సాహకాలు అందించారు. శశాంక్, వినోద్‌కుమార్‌లకు రూ.5 వేలు చొప్పున, జయశ్రీ, కవితలకు రూ.4 వేలు చొప్పున, శైలజకు రూ.3 వేలు చొప్పున పంపిణీ చేశారు. అనంతరం వరదరాజులు దంపతులను ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం రామకృష్ణ, రామలింగారెడ్డి,వేమారెడ్డి,షరీఫ్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానం, యోగాతో రోగాలు దూరం

పుట్టపర్తి: నిత్యం ధ్యానం, యోగా చేయడం ద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చునని శిక్షకుడు వెంకటరమణ పేర్కొన్నారు. సత్యసాయి ధ్యానమండలి ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన యోగా తరగతుల్లో యోగా గురువు వెంకట రమణ పాల్గొని అభ్యాసకులకు పలు సూచనలిచ్చారు. ముఖ్యంగా శ్వాసపై ధ్యాస ఉంచాలని, యోగా, ధ్యానం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. శనివారంతో శిక్షణ తరగతులు ముగుస్తాయని, అందరికీ ఉచితం గా రోగాలకు మందులు అందిస్తామని పేర్కొన్నారు.


యోగాపై శిక్షణ ఇస్తున్న వెంకటరమణ

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నల్లమాడ : నల్లమాడ మైనార్టీ సోదరులు అవార్డు గ్రహీత తహసీల్దార్ అబ్దుల్ హమీద్‌కు శుక్రవారం ఘన సన్మానం చేశారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ నల్లమాడలో ఏ అధికారి పనిచేసినా అవార్డులు, పదోన్నతులు పొందారన్నారు. తహసీల్దార్‌ను దుశ్శాలువ, పూల మాలలతో సన్మానించి, అభినం దించారు.కార్యక్రమంలో మైనార్టీ సోదరులు సలామ్ ఖాన్, బాబ్ జాన్, షఫీవుల్లా, టీడీపీ నా యకులు లాయర్ హరి క్రిష్ణ, రంజిత్, పాపారాయుడు , సోమ శేఖర్‌రెడ్డి, వీఆర్‌ఓ పెద్దన్న, కంప్యూటర్ ఆపరేటర్ రాజేంద్ర బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


నల్లమాడలో తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం


ఓడీసీలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈఓ

బదిలీ ఉపాధ్యాయుడికి..

ఓబుళదేవరచెరువు : మండలంలోని పెద్దగుట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ బదిలీ పై మల్లాపల్లి యూపీ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు షబ్బీర్‌ను శుక్రవారం ఎంఈఓ లలితమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దార్ల రాజశేఖర్‌లు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉద్యోగ ధర్మంలో బదిలీ అనేది సహజమని, అయితే పనిచేసినంత కాలం వారు చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు నరేష్, రమణ, పాఠశాల కమిటీ చైర్మెన్ రామాంజి నేయులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై డెమో

పుట్టపర్తి: పెట్రోల్‌బంకులు,గ్యాస్‌గోడౌన్లలో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ సిబ్బంది డెమో నిర్వహిం చింది. శుక్రవారం స్థానిక పెట్రోల్‌బంకులో ఫైర్ సిబ్బంది అగ్నిప్ర మాదాలపై ప్రయోగాత్మకంగా వివరించారు. వాహనచోద కులు పొగ తాగరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదని, ఇంజన్ రన్నింగ్‌లో ఉన్నప్పుడు డీజిల్ పోయించరాదని, లైటర్లు వాడరాదని సూచనలు చేశారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నివారణ సులభంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్ రామన్న, ఫైర్ ఆఫీసర్లు బాలబుచ్చయ్య, పుష్పరాజ్, సిబ్బంది కృష్ణానాయక్, గంగన్న, వెంకటరమణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాలినడకన కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి

ఓబుళదేవరచెరువు : పాడి పంటలు పచ్చగా ఉండాలని ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ హిందూపురం తాలుక, చిలమత్తూరుకు చెందిన నాగరాజు బృందం కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆల యానికి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గురువారం సాయం త్రం లక్ష్మీనరసింహస్వామి మాల ధరించి చిల మత్తూరులో బయలు దేరామని శుక్రవారం సాయంత్రం ఆలయానికి చేరుకుం టామ న్నారు. గత ఐదేళ్ళుగా మాల ధరించి పాద యాత్ర చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

కొత్తచెరువు: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డను తప్పనిసరిగా నిర్మించుకో వడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని ఎంపీపీ వాణిశ్రీని వాస్ పేర్కొన్నారు. ప్రభాత్ రూరల్ సొసైటీ ఆధ్వర్యంలో బైరాపురంలో చేపట్టనున్న వ్యక్తిగత మరు గుదొడ్ల నిర్మాణాలకు ఆమె శుక్ర వారం భూమి పూ జ నిర్వహిం చారు. ఈకా ర్యక్రమంలో తహ సీల్దార్ వసంతకుమార్, ఎంపీ డీఓ రఘునాథగుప్తా, సర్పంచ్ కాంతం, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసులు, కార్యదర్శి రమేష్, పీఆర్ డీఎస్ సంస్థ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్, నాయకులు నరసిం హులు, టీఏలు,సీసీలు పాల్గొన్నారు.


భూమిపూజలో పాల్గొన్న ఎంపీపీ వాణిశ్రీనివాస్

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

కొత్తచెరువు: రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారి సతీష్‌బాబు తెలిపారు. వేరుశనగ పంట సాగుకు అదును దాటిపోయిందన్నారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి పెసర, సజ్జ, జొన్న, కొర్ర, ఉలవ తదితర పంటలను సాగు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తృణధాన్యాలకు 90 శాతం సబ్సిడీ ప్రకటించిందన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలన్నారు.

కల్యాణమండపానికి స్థలం కేటాయించండి

పుట్టపర్తిరూరల్: మండలానికి చెందిన కురుబసంఘం నాయ కులు కమ్యూనిటీ భవనానికి, కల్యాణమండపానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో శివానంద, బాబు, ఎల్లప్ప, రామకృష్ణ, చంద్రాయుడు, మల్లికార్జున, రెడ్డన్న, సోమశేఖర్ తహసీల్దార్‌ను కలిశారు. పరిశీలించిన అనంతరం న్యాయం చేస్తామని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.

సాయిగృహ కాలనీలో మంచినీటి బోరు

పుట్టపర్తిరూరల్: ప్రశాంతి గ్రామం వద్ద గల సాయిగృహ కాలనీలో ఏర్పడిన తాగునీటి సమస్య మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి చొరవతో పరిష్కారమైంది. శుక్రవారం పల్లె ఆదేశాల మేరకు కాలనీలో బోరు వేశారు. పుష్కలంగా నీరు పడటంతో ఆ కాలనీవాసులకు నీటి సమస్య శాశ్వ తంగా తీరినట్లయింది. కప్పలబండ డీలర్ నారాయణస్వామి, ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రవినా యక్, కాలనీవాసులు, నాగార్జున, తిప్పయ్య, మహేష్‌లు ఎమ్మెల్యే పల్లెకు కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మెకు వైసీపీ మద్దతు

పుట్టపర్తిరూరల్: గ్రామీణ తపాలాశాఖ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెకు వైసీపీ నాయకులు మద్దతు పలికారు. తపాలా ఉద్యోగుల సమ్మె శుక్రవారంతో మూడవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వైసీపీ కన్వీనర్లు మాధవరెడ్డి, గంగాద్రి మాట్లాడారు.

22న ఇంటర్వ్యూలు

కొత్తచెరువు: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీల రాయితీ రుణాలపై ఈనెల 22న ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ రఘునాథ తెలిపారు. మండలంలోని బీసీలకు 70, కాపులకు 60, ఎస్సీలకు 23, ఎస్టీలకు 6, మైనార్టీలకు 15, క్రిస్టియన్ మైనార్టీకి 1, ఆటోలగేజి రుణాలు 3 యూనిట్లు చొప్పున మంజూరైనట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులతో పాటు ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

మంత్రి దిష్టిబొమ్మ దహనం

బుక్కపట్నం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం స్థానిక తేరు కూడలిలో దళితులు, వైసీపీ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా దళితులు గంగరాజు, రామాంజినేయులు, రామ్మోహన్‌లు మాట్లాడారు.

22, 23తేదీల్లో సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాప్తాడు: సబ్సిడీ రుణాలకు సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు ఈ నెల 22,23న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. 22న ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో గాండ్ల పర్తి, బండమీదపల్లి, మామిళ్లపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. 23న గొందిరెడ్డిపల్లి, హంపాపురం, రాప్తాడు కెనరా బ్యాంక్‌ల పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. రుణాలు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

రామగిరి: మండల కేంద్రమైన రామగిరిలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ ఉదయకుమార్, ఏఈఓ అంజాద్ రైతులకు ప్రత్యామ్నాయ పంటలు అలసంద, పెసర, ఉలవ, జొన్నపై అవగాహన కల్పించారు. వేరుశనగను సాగు చేయడానికి సమయం ముగియడంతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు. 60-80 రోజుల్లోపు ఈ పంటలు పూర్తవుతాయన్నారు. వేరుశనగ రైతులు తప్పకుండా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. ప్రత్యామ్నాయపంటల విత్తనాలు కూడా ఒకటిరెండు రోజుల్లో అందిస్తామన్నారు.

బుక్కచెర్లలో 'రైతు సేవలో రెవెన్యూ'

రాప్తాడు: రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం పేరుతో భూ సమస్యలు పరిష్కారానికి బుక్కచెర్లలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగభూషణం మాట్లాడుతూ రైతుల భూసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందన్నారు. రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు అందించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు కుళ్లాయప్ప, బోగన్నగౌడ్, వీఆర్‌ఓలు ప్రసాద్, గోవిందునాయక్, సర్వేయర్ లోకనాథ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కనగానపల్లి: మండలంలోని 44వ జాతీయరహదారిపై ముక్తాపురం వద్ద శుక్రవారం సాయంత్రం పెనుప్రమాదం తప్పింది. ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఒకదానికొకటి తప్పించబోయి బోల్తా పడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..బెంగుళూరుకు చెందిన ఇండికా కారు బళ్లారికి వెళ్లోంది. అదే సమయంలో అనంతపురం నుంచి హిందూపురానికి ఓ బొలెరో వాహనం వెళ్తోంది. ముక్తాపురం జంక్షన్ వద్దకు రాగానే ఇండికా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఎక్కి రాంగ్‌రూట్‌లోకి పడిపోయింది. అక్కడ బొలెరో కారు ఎదురుగా వస్తోంది. దీంతో ఇద్దరు డ్రైవర్లు ఒకరినొకరు తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి బోల్తా పడ్డారు. బొలెరోలోని సుదర్శన్‌తో పాటు సురేష్ స్వల్పంగా గాయపడ్డారు. కాగా ఇండికా డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. హైవే పెట్రోలింగ్, అంబులెన్స్‌లు అక్కడికి చేరుకుని చర్యలు చేపట్టాయి. కనగానపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్

అనంతపురం సప్తగిరిసర్కిల్: 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని డాక్టర్ నారాయణస్వామి పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని నేషనల్‌పార్క్, సమీపంలో నివాసం ఉంటున్న సంచార జంతుల పిల్లలకు మండల వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పాపంపేటలోని అక్షర స్కూల్ పిల్లలకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ.... పిల్లలు రుబెల్లా, మీజిల్స్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు అనూషా, మీనాక్షి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రామగిరిలో: మండలంలోని పేరూరు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం మీజిల్స్, రుబెల్లా నివారణ టీకా వేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎంఆర్ టీకా వేసి, టీకా పని చేయు విధానం తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు టీకా వేస్తున్న డాక్టర్ నారాయణస్వామి

ఆర్డీటీ దంత వైద్యశిబిరానికి విశేష స్పందన





దంతపరీక్షలు చేస్తున్న వైద్యులు, రోగులతో మాట్లాడుతున్న అన్నే ఫెర్రర్

చెన్నేకొత్తపల్లి: ఆర్డీటీ ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి ఉన్నతపాఠశాలలో శుక్రవారం నిర్వహించిన దంతవైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ఉచిత దంత వైద్యశిబిరం సాయంత్రం 5గంటల వరకు కొనసాగింది. ప్రత్యేక వైద్యబృందం సభ్యులు రోగులకు దంతపరీక్షలు నిర్వహించారు. మొత్తం 180 మందికి పరీక్షలు నిర్వహించారు. కొందరికి దంతాలను శుభ్రం చేయడం, మరికొందరికి దంతాలను తొలగించడం ఇతర సమస్యలపై వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి దంత సమస్యలతో బాధపడుతున్న వారు హాజరై పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. కార్యక్రమానికి ఆర్డీటీ వ్యవస్థాపక సభ్యురాలు అన్నే ఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ వైద్యులతో మాట్లాడి దంతసమస్యల గురించి అడిగితెలుసుకున్నారు. పేదలను దృష్టిలోఉంచుకుని ప్రతి ఏడాది ఇలాంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తామని అన్నేఫెర్రర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, హెల్త్‌డైరెక్టర్ శిరప్ప, ఏటీఎల్ పురుషోత్తంరెడ్డి, హెచ్‌టీఎల్ వరలక్ష్మీ, హెల్త్‌ఎడ్యుకేటర్ శివన్న, సీఓ మంజునాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రిని విమర్శించే హక్కు ప్రకాశ్‌రెడ్డికి లేదు : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

రాప్తాడు: స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీతను విమర్శించే హక్కు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డికి లేదని రాప్తాడు ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మంత్రి పరిటాల సునీత గురించి మాట్లాడే హక్కు వైసీపీ నాయకులకు లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీ నియోజకవర్గంలో వైసీపీ నాయకులందరి ఖాతాల్లోకి జమ అయిందన్నారు. తోపుదుర్తిలో ప్రకాశ్‌రెడ్డి కుటుంబ సభ్యులందరికి ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ అయిందన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు. 10 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కచెరువుకు కూడా నీరివ్వలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి పరిటాల సునీత పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ప్రతి ఏడాది చెరువులకు నీరందిస్తున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముకుందానాయుడు, శీనయ్య, దామోదర్, సర్పంచ్ గోపాల్, ఉప్పర వెంకటేశ్ పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని మండల అధికారులు ప్రజలకు సూచించారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం పరిధిలో ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ పర్యటించి నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించేదుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘురాం, ఫీల్డ్ అధికారులు ఓబులపతి, శేఖర్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : సీఐ



అర్జీలు స్వీకరిస్తున్న సీఐ రాజేంద్రనాథ్‌యాదవ్

రాప్తాడు: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. శుక్రవారం రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో పలు గ్రామాలకు చెందిన ప్రజలచే విగ్రహాల ఏర్పాటుకు అనుమతి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి గొడవలు, ఘర్షణలు లేకుండా వినాయక చవితి పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విగ్రహాల వద్ద మైకులు, సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా ప్రత్యేక అనుమతులు పొందాలన్నారు. నిర్దేశించిన గడువులోజే విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

రాప్తాడు: మండలంలోని హంపాపురం బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. శుక్రవారం సర్పంచ్ గోపాల్, వసతి గృహ వార్డెన్ సత్యనారాయణ విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది, పంచాయతీ అధికారి దివాకర్ సూచించారు. మండల పరిధిలో శింగంపల్లిలో శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల ముందు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తొట్టెల్లో నీటిని పూర్తిగా తొలగించి డ్రైడే పాటించాలన్నారు. జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు, వైద్య సిబ్బంది నాగేశ్వరమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పందుల పెంపకందారులకు మౌలిక వసతులు కల్పిస్తాం : కమిషనర్

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని పందుల పెంపకదారులకు మౌలికసదుపాయాలు కల్పిస్తామని కమిషనర్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం పందుల పెంపకందారుల సంఘం నాయకులు, మెప్మా, నగరపాలక సంస్థ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో ఆయన తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంపకందారుల సంఘం నాయకులు మాట్లాడుతూ... నగరంలో 425 మంది పెంపకందారులున్నారన్నారు. వీరంతా పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వాటిని నగరంలో తిరగకూడదంటే జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కమిషనర్ మాట్లాడుతూ.... ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కొండల్‌రావుతో మాట్లాడి వారికి జీవనోపాధి కోసం రుణాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా రేషన్‌కార్డులు లేనివారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఎమ్మార్వోను కోరారు. ఇళ్ల లేనివారికి గృహ వసతి కల్పించాలని ఏసీపీ ఇషాక్‌ను ఆదేశించారు. నగరంలో పందుల సంచారం లేకుండా చూడాలని ఇష్టానుసారం వదిలితే... అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. పిల్లల వివరాలు ఇస్తే...వారికి విద్యాబోధన వసతులు కూడా కల్పిస్తామన్నారు. సమావేశంలో అడిషనల్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణమూర్తి, సన్యాసిరావు, మెప్మా పీడీ సావిత్రి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కొండలరావు, ఏసీపీ ఇషాక్, ఎస్ఎస్ గంగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఎస్కేయూలో జోరుగా ఇంకుడు గుంతల తవ్వకం

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఇంకుడు గుంతల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. మూడు నెలలు నుంచి చేపడుతున్న తవ్వకాల పనులు పూర్తికావచ్చాయి. చెట్ల చుట్టూ చేపట్టిన కందకాల తవ్వకం పూర్తయింది. మూడు నెలల క్రితం డ్వామా పీడీ నాగభూషణం తవ్వకాలను ప్రారంభించారు. చెట్ల చుట్టూ చేపట్టిన కందకాల వల్ల వారంరోజుల క్రితం కురిసిన వానకు కందకాల్లో నీరు కొద్దిగా నిలిచి చెట్లు ఏపుగా పెరుగుతున్నాయి. అయితే మూడు నెలలుగా పనులు చేస్తున్నా తమకు కూలీ డబ్బులు అందడం లేదని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.



ఇంకుడు గుంతలు తవ్వుతున్న కూలీలు

ద్విచక్ర వాహనాల ఢీ : ఒకరికి గాయాలు

గార్లదిన్నె: మండల పరిధిలోని కమలాపురం క్రాస్ వద్ద శుక్రవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడినట్లు 108 సిబ్బంది తెలిపారు. కమలాపురం గ్రామానికి చెందిన జాఫర్‌బాషా ద్విచక్ర వాహనంలో గార్లదిన్నె వైపు నుంచి కమలాపురానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో జాఫర్‌బాషా గాయపడ్డాడు. స్థానికులు గమనించి స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి 108లో అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

వాటర్ షెడ్ పథకాలపై కమిటీ సభ్యులకు శిక్షణ

గార్లదిన్నె: మండల కేంద్రంలోని రిడ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో కూడేరు మండలం రామచంద్రాపురం వాటర్‌షెడ్ కమిటీ సభ్యులకు శుక్రవారం నాబార్డు వాటర్‌షెడ్ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ కో-ఆర్డినేటర్ గోసుల ఆదినారాయణ మాట్లాడుతూ నాబార్డు వాటర్ షెడ్ గ్రామాల్లో ఫారంపాండ్లు తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మహబూబ్ బాషా, భాస్కర్, రాముడు, రామాంజనేయులు, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం

గార్లదిన్నె: మీజిల్స్, రూబెల్లా వ్యాధులు సోకకుండా ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. మండలంలోని మర్తాడు, కోటంక, ఇల్లూరు, కల్లూరు, పాతకల్లూరు తదితర గ్రామాల్లో వైద్య బృందం పిల్లలతో పాటు సంచార జాతీ పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. 100 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ జ్ఞానప్రకాష్, ధనుంజయ, ఏఎన్ఎంలు సావిత్రి, జయంతి, ఆశ వర్కర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

శింగనమలలో : ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లల వేయించడం వల్ల మీజిల్స్, రూబెల్లా వ్యాధులనుంచి కాపాడవచ్చని జడ్పీటీసీ శాలిని తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో నెలాఖరు వరకు పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, ఇంటి వద్ద 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నారన్నారు.

కొనసాగుతున్న జీడీఎస్‌ల సమ్మె



నినాదాలు చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

పుట్లూరులో : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం విధులు బహిష్కరించి పోస్టాఫీసు ఎదుట నిరసన తెలిపారు. డిమాండ్లు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. పరిష్కరించేవరకు సమ్మె ఆపమని తేల్చిచెప్పారు.

శింగనమలలో : గ్రామీణ తపాలా (జీడీఎస్) ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు తలపెట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. తపాలా ఉద్యోగులు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో వీ గురుస్వామి, బీవీ సుబ్బారెడ్డి, అబ్దుల్‌నబి, సత్యమూర్తి, కిష్టయ్య, రాజకుల్లాయప్ప, బాలకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

పుట్లూరు : వినాయక చవితి సందర్భంగా మండలంలో విగ్రహాలు ఏర్పాటుచేసేవారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. మైకులు, డ్రమ్స్, రికార్డింగ్ డ్యాన్సుల కోసం ప్రత్యేక అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్ వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

రైతులకు జిప్సం పంపిణీ

శింగనమల: మండలంలోని మరూరు గ్రామ రైతులకు శుక్రవారం ఉచితంగా జిప్సం పంపిణీ చేసినట్లు ఏఓ సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు 50 కేజీల చొప్పున ఉచితంగా జిప్సం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ శైలజ, ఎంపీఈఓ సంధ్య పాల్గొన్నారు.



రైతులకు జిప్సం అందజేస్తున్న దృశ్యం

ఒక తరగతి గదిలో 60 మంది విద్యార్థులా?

అధికారులను ప్రశ్నించిన కేంద్ర బృందం

నార్పల: ఒక తరగతి గదిలో 60 మంది విద్యార్థులను ఎలా ఉంచుతారని కిష్టయ్యను కేంద్ర బృందం పరిశీలకులు ప్రశ్నించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, కేశేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం కేంద్రం బృందం పరిశీలకులు వాసుదేవన్, ఆర్ఎంఎస్ఏ రాష్ట్ర పరిశీలకుడు విజయకుమార్ పరిశీలించారు. మొదట నార్పల, కేశేపల్లి పాఠశాలల్లో మరుగుదొడ్లను పరిశీలించారు. ఒక తరగతిలో 60 మంది విద్యార్థులకు ఉంచారని 40 మంది మాత్రమే ఉంచాలని సూచించారు. విద్యాబోధన ఏవిధంగా జరుగుతోందని, భోజనం నాణ్యంగా అందిస్తున్నారా, కోడిగుడ్లు సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉందని బృంద దృష్టికి విద్యార్థినులు తీసుకెళ్లారు. వెంటనే నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. పాఠశాలలపై తాము సర్వే చేస్తున్నామని పూర్తి నివేదిక తయారుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసా ్తమన్నారు. కార్యక్రమంలో డీవైఈఓ ఉమామహేశ్వరరావ్, ఎంఈఓ కిష్టయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

'ఐకమత్యంతోనే కురుబల అభివృద్ధి సాధ్యం'

గార్లదిన్నె: కురుబ కులస్థులందరూ ఐకమత్యంతో పోరాడితే దేన్నైనా సాధించవచ్చని ఆ సంఘం ఉపాధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పెనకచెర్ల డ్యాం సమీపంలో కురుబల ఆరాధ్యదైవం కనకదాసు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆంజనేయులు, కిష్టప్ప, వశికేరి లింగమూర్తి, విటల్‌గౌడ్, బ్యాళ్ల నాగేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా కురుబల ఓట్లను రాజకీయపార్టీలు దండుకుని అనంతరం విస్మరిస్తున్నారన్నారు. అందరూ ఐక్యంగా పోరాడి మన హక్కులను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు గట్టు ఉషారాణి, మాజీ సర్పంచు నారాయణమ్మ, స్థల దాత, జిల్లా కార్యదర్శి రామచంద్ర, మాజీ జడ్పీటీసీ లింగమయ్య, బ్యాళ్ల ఈశ్వరయ్య, గేటుక్రిష్టారెడ్డి, మండలాధ్యక్షుడు పాండు, నారాయణ, వెంకట, ఆవుల కిష్ట, మీసేవ చంద్ర, రామలింగ, బండిమల్లేష్, యర్రినాగప్ప, బోరు వీరనారప్ప, ఇటుకనాలు, బేల్దారిబాబు, రత్నాకర్, రామాంజనేయులు, ఆట్టే శ్రీనివాసులు, బచ్చలన్న, గంజేశ్రీనివాసులు, వెంకటశివ, సంజీవులు, ఉజ్జినప్ప, వెంకటనారాయణ, రామరావు పాల్గొన్నారు.



కనకదాసు విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సంఘం నాయకులు

నేడు కల్లూరు, కృష్ణాపురంలో వైద్య శిబిరం

గార్లదిన్నె: మండల పరిధిలోని కృష్ణాపురం, కల్లూరు ఆర్ఎస్ గ్రామాల్లో శనివారం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి అన్వర్‌బాషా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విష జ్వరాలు సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం కల్లూరు, కృష్ణాపురం గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలకు గ్రామస్థులు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

వర్షానికి పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు

తరిమెల (శింగనమల): మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి తరిమెల గ్రామంలో శేషం రాజు అనే వ్యక్తి ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. శేషం రాజు పాత ఇంటిలో నివాసం ఉంటున్నారు. రాత్రి కురిసిన వర్షానికి బియ్యం, వస్తువులు తడిసిపోవడంతో రూ.40 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

అర్హులైన వారికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

నార్పల: అర్హులైన వారందరికీ దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్‌బాబుకు సీపీఐ నాయకులు నూర్‌బాషా, నూరి వినతి పత్రం అందజేశారు. అనర్హులకు దీపం కనెక్షన్లు ఇచ్చి అర్హులకు అన్యాయం చేశారని ఆరోపించారు. సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, హోటళ్లకు అధిక ధరలకు విక్రయిస్తు న్నారన్నారు. డీలర్ల అక్రమాలను నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో టైలర్ సుధాకర్, అల్తాఫ్, నాగరాజు, చాపల రామాంజి, గంగాధర్ పాల్గొన్నారు.

జ్వరాలపై అవగాహన

పుట్లూరు : మండలంలోని గోపురాజుపల్లి గ్రామంలో ఆరోగ్యసిబ్బంది జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీహెచ్ఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నీటినిల్వలు ఉండడం వల్ల దోమలు పెరుగుతాయన్నారు. ప్రతి ఇంటిలో నీటితొట్లను శుభ్రం చేసుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. అనంతరం ప్రతి ఇంటికి తిరిగి తొట్లెల్లోని నీరు పారబోసి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, ఆశావర్కర్ సాలమ్మ, రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

గార్లదిన్నె: రైతు సమస్యల పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ కిరణ్మయి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఆర్ఐ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూములలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొంతమంది రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో వీఆర్ఓ రామకృష్ణ, సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

నార్పలలో: రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీల రూపంలో అందజేయాలని కోరారు. పట్టాదారు పాసుపుస్తకాలు, మార్పులు చేర్పులు, కొలతలు తదితర సమస్యలపై 38 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున, వీఆర్ఓలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన : మండలంలోని బండ్లపల్లి, బీ పప్పూరు, నార్పల తదితర గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీఓ జయచంద్రారెడ్డి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పనులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు. ఉపాధి బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లోలూరు (శింగనమల)లో : గ్రామాల్లో రైతుల పొలాల సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఆర్ఐ శివారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని లోలూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలువురు రైతులు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్వేయర్ శేఖర్ బాబు, చంద్ర, రైతులు పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలోని శింగవరం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సును తహసీల్దార్ నాగరాజు ఏర్పాటు చేశారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలుంటే సదస్సులో తెలియచేయాలని చెప్పారు. రికార్డుల్లో తేడాలు, భూకొలతలపై అర్జీలు ఇవ్వాలని కోరారు. సదస్సుకు రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ చిరంజీవి, వీఆర్వోలు నాగరత్నమ్మ పాల్గొన్నారు.



రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

22న నిరుద్యోగులకు జాబ్‌మేళా

యాడికి : గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ఈజీఎం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని టీటీడీసీ సెంటర్‌లో 22వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెలుగు ఏపీఎం హేమలత తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ కంపెనీలో ఉద్యోగం చేసేందుకు 15-22సంవత్సరాల్లోపు యువకులు అర్హులన్నారు. 2017 సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలో 60శాతం మార్కులతో పాసైన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఎంపికైన వారికి ఉద్యోగవకాశంతో పాటు పైచదువులు కూడా కంపెనీ వారే చదివిస్తారన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు బయోడేటా, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు తప్పనిసరిగా తీసుకువెళ్లాలన్నారు. వివరాల కోసం ఏఆర్సీ రఘునాథరెడ్డి, 7702100249 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.





వాతావరణ బీమా కోసం బ్యాంకుల వద్దకు వచ్చిన రైతులు

రైతుకు బీ(ధీ)మా ఏదీ?

- ఆదుకోని వాతావరణ బీమా
- చెల్లించిన ప్రీమియం కంటే తక్కువ సొమ్ము
- ఆందోళనలో అన్నదాత
- పలువురికి నేటికీ అందని డబ్బు

తాడిపత్రి : రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్న వాతావరణ బీమా చివరికి నిరాశ మిగిల్చింది. వాతావరణ బీమా వస్తుంది, తమను ఆదుకుంటుందని అనుకున్న రైతుల ఆశలు అడియాశలయ్యాయి. గతేడాది అరకొర వర్షాలకు ఎంతో ధైర్యంతో రైతులు వేరుశనగ పంటలు సాగుచేశారు. అప్పట్లో కనీవిని ఎరుగనిరీతిలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరికి రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎండిపోతున్న వేరుశనగ పంటను కాపాడేందుకు రక్షకతడులకు ప్రయత్నించింది. కానీ కొన్నిచోట్ల మాత్రమే మేలు జరిగింది. అత్యధికశాతం పంటపొలాలను రక్షకతడులు కాపాడలేకపోయాయి. దీంతో రైతులు నిండామునిగారు. చివరికి వాతావరణ బీమా వల్ల కొంతవరకైనా మేలు కలుగుతుందని కళ్లలో ఒత్తులేసుకొని మరీ ఎదురుచూశారు. అరకొర విదిలింపుతో బీమా అధికారులు రైతులను దగా చేస్తున్నారు.

వచ్చిన బీమాకు కట్టిన ప్రీమియంకు పొంతన లేదు : తాడిపత్రి ప్రాంతంలోని మండలాల్లో రైతులు కట్టిన వాతావరణ బీమాకు విడుదలైన సొమ్ముకు పెద్దగా తేడాలేదు. కొన్నిచోట్ల ఎంత ప్రీమియం కడితే అంత బీమా రావడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో మొత్తం 24,962మంది రైతులకు రూ.3,72,48,322 వచ్చింది. తాడిపత్రి మండలంలో 4,948మంది రైతులకు రూ.29,90,968, పెద్దవడుగూరు 9,017మంది రైతులకు రూ.1,76,20,859, పెద్దపప్పూరులో 4,508మంది రైతులకు రూ.44,58,974, యాడికిలో 6,489మంది రైతులకు రూ1,21,71,521 మంజూరైంది. నిబంధనల ప్రకారం మండలంలో హెక్టారుకు రూ.3,688, పెద్దవడుగూరులో రూ.4,677, పెద్దపప్పూరులో రూ.3,874, యాడికిలో రూ.3,449 మంజూరు చేయాల్సి ఉంది. శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలో 5,547 మందికి రూ.50,58,848, యల్లనూరులో 3,139మందికి రూ.51,54,732 మంజూరైంది. నిబంధనల మేరకు పుట్లూరు మండలానికి హెక్టారుకు రూ.4,768, యల్లనూరుకు రూ.4,339 చొప్పున మంజూరు కావాల్సి ఉంది. నిబంధనల మేరకు రైతులకు మంజూరైన పరిహారం ఎక్కడా లేదంటే అతిశయోక్తి లేదు. ఆయా మండలాల్లో బీమా కింద ఎకరాకు రూ.600 చొప్పున హెక్టారుకు రూ.1500 చెల్లించారు. కానీ హెక్టారుకు రూ.1000 కూడా బీమా రాని పరిస్థితి ఉంది. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇక్కడ పలువురు రైతులకు కట్టిన ప్రీమియం కంటే పరిహారం తక్కువ రావడం విస్మయానికి గురిచేస్తోంది. మరికొంతమంది రైతులకు బీమా ప్రీమియం కట్టినా పరిహారం రావడంలేదు. రెండో విడత వస్తుందని అధికారులు బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో ఎంతవరకు నిజం ఉందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రీమియం మొత్తం కూడా రాలేదు : రామాంజులరెడ్డి, గడ్డంవారిపల్లి



8 ఎకరాలకు ఎకరాకు రూ.600 చొప్పున రూ.4,800లను బీమా రూపంలో చెల్లించాను. కేవలం రూ.3వేల లోపు పరిహారం వచ్చింది. అలాంటప్పుడు బీమా ఎందుకు కట్టాలి. అధికారులు చెబుతున్నదానికి, వాస్తవాలకు తేడా ఉంటూ రైతులు దగాపడుతున్నారు. అధికారులు స్పందించి బీమా సొమ్ము అందేలా కృషి చేయాలి.

రూ.3వేలు కడితే రూ.2వేలు పరిహారం : చిన్నరంగడు, పెద్దవడుగూరు



అధికారుల మాటలు నమ్మి వేసిన పంట దెబ్బతిన్నా బీమా రూపంలో పరిహారం వస్తుందన్న ఆశతో ప్రీమియం చెల్లించా. బీమా అధికారులు దగా చేశారు. ఐదెకరాలకు రూ.600 చొప్పున రూ.3వేలు చెల్లించాను. కేవలం రూ.400 చొప్పున రూ.2వేలు వచ్చింది. చివరికి బీమా అధికారులు కూడా మోసం చేయడం కలచివేస్తోంది.

ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

పెద్దవడుగూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీవో మలోలా ఆకస్మిక తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ప్రజలు రెవెన్యూ సమస్యలను మీసేవలో దరఖాస్తు చేసుకున్నవాటిని త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూసిబ్బందికి సూచించారు. రైతులకు సంబంధించిన భూరికార్డులను ఆధునికీకరిస్తున్న దృష్ట్యా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా తయారుచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణాల ద్వారా ప్రజలకు అందించే నిత్యావసర వస్తువులను సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, సీఎస్‌డీటీ రజాక్‌వలి పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వీసీ పదవి బీసీలకు ఇవ్వాలి

అనంతపురం జిల్లా పరిషత్తు : జేఎన్‌టీయూ ఉపకులపతి పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల చక్రధర్‌యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్కేయూ, జేఎన్‌టీయూలకు గతంలో కూడా వీసీ పదవి బీసీలకు ఇవ్వలేదన్నారు. బీసీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న టీడీపీ బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. జిల్లాలో బీసీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీలు వీసీ పదవికి అర్హులు కారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై నెలాఖరులోపు గవర్నర్‌ను కలిసి విన్నవిస్తామన్నారు.

ఆధార్ అనుసంధానంతో ఎరువుల పంపిణీ

తాడిపత్రిటౌన్ : ఇకనుంచి ఆధార్ అనుసంధానంతో ఈపోస్ యంత్రాల ద్వారా ఎరువుల పంపిణీ ఉంటుందని వ్యవసాయ శాఖ డీడీఏ రంగస్వామి, ఏడీఏ విద్యావతి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఎరువుల డీలర్లకు ఈపోస్ యంత్రాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి తప్పనిసరిగా ఎరువుల డీలర్లు ఈపోస్ యంత్రాల ద్వారానే ఎరువుల అమ్మకాలు చేయాలన్నారు. ఇప్పటికే యంత్రాలను ఎరువుల డీలర్లకు అందించామన్నారు. యంత్రాల్లో డీలర్లు ఏవిధంగా రిజిస్టర్ చేసుకోవాలి, ఇనిషియల్ స్టాక్ ఎంట్రీలు ఏవిధంగా చేయాలన్నదానిపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈపోస్‌లపై ఎటువంటి సందేహాలున్నా నివృత్తి చేసుకోవాలన్నారు. డివిజన్‌లోని డీలర్ల ఈపోస్ రిజిస్ట్రేషన్, స్టాక్ ఎంట్రీలను పరిశీలించారు. ఈపోస్ యంత్రాలపై అవగాహన నిమిత్తం 30వ తేదీ వరకు దుకాణాల్లో డ్రైరన్ నిర్వహించనున్నామన్నారు. అనంతరం పలు ఎరువుల దుకాణాల్లో ఈపోస్ యంత్రాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో జేడీ ఆఫీసు టెక్నికల్ ఏఓ చెన్నవీరస్వామి, ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర పాల్గొన్నారు.



ఎరువుల దుకాణదారులకు శిక్షణ ఇస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-40, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : బాహుబలి-2 (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్‌నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 360 హెచ్‌పీ గ్యాస్ : 340

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రజలకు అందుబాటులో ఉండరు.

పందులు పట్టే కార్యక్రమం

తాడిపత్రిటౌన్ : పట్టణంలో శుక్రవారం మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో పందులు పట్టే కార్యక్రమం చేపట్టారు. పందుల బెడద ఎక్కువగా ఉందంటూ వచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పందులను పడుతున్నామని మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ తెలిపారు. ఇందుకోసం తమిళనాడు నుంచి ప్రత్యేకబృందాన్ని పిలిపించామన్నారు. వీరిద్వారా పందులను పట్టి వాటిని తమిళనాడులోని డీప్‌ఫారెస్టులో వదులుతారని కమిషనర్ తెలిపారు.

వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు

తాడిపత్రిటౌన్ : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని స్థానిక బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలోని రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూలు, వెండి ఆభరణాలతో విశేష అలంకరణ చేశారు. అభిషేకం, మహామంగళహారతి తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తాదులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

మెస్ చార్జీలు పెంచండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని సమాజ్‌పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు అశ్వర్థ డిమాండ్ చేశారు. శుక్రవారం సమాజ్ పార్టీ స్టూడెంట్ ఫెడరేషన్(ఎస్‌పీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అశ్వర్థ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచలేదన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువయిందన్నారు. అనంతరం బీసీ వెల్ఫేర్ అధికారి రమాభార్గవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్, హనుమేష్, పవన్, శశియాదవ్, నాని, గోవిందు పాల్గొన్నారు.

రుణాలను సక్రమంగా చెల్లించేలా చూడాలి

యాడికి : పొదుపుసంఘాల ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేలా చూడాలని పొదుపు సంఘాల లీడర్లకు వెలుగు ఏపీఎం హేమలత సూచించారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పొదుపు సంఘాల లీడర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంఘాలను సక్రమంగా వినియోగించుకోవాలని, వీటి ద్వారా తీసుకున్న బ్యాంకు రుణాలతో చిరువ్యాపారాలు చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. సమావేశంలో పలువురు గ్రామైక్య సంఘ లీడర్లు, పొదుపుసంఘాల లీడర్లు పాల్గొన్నారు.

మట్కా బీటరుకు 20 రోజుల జైలు

యాడికి : మట్కాబీటరుకు తాడిపత్రి సెకెండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ సూర్యప్రకాష్‌రావు శుక్రవారం 20 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ కత్తిశ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఆంజనేయస్వామి కాలనీలో మట్కా రాస్తుండగా అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచామన్నారు. అతనికి 20 రోజుల జైలుశిక్ష పడినట్లు ఎస్‌ఐ తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా మట్కా రాస్తే జైలుశిక్ష తప్పదని ఎస్‌ఐ హెచ్చరించారు.

22న చలో విజయవాడ



పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

తాడిపత్రిటౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలపై 22వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీపీఎం డివిజన్ కార్యదర్శి ఈరేష్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పలు డిమాండ్ల సాధనకు చేపట్టిన కార్యక్రమానికి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకుడు జగన్మోహన్‌రెడ్డి, వెంకటేష్, తిరుపాలు, వెంకటేశ్వర్లు, రాయుడు, ఉమాగౌడ్, కేశవులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

తాడిపత్రిటౌన్ : స్థానిక నందలపాడులోని అరవింద స్కూల్, శ్రీసరస్వతి విద్యామందిరంలో శుక్రవారం వైద్యసిబ్బంది ఎంఈఓ నాగరాజు ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ప్రతి పిల్లవాడికీ టీకాలు వేయించాలని ఎంఈఓ కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు బాలచెన్నారెడ్డి, మీనాక్షినాయుడు పాల్గొన్నారు.

నేడు కళాతపస్వి కే విశ్వనాథ్ రాక

అనంతపురం టౌన్ : కళాతపస్వి, దర్శకుడు కే విశ్వనాథ్ శనివారం అనంతకు రానున్నారు. మొదటిరోడ్డులోని త్యాగరాజ సంగీతసభనందు శనివారం సాయంత్రం 6 గంటలకు సంధ్యావందనం శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. అనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు విశ్వనాథ్ హాజరుకానున్నారు. ఈనెల 12, 13వ తేదీల్లో నిర్వహించిన శంకరాభరణం పాటల పోటీల విజేతలకు విశ్వనాథ్ చేతులమీదుగా బహుమతులు అందించనున్నారు. అనంతరం పలువురు కళాకారులు కే విశ్వనాథ్ చిత్రాల్లోని పాటలకు నాట్యప్రదర్శనలు ఇవ్వనున్నారు.



సెరికలర్ కార్యాలయం వద్ద క్యూలో ఉన్న చేనేత కార్మికులు

రీవెరిఫికేషన్ కోసం బారులుతీరిన చేనేతలు

తాడిపత్రిటౌన్ : సిల్క్‌యార్న్ పాసుబుక్కుల వెరిఫికేషన్ కోసం స్థానిక సెరికల్చర్ కార్యాలయం వద్ద శుక్రవారం చేనేతలు బారులుతీరారు. రెండురోజులక్రితం సిల్క్‌యార్న్ పాసుబుక్కులు వెరిఫికేషన్ జరిపి కొందరిని తీసివేశారని, రీవెరిఫికేషన్ చేసి న్యాయం చేయాలని చేనేతలు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. దీంతో రీవెరిఫికేషన్ చేపడట్టంతో పెద్దఎత్తున చేనేతలు కార్యాలయానికి తరలివచ్చారు. కొందరివి మాత్రమే నమోదు చేసుకుంటామని చెప్పడంతో పలువురు చేనేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కలవాలని అధికారులు చెప్పడంతో పలువురు వెనుదిరిగారు.

పట్టుపరిశ్రమశాఖ ఆఫీసు ముట్టడిని జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రంగయ్య

పెద్దపప్పూరు : చేనేతల సమస్యలపై 21వ తేదీన తలపెట్టిన పట్టుపరిశ్రమశాఖ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో చేనేతలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి రంగయ్య పిలుపునిచ్చారు. మండలంలోని నరసాపురంలో శుక్రవారం మండల కార్యదర్శి చింతా పురుషోత్తం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ చేనేతలకు ప్రభుత్వం ఇచ్చిన రాయితీ పుస్తకాల్లో అర్హులైన వారికి అన్యాయం జరిగిందన్నారు. మండలంలో 1600మంది ఉంటే 800 మందిని మాత్రమే ప్రకటించిందన్నారు. వారిలో కూడా అర్హులైన వారి పేర్లల లేవన్నారు. సర్వే అధికారులు ఏజెంట్లను పెట్టుకొని అసలైన కార్మికులను గుర్తించలేదన్నారు. ఈ సమస్యలపై పట్టుపరిశ్రమశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి చిరంజీవి, చేనేత నాయకులు రంగస్వామి, రంగనాయకులు, రఘు, రామయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

తాడిపత్రిటౌన్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని తలాపా జీడీఎస్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడోరోజు కొనసాగింది. మెయిన్ పోస్టాఫీసు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె ఆపమన్నారు. కార్యక్రమంలో రాజగోపాల్, పద్మనాభరెడ్డి, ఓబులేసు, జయరాం, కేశవరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రైతుసేవలో రెవెన్యూశాఖ



రైతుల అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్

తాడిపత్రిటౌన్ : మండలంలోని ఊరుచింతల, సజ్జలదిన్నె గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ యల్లమ్మ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. రైతుల వద్ద నుంచి పలు అర్జీలు రాగా వాటిని అక్కడే పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

యాడికిలో : మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య రైతులతో మాట్లాడుతూ రెవెన్యూ గ్రామపరిధిలోని రైతులకు భూసమస్యలేవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. రైతులు భూసమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరగకుండా మీవద్దకే వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వెబ్‌ల్యాండ్‌లో సవరణలు చేసేందుకు ఒక దరఖాస్తు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వాసుదేవరావు, వీఆర్వోలు వెంకటేష్, నాగన్న, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి

యల్లనూరు : మండలంలో డ్వాక్రా సభ్యులు తీసుకున్న రుణాల బకాయిలను చెల్లించాలని ఏపీఎం సాంబశివుడు తెలిపారు. శుక్రవారం పెద్దమల్లేపల్లి గ్రామంలో బకాయి ఉన్న గ్రూపు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలు ఎందుకు చెల్లించలేదని సభ్యులను ప్రశ్నించారు. సకాలంలో చెల్లించకపోతే వడ్డీ రాయితీ వర్తించదని, బ్యాంకులు మళ్లీ అప్పివ్వడానికి ముందుకు రావని తెలిపారు. బకాయిలు పడ్డ మొత్తాన్ని ఫీల్డుఆఫీసర్ భానుప్రకాష్ తెలిపారు.

వంటగదులను పరిశీలించిన డీఈ

యల్లనూరు : మండలకేంద్రంలోని కోటవీధి పాఠశాలలో నిర్మాణంలో ఉన్న వంటగదిని శుక్రవారం సర్వశిక్షా అభియాన్ డీఈ జయరాం పరిశీలించారు. గది పైకప్పు నిర్మాణం జరుగుతుండడంతో వాటిని పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రూ.1.5లక్షల వ్యయంతో వంటగది నిర్మాణం జరుగుతోందని డీఈ తెలిపారు. ఈయనవెంట జేఈ పరశురాం ఉన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక

పెద్దవడుగూరు : మండలకేంద్రంలోని శ్రీసరస్వతి హై స్కూల్‌కు చెందిన అమిషారావు అనే విద్యార్థిని ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు కరస్పాండెంట్ మా రుతిప్రసాద్ తెలిపారు. ట్రిపుల్ ఐటీ చివరి జాబితాలో ఇడుపులపాయలోని కళాశాలకు ఎంపికైందన్నారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక

అనంతపురం అర్బన్ : ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ఎన్‌సీసీ క్యాడెట్లను ఎంపిక చేశారు. 28వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక కోసం సుబేదార్ శక్తిగురుంగ్ ప్రత్యేక అధికారిగా వచ్చారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 800 మంది పాల్గొనగా ఆయన స్క్రీనింగ్, శారీరక దారుఢ్య పరీక్షలు చేపట్టారు. ఇందులో 90 మంది విద్యార్థులు అర్హత సాధించి ఎన్‌సీసీ క్యాడెట్లుగా ఎంపికయ్యారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని మండల అధికారులు ప్రజలకు సూచించారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం పరిధిలో ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ పర్యటించి నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు.

రేపు వినాయక ఉత్సవ కమిటీల ఏర్పాటు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 20వ తేదీన వినాయక ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు భజరంగ్‌దళ్ నాయకులు పవన్‌కుమార్ తెలిపారు. ఉరవకొండలో వివిధ వార్డులో వినాయక మండపాలు ఏర్పాటు చేసే వారందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. వివరాలకు సెల్:9909434003ను సంప్రదించాలన్నారు.

స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ

కూడేరు: హంద్రీనీవా కాలువ నుండి ఎత్తిపోతల ద్వారా నీటిని నిల్వ చేసుకోవడానికి అవసరమైన స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. మండలంలోని చోళసముద్రం గ్రామ సమీపంలో దాదాపు 40 ఎకరాలు పొలంలో కోటి రూపాయలు వ్యయంతో స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నారు. కాలువ నుండి స్టోరేజ్ ట్యాంక్ వరకూ పైపులైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమైన పనుల కోసం దాతలు ముందుకొచ్చారు. స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేసేందుకు ఆర్డీటీ ముందుకు రావటంతో పనులు ప్రారంభించారు. ఆర్డీటీ దాదాపు రూ. 64 లక్షల వ్యయంతో స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి సహకరిస్తున్నట్టు ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి తెలిపారు. ట్యాంక్ నిర్మాణం పూర్తై, నీరు నిల్వ ఉంటే దాదాపు రెండు వందల బోరుబావుల్లో నీరు సంవృద్ధిగా ఉంటుందని గ్రామస్థులు చెప్పడంతో పనులు చేసేందుకు సంస్థ ముందుకు వచ్చినట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్టీఎల్ సుధార్‌రెడ్డి, ఎస్ఎంఎస్ అంకాల్‌రెడ్డి, ఎస్టీఓ అరుణ్‌కుమార్, సిప్లాన్ డ్రగ్స్ ఎండీ రాళ్ళపల్లి అనంతయ్య, రవికృప రామానాయుడు, సర్పంచ్ ఎర్రమ్మ, ఎంపీటీసీ లక్ష్మినారాయణ, ఎస్ఐ రాజు, తహసీల్దార్ వసంతలత, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఆర్ఐ అండ్లకూరప్ప, వీఆర్ఓ కదిరప్ప, గ్రామ కార్యదర్శి మంజునాథ్ గ్రామస్థులు రైతులు, పాల్గొన్నారు.



స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి పూజలు చేస్తున్న దృశ్యం

నేడు లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

ఉరవకొండ: మండలంలోని భద్రప్పబావి వీధిలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో మూల విరాట్టుకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి కలశాలతో గ్రామ వీధుల్లో ఊరేగించారు.

శనివారం ఉదయం ఆలయంలో లక్ష్మీనారాయణ యాగం, వరుణ యాగం, పూర్ణాహుతి కార్యక్రమాలతో పాటు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



అలంకరణలో స్వామివారు

తట్టు, పొంగు నివారణకే ఎమ్మార్ వ్యాక్సినేషన్

బెళుగుప్ప : తొమ్మిది నెలల నుండి 15 సంవత్సరాల్లోపు గల పిల్లలందరికి తట్టు, పొంగు వ్యాధులు సోకకుండా మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జీడిపల్లి, నక్కలపల్లి, బూదివర్తి, విరుపాపల్లి, బ్రాహ్మణపల్లితండా, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. అలాగే మండలంలోని వెంకటాద్రిపల్లి ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు చర్మవ్యాధులు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 20మంది విద్యార్థులకు చర్మవ్యాధులు ఉన్నట్లు గుర్తించి మందులు పంపిణీ చేశారు. ఎంపీహెచ్ఈఓలు గురుప్రసాద్, పద్మావతి, త్యాగరాజు, సూపరింటెండెంట్ వెంకటరమణ, శాంతకుమారి, ఏఎన్ఎంలు ఈశ్వరమ్మ, భాగ్యమ్మ, వైద్య సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ ఏర్పాటుకు చర్యలు

బెళుగుప్ప : అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ గీతాంజలి తెలిపారు. శుక్రవారం స్థానిక బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీఓ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో 3, 4 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నర్సరీ, 4, 5 వయస్సు గల వారికి ఎల్‌కేజీ, 5, 6 వయస్సు గల వారికి యూకేజీ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధనపై శిక్షణ ఇచ్చామని, త్వరలోనే పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివినట్లు ధ్రువీకరణ పత్రాలు ఇస్తామన్నారు.

అదనపు తరగతి గదులు నిర్మించాలి

ఉరవకొండ: అదనపు తరగతి గదులు నిర్మించాలని ఏబీవీపీ నాయకులు తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ గౌడ్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఒకేషనల్ తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుల ధనుంజయ, శీన, నగేశ్, పవన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

ఉరవకొండ: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఉరవకొండ పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ నగేశ్ బాబు తెలిపారు. ఇసుక తరలింపునకు ఉన్న అనుమతి పత్రాలను చూపించి ట్రాక్టర్లను తీసుకెళ్లాలని సూచించారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను ఆర్టీఓకు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా ఆదిచెన్నకేశవ స్వామి రథోత్సవం

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామంలో ఆదిచెన్నకేశవ స్వామి రథోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారి మూలవిరాట్టును అభిషేకాలు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మడుగు తేరును, ఉట్ల పరుష ను నిర్వహించారు. సాయంత్రం పేట చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి మారెమ్మ దేవాలయం వరకు గోవింద సామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రథోత్సవంలో పాల్గొన్నారు. ఈఓ కృష్ణయ్య ఈ వేడుకలను పర్యవేక్షించారు.



లాగడానికి సిద్ధంగా ఉన్న రథం

ఎన్ఐఓఎస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



వీసీఓలకు పరీక్ష పత్రాలను అందజేస్తున్న మండల కో-ఆర్డినేటర్

ఉరవకొండ: నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న ఎన్ఐఓఎస్(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్) పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ శివకుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అక్షరాస్యతకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. వీసీఓలకు పరీక్ష పత్రాలను అందజేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో పరీక్ష రాసేవారు ఈ నెల 20వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు.

వైభవంగా ఉట్ల పరుష

ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలంలో శుక్రవారం సాయంత్రం ఉట్లపరుష కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను ఆమిద్యాల నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించి ఉట్ల మాను వద్ద కొలువుదీర్చారు. ఉట్లు కొట్టడంలో యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



వజ్రకరూరులో మాట్లాడుతున్న హెచ్ఎం నాగేంద్రయ్య



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్, గ్రామస్థులు

బెళుగుప్ప: పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు ఎంతో కృషిచేశారని, వారి సేవలు మరువలేనివని సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటనాయుడు పేర్కొన్నారు. మండలంలోని తగ్గుపర్తి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఏడుగురు ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులను పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులు దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం పయ్యావుల సోదరులు అందించిన నోటుపుస్తకాలను 67మంది విద్యార్థులకు సింగిల్‌విండో అధ్యక్షుడు, సర్పంచ్ వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ సుంకప్ప, రాజన్నలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గౌస్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మారుతి పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఎంఈఓ ఎర్రిస్వామి శుక్రవారం ఘనంగా సన్మానించారు. జడ్పీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 20 మంది ఉపాధ్యాయులు వివిధ గ్రామాలకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భగా ఎంఈఓ, హెచ్ఎం నాగేంద్రయ్య మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెళుగుప్పలో రైతు సేవలో రెవెన్యూ శాఖ

బెళుగుప్ప : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. తహసీల్దార్ వెంకటాచలపతి రైతు సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. గ్రామసభలో 1-బీ, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు కోసం అర్జీలు వచ్చినట్లు ఆర్ఐ భాగ్యమ్మ తెలిపారు. వీఆర్ఓ తిమ్మప్ప, వీఆర్ఐ లక్ష్మి, పెద్దతిప్పయ్య, రైతులు పాల్గొన్నారు.